UNIVERSAL
LIBRARY
OU_204746
UNIVERSAL
LIBRARY

శ్రీరస్తు

# బంగన్ బకావలి

అను

# భువనమోహిని

(అయిదంకముల నాటకము)

ఇది

శ్రీయుత అయినాపురపు సుందరరామయ్య గారిచే

రచియింపఁబడి

శ్రీయుత గెలకంటి వేంకట భావనారాయణరావు గారిచే

ప్రకటింపఁబడినది

మొదటి కూర్పు

రాయవరమున

శ్రీ మేకీముద్రాలయమునందు మల్లాది [illegible] గారిచే

ముద్రింపఁబడియె.

1925

కాపీరైటు రిజష్టర్డు

వెల రు 1—0—0

## —: పురుష పాత్రలు :—

CHECKED. 1951

రాణా ఆనందదేవుఁడు—బంగాళా చక్రవర్తి

రాణా అమీరు—మంత్రి

Checked 1965

రాణా సదానందదేవుఁడు—కథానాయకుఁడు-ఆనందదేవునికుమారుఁడు

పండిత సుదినమోహన్—జ్యోసి

జేపాలుఁడు—మంత్రగాఁడు

రాణా జగదేకదేవుఁడు—నాగపుర ప్రభువు—మోహిని తండ్రి

దేవీపాదుసా—బిన్నహాపల్లెనవాబు—బకావలి తండ్రి

ఇంద్రుఁడు—స్వర్గాధిపతి

Checked 1969

## —: స్త్రీలు :—

రాణి జగన్మోహిని—కథానాయకుని భార్య

నంద, సునంద, నందిని—జగన్మోహిని చెలికత్తెలు

వినోదవలి—సదానందుని వేడుక దాసి

మాయామోహిని—జేపాలునికూఁతురు—కట్టుబోతుది

మహిళ—మాయామోహిని చెలికత్తె

కృత్రిమబకావలి—

మోహిని—జగదేకదేవుని కూఁతురు

బకావలి—కథానాయిక

1, 2, 3, 4 చెలికత్తెలు ప్రవేశము

*

శ్రీరస్తు

శుభమస్తు — అవిఘ్నమస్తు

# బంగన్ బకావలి

నాంది — ప్రస్తావన

శా. శ్రీలకు మావితేనియలు కూలెను పూతల, కౌఁగిలింపనా
జోలికిఁబోకు ముద్దికవ • నాతె ధరాస్థలి, గోటు చెమ్కులన్
జీలమువెంగ హిందువ్రత • చే భయమయ్యె నటంచు నాడు రా
ధాలపనంబు ముగ్గురును • తత్పరతన్ జుబుకంబునంటు గో
పాలుఁడు కృష్ణుఁడు • పాముతి సభ్యులకిచ్చు కోరికల్

[ నాంద్యంతమున నటి సూత్రధారులు ప్రవేశింతురు ]

నటి — ఆర్యపుత్రా! మీరిప్పుడు ప్రదర్శింపఁబోవు నాటకమేది?

సూత్ర — నటీ! బంగన్ బకావలీ యను నాటకరాజము

నటి — (ఆశ్చర్యముతో) ఆర్యపుత్రా! "గుల్బకావలి వసన్ బకావలి" గాక "బంగన్ బకావలి" యను నాటకరాజ మొకటి వెలువడినదా?

సూత్ర — అవును. ఏమీ? ఆశ్చర్యపడుచుంటివి?

నటి — ఆశ్చర్యమా? మరియాశ్చర్యమా?

సూత్ర — ఎందుల కీ యాశ్చర్యము?

నటి — ఎందులకంటిరా!

ఉ. ఆరయ గుల్బసంపదను బ • కావలినాటకముల్ రచించి శృం
గారరసంబుగుప్పి కళఁ • గట్టఁగఁజేసి యశంబునొంద యం
దోరచనేక వ్రాసిరిగ • సుందరరామయ పైకిఁబోటిగం
గారహియిట్టు బంగనబ • కావలియంచును వ్రాయమయ్యెడున్

సూత్ర — ఏమీ? ఇతరకవులం దెవ్వరు నంత శృంగారరసమును జొప్పించలేరా? శృంగారకవనకళాదే పుస్తకమైనా?

సఖి—ప్రియా! ఏమేమి?

ఉ. సారములైన సన్మదాలు ♦ చక్కని కొన్నడ, లోచనీ లో
యార్థము లైన గీతములు ♦ యూరె యానందము సద్ధమౌ యాలం
కారము లెల్లలంకృతము ♦ గా నొనరించి రచించినాను శృం
గారపు కావ్యకన్యకను ♦ కన్నెను ఘట్టి నింగ గాంచవే

నాపలుకులు యదార్థ పరచుకొంటివా? యమున హాసియని కౌశిక నాదు గూల్పుకావలి, పసందు కావలి, ముక్కోటి యుంచ దృష్టి సిగ్గుసాధ్యములు, రంభాశకుల సంవాదము, ప్రతిజ్ఞాపాలనమున గౌతమిని సల్లాపము, ప్రతిజ్ఞాయూడినమున సాంబ లక్ష్మణాన మైత్రి, వాసంతికయందు శ్రీహరి వాసంతికల సర్వకళాప్రభాషణములు, శ్రీకృష్ణ విలాసమున కృష్ణుడు దుష్టమహీపాలురతో నాడు సల్లాపములు గర్వభంగమున సత్యా కృష్ణుల పరియాచకము లాయా యాటపట్టులు చదివిన యెడల వసుమతి భ్రమించి వడకు శృంగార నియతులై రతీవల్లభుని కరతలి కాహుతు లగుదురు. ప్రియా! నాదు పలుకుబడి శృంగార మాత్రమే వ్రాయుదుల.

సుమిత్ర—చెలీ! నీవాదు వచనముల రచన యథార్థము. నాకును నా కవి రొక్క నాటకముల పరిచయము కలదు గనుక నాతని శృంగార రసప్రవాహమున నేను కూడ నోలలాడినదానను. అతని కొక్క శృంగారరసము మాత్రమే యంగి శక్తి కలదు గాని యీ బంగస్ బకావలి వ్రాసిన కవిసత్తమునకు నవరసంబులు చూపెట్టుటయందు శక్తి కలదు. అందులకు నిదర్శనము వినుము.

సీ. నీలపుటద్దములోన ♦ తిలకించి యాంవరాణి, పొందుకోనుటవిరియ ♦ ద్యుతరసంబు
బంగస్బకావలీ ♦ శృంగారరూపంబు, గణుతింపజ్జు శృంగ ♦ గారరసము
కట్టుబోతుది మంత్రి ♦ కట్టు చేయించిరి, సకలమాయాలు భయా ♦ నకరసంబు
నాగపురాంగన ♦ వసుపుకత్తెయులు స, దానందు నోసరించి ♦ హాస్యరసము
జగదేక దివ్యప్ర ♦ శ్నబలపమునుసదా, వందువకిడ కరు ♦ ణారసంబు
అగ్ని కోటనుగొల్చి ♦ భగ్నంబు గటవిని, పజీ వెడపట్ల భీ ♦ బత్సరసము

తే. గీ. వెడగు జేపాలుడనిజాప ♦ వీరరసము
రుద్రుడై వానిజంపంగ ♦ రౌద్రరసము
నరిజకావలి పెద్దోళ్లు ♦ శాంతరసము
నవరసంబులు కల్గిన యీ ♦ నాటకంబు
చదువఁదగినది కావున ♦ మోహనాంగి

నటి—లేదా! ఇది నూతనరీతిని కవులు మెచ్చుకొనునట్లు వ్రాసిన పద్యము గాని మరియొకటి కాదు.

సూత్ర—నీయభిప్రాయ మీ పద్యమువలన తేలలేదుగదా?

నటి—(నిరసనగా) ఏమో?

సూత్ర—నీయభిప్రాయ మేమిటి?

నటి—ఈనాటకము కళకట్టింపలేక రసాభాసాలంకారములోనికి మార్చబడునని నాయభిప్రాయము

సూత్ర—ఎందుచేత?

నటి—నాటకకర్తకు ప్రధానమైన శృంగార రసపోషణ పోవుట యొకటి, అంకవిభజన, రంగస్థలి, పాత్రౌచిత్యము, ఉచితసంభాషణములు పొందిక యుండకుండుట కారణములచే నీనాటకము పాడగునని నాయభిప్రాయము.

సూత్ర—ఈ కష్టపాట్లన్నియును సుందరరామయ్యగారి దృశ్యప్రబంధముల యందున్నవా?

నటి—ఓహో! నన్నడుగవలెనా? నిత్య మానాటకములు పఠించుచు గలవారై యుండియు మీ రెఱుంగరా?

సూత్ర—(తలపంకించి) నిశ్చయమే. అయిన నేను చెప్పవలెనా?

నటి—ఈసభ్యులకొరకు ప్రయత్నము చేసి యాబలను వెడలుట మంచి దనితోచెదను.

సూత్ర—ఎందుచేత?

నటి—అట్టి కష్టపాట్లులేని నాటకమును నాడి కళకట్టించుట యెట్లు? అట్టి నాటకమాడి సభ్యులచే చీవాట్లు తినుటకంటె ఇప్పుడే యాలోచనచే పోవుట మంచిది.

(అని వెడలఁబోవును)

సూత్ర—(అడ్డగాజని) ఆహా! ఏమిది? స్త్రీస్వభావము పోనిచ్చుకొంటివి కాదు.

తే. గీ. సరస శృంగారరస కథా • సరణియందు
నిరసభావంబున బరుప • నెరుని మనసు
నిది రసాభాసలంకార • మనుచుఁ జెప్పు
స్త్రీస్వభావంబు చూపట్టె • నీవు ప్రియకు

ఇప్పుడు నీవు వెడలిన నీసభ్యులమనస్సెంత చింతగానుండునో యోచింపుము. అదిగాక నీ నాటకకర్త స్వభావమెట్టిదని యోచించుచుంటివి? నాందిపద్యమును స్మరణకుఁ దెచ్చుకొనుము.

నటి — (పాలాంచమైన తెరయు పఠించి) అహో! ఎంత మంచిమాట! శ్రీ వేణు గోపాలుని పేర్కొనబడిన నాంది పద్యమే యీ మహానీయుని నాటకమని స్ఫురింప జేసెం. (సంతోషముతో) దేవా! ఈ ప్రభువు స్వభావమును వీరలు మాత్రము హాస్యము కుందురా? సూత్ర:—

తే. గీ. బెట్టుపరిణత భావమం ♦ పుట్టిపడద
టంచు శృంగారరసము, ♦ యుటుల హాస్య
కరుణ భావాలగాని తేటగా ♦ ఇతర లీల
లొందక కార్యస్వభావము ♦ కొనసాగవలెను

ఏ నంతి బట్టుపడి చూపినను క్రియయు కార్యసాఫల్యతను పొందదు మూర్ఖ మెంచి ఇన్ను సంతోషపెట్టితిరి. కావున రండు. నాటకపాత్రములను రంగస్థలముపై ప్రవేశపెట్టి సభ్యులను ఆనందపరచెదము.

సూత్ర — మంచిది.

(ఇద్దరు నిష్క్రమింతురు)

(తెరవాలును)

శ్రీరస్తు

# బంగన్ బకావలి

అను

# భువనమోహిని

## ప్రథమాంకము

### ప్రథమరంగము—ఆనందదేవునిసభ

[ఆనందదేవుఁడు, అమీ యను మంత్రితోను, పండితోత్తమునితోను, మోహాన్ అను వ్యక్తితో నున్నతాసనములపై బ్రవేశించును.]

ఆనం—పండిత పరిషన్మాననీయవర్యా! మత్పుత్రుండగు సదానందదేవున కిప్పుడు ఇరువదినెన్మిదవ వత్సరము ప్రవేశించినది. ఇక రాజ్యభారమంతయు నతని భుజాభాగమున మోపి నాకు విశ్రాంతి నొందవలెనని తాత్పర్యమున్నది. అందుల కానతి నాలోకము తాము వీక్షించి రాజ్యభారకము పూనుటకుఁ దగిన లగ్నము నేర్పాటు చేయుటకు కోరెదను.

పండి—చిత్తము. అట్టుల విశ్రాంతిఁ జెందుట శాస్త్రధర్మమే కదా.

అమీ—పండితవర్యా! శాస్త్రధర్మమనుచుంటిరి. అట్టులనుటకుఁ గారణమేమి?

పండి—అమాత్యవరా! పుట్టినది మొదలు గిట్టినవఱకు సంసారసాగరంబున బడి దరిగానక మితిలేని పాపమార్జించెడి జీవికి విశ్రాంతి యెప్పుడు? ముందు పరసౌఖ్యమనుభవింపదగిన భగవంతుని యాంతరంగిక చింత యెప్పుడు? అవిలేకుండిన తిరుగ మంచి జన్మము కలుగుటెట్లు? అత్యాది విచారించి శాస్త్రజ్ఞులు జీవిత మాక్రింది తీరుగా విభజించిరి.

కం. మనుజాళికి బ్రహ్మచర్యం, బని గార్హాపత్యమనియును • వానప్రస్థం
బని సన్యాసంబనియు, ననువుగ విభజించె నాలు • గాశ్రమములుగాన్

బ్రహ్మచారియై బ్రహ్మచర్యాశ్రమము గొనినయప్పుడు విద్యాగరిష్ఠుండై స్నానసంధ్యాదిక్రియ లొనర్చుచు గ్రిందబరుండుచు స్త్రీసంపర్కమనునది లేక మెలంగవలెను. రెండవది గార్హాపత్యము. అనఁగా గృహస్థాశ్రమము. ఇందులో ధర్మార్థకామ తృప్తుండు కావలె. తిన్నగా ధనమార్జించుట, అతిథి యభ్యాగతుల నాదరించుట, తనదారయందు మన్మథక్రీడలచే గామభోగ్య పరితృప్తుండగుట. మూఁడవది వానప్రస్థము. అరువదిసంవ

త్వరములు పయిను చెల్లించిపిమ్మట సంసారబాధ్యతనంతయు దనపుత్రులకు నొప్పగించి తాను వనంబులకేగి శరీరమును నెండవానలయందు నెండించుచు దడుపుచు దదేకనిష్ఠతో భగవంతునిగూర్చి తపించుట. నాల్గవది సన్యాసము. దేశాటన మొనర్చుచు నిలచిన యూరను నిలువకుండగా నొకొక గృహస్థుని యింటికేగి యచట కొంత గంగామృతము గొని వెడలిపోవుట. ఇందు నొకండు మూఁడు నాలుగాశ్రమములవల్ల బాగుగా పుణ్య మార్జించి ముక్తిమార్గము నొందవచ్చు. వివేకియైనవాఁడు గృహస్థాశ్రమమందు కూడ న్యాయవర్తనుఁడై సంచరించిన నందును బుణ్యమును బడయవగును.

అమా—చిత్తము. ఇప్పుడు మా యువరాజుగారికి భార్య గాపురమునకువచ్చి యుండుటచే గృహస్థాశ్రమము మారాజుగారు వృద్ధులగుటచే సన్యాసాశ్రమము గైకొన నెంచిరి. ఇదిగో జాతకము. (అని యొక కాగితము నొసంగి) గ్రహస్ఫుటము జేసి రాజ్యాభిషేకమునకు మంచి ముహూర్తము తగినంత త్వరలోఁ గుదుర్చుఁడు.

పండి—(కాగితమును చూచి) ఆహా జాతకమయితే అఖండ సామ్రాజ్యలక్ష్మీ విభవం బనుభవించెడి జాతకమే. (పెదవులు విఱచుచు) ఇప్పుడేమి లాభము.

అమా—అది యేమి మహాత్మా! పెదవులు విఱచుచు మాటచెప్పుటకు సంకోచించుచుంటిరే, ఆయుర్భాగ్యము కలదా లేదా?

పండి—ఆయుర్భాగ్యములకు సందియము లేదు, కలియుగప్రమాణము ప్రకారము సహస్రమాసజీవియే.

అమా—రాజ్యార్హత లేదా యేమి?

పండి—అందుల కంతకంటె సందియము లేదు. దేవరవారొక బంగాళమునకే యధిపతులు కాని యీతఁడు మూఁడురాష్ట్రములకు ప్రభువు.

అమా—అయినచోఁ దామందులకుఁ బెదవి విఱచిరి.

పండి—ఒకసంవత్సరము లోగా నీతనికి రాజ్యాధిపత్యము లేదు.

అమా—ఎందువలన?

పండి—ఈ జాతకునకు లగ్నమందు చంద్రుఁడు కలఁడు. గురువుపదింట కలఁడు. గురాంతర్దశలో నితనికిఁ బరిణయమైనది. పాపుఁడగు శని గురునకు శత్రుస్థానమందు నిలిచియుండుటచే నీతఁడు రేపటెల్లుటిలో నిలువెడలి దేశాటనము ప్రారంభించును. గురుఁడు శుభగ్రహమగుటచే నీవిపత్తు రానీయకుండఁ గాపాడి శుభములనుప్రసాదించును.

చ. ఇతఁడొక జీవి మాట విని ♦ యేప్పుడివీడి వనంబుఁ జొచ్చి వె
న్నెలలను బొంది వెక్కరతి ♦ నే తిరుగాడఁగఁ గట్టుఁబోతుఁడా
యతనిఁ జిక్కి యేర్పడి మ ♦ హాత్ముఁ వసుగ్రవాక్తిచేత వి
ద్యాధులక చాల్యతో యితవు ♦ నొక్కలకుప్పలఁ బెండ్లియాడుగా

ఈతని కిప్పటిభార్యతోఁ గలసి ముప్పదుభార్యలు లభింపునట్లు గానే మీరాజ్యముతోఁగలసి మూఁడురాజ్యములు లభించును. అతఁడుపొందుకష్టములు వర్ణనాతీతములు. ఇది యీతని జాతకఫలము. అంతవరకు మీరలోపిక పట్టవలెనే గాని యీలోఁగా రాజ్యాభిషిక్తుని చేయఁదలంచినను లాభము లేదు. అందులకై పెదవివిఱచితిని.

అనం—సరే. ఇదియు నొకవిధమైనసంతోషమే. ఎన్ని కష్టము లొందిన నేమి క్రమముగ బూర్ణాయుష్మంతుఁడై రాజ్యభారము పూనునుగదా.

అమా—ఆయుర్భాగ్యముఁగల జాతకున కాపద లడ్డవు. ఎట్లంటిరా?

శా. తోయంబందున నెట్ట నీనగముపై ♦ దొర్లింప నీవ్యాఘ్రముల్
పాయంజాలక జంపఁ వెంటఁబడ నీ ♦ జ్వాలాగ్నిలోమాఁడ నీ
ప్రాయుర్ధంబుగ నివ్వనీవిషము స ♦ ర్పంబుల్ మెయింజుట్టనీ
ఆయుర్భాగ్యము కల్గుజాతకున కా ♦ హా యంటునే మిత్తియున్

కావున పూర్ణాయుష్మంతుఁ డగుఁ దమపుత్రుని యిక్కట్టులకు విచారింపకుఁడు. ఇంతియును వాఁ డొందు ఇబ్బంది యొక వత్సరమె.

పండి—అంతియే

అనం—అయినచో నిప్పుడు యత్నించవలదందురా?

పండి—ఏమిలాభము.

అనం—అమాత్యపుంగవా! వీరిని సత్కరించి పంపివేయుము.

అమా—చిత్తము. (యవనికజారును)

## ద్వితీయరంగము

### రాణి జగన్మోహిని మందిరము

[ప్రవేశము జగన్మోహిని యభ్యంగన మాచరించుకొనినపిదప నిలువుటద్దమున కెదురుగా ముత్యాలకుర్చిపై నగలను ధరించుకొనుచు కూర్చుండును. ప్రక్కను నంద, నందిని, సునందనలు నిలువంబడి యుందురు.]

జగ—(పూర్తిగ ముస్తాబయి) చెలికత్తియలారా! చూచితిరే నాయందము నా డెందమునే యాకర్షింపఁ జేయుచున్నది.

ఉ. ముంగురు లుంగరాల్ నొసట ♦ ముద్దుగ జాఱ, వళుల్ కురుల్ నితం
బాంగముపైని నటింప, నతి ♦ పల్చని చెక్కులకాంతి మోమునన్

రంగుగ బాహ్యమూస వహా ♦ నంబులకాముక నీలిమంచు గా
లంగను నదమున్ గొలిపె ♦ దానమున్ గన నాకు వింతయా

నంది—చెలీ! నిశ్చయమే. ఆమూనమైన నీయందము నీకన్న ముందుగను నీతో ముచ్చటించుచుండు నాయట్టి మగువకే నీ సొగసు గగుర్పాటు గొలుపుచున్నది. ఎట్లంటివా?

ఉ. బంగరునీర్నలామ తను ♦ వందును గోజములం దొవర్చిన
ట్లుంగను నొవ్వురీమొయి రు ♦ రాంగములందపుజగ్గుగ్గులు
ప్పొంగుచుకల్వమండి యెగ ♦ పొంగి కినుల్ మిఱుమిల్లుగొల్ప టో
వంగవవర్యు ప్రియింగగుబ ♦ కాలిని పూరుషులేమి లెక్కలో

సుమం—చెలీ! జగన్మోహినీ! నిశ్చయముగా నీ పేరు సార్థక నామధేయమే. రూప మా త్రిజగన్మోహనాకారము. దానికిఁ దగినట్లు చెయిదములా మోహభ్రాంతిని గొల్పును. ఎట్లంటివా?

ఉ. చక్కదనంబుతోడు మెఱ ♦ బాణశనంబుగ పల్కు లందుకున్
జక్కఁగఁ దగ్గటుక్క నప ♦ చానను మందుకుఁదోడు చూపుల
మ్మక్కరో మానుతూపు లన ♦ యంజనమా పురుషాళినోంప మే
ల్వక్క విలాసవిభ్రమము ♦ లిన్నియు నీదగు నామ్మ లంగనా!

నందిని—చెలా! యువరాణీ! సునందన మాటలు నిశ్చయముతే. చక్కదనము కలదానికిఁ జమత్కారపు పలుకు లుండవు. ఒకవేళ నవియున్నను నొయారము గుణ జడత యుండదు. అవి యున్నదనుకొందము చూపుల యందముండదు. ఇవి యున్నయును పొంకాటుక దైవము సమకూర్పఁ దనాకొంచను. వీటికన్నిటికిని ముఖ్యముగా నందమును దద్ప్రతీతిం స్థాన మసలే యుండదు. కాని నీయం దట్లుకాదు.

ఉ. ఎత్తగు మీను స్థానవ, మొ ♦ కెత్తుటియందుల వంపమంద, ము
ద్వృత్తతచాదినోయినను ♦ పిం, పౌకయెత్తగు కన్నుదోయి వాల్
చిత్తరమైనమాపు గహీ, ♦ చిత్తర మింవగసల్పి పూరుషుల్
చిత్తము తత్తరింపఁగతి ♦ చేయఁగ దే జగదేకసుందరీ!

జగ.—నెచ్చెలులారా! నాకు నేనొగడుకొనుట నగుబాటే యగుఁగాక. వియచ్చర మచ్చకంటులు మాత్రము రూపమున నాకంటె హెచ్చుగా నుందురాయేమి?

చ. తరులకు రెప్పపాటొకటి ♦ కల్గక యుండినపక్షమందు, న
వ్వుకపుసు భూమిపై పదము ♦ లూనక యుండినపక్షమందు నా

తనియు సుందరాంగులకు ♦ నాదును వ్యాఖ్యానము మమి? నారికే
ళ నుపమ రూపవిభ్రమ ము ♦ సార విలాసములందు నందనే

నంద — సఖీ! నిశ్చయము. దేవతాస్త్రీలు మాత్ర మాకసమునమండి యూరికి వడిగాయేమి! నీవెంత యందకత్తెవు గాకున్న మన్మథునికంటె చక్కనివాఁడును, నలకూబరునకంటె సుందరాకారుడు నగు నీభర్త సదానందుఁడు నిన్ను కోరుకుని మాడి పై మరులుకొని తిరుగువా? దాంపత్యమనిన మీ యిరువురిదే దాంపత్యము. నల దమయంతులగతి, రతీ మన్మథుల రీతిఁ గున, సీతారాముల మాదిరిగ మీజంట కుదిరినది.

సుదం — నిక్కముగ. స్త్రీలలో నేను, పురుషులలో నీభర్తయును సాటి గాంచ రని చెప్పవలెను.

నంది — చెలీ! నీ సౌందర్యమునకుఁ తోడు మన్మథుని బాణము లెక్క గానుండును.

తే. గీ. [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]

నంద — చెలియా! మోహినీ! నే నదేకసారులు కనిపెట్టితిని నీయందొక విధమైన రింగి. అది యేదియంటివా?

చ. పలుకపసమైన హాసతతి ♦ బంగరుగారూపులు చేసినోప్ప సొం
పెలయు కుచద్వయంబు లపి ♦ ప్రేమ [illegible]
అలరెడు కన్నసీమ పురు ♦ షాళికి మన్మథరాజ్యలక్ష్మిగా
తొలగివయుష్యు నీపయుట ♦ తోచుఁగదే భువనైక మోహినీ!

సుదం — నిశ్చయమే సఖీ! ఎందు! ఇంకను నీ చేతివయ్యారము తిరిగి చెలువుల యందు లేని యబ్బుర మొక్కటి యున్నయది. అది యెట్లుంటివా?

ఉ. కాలున గజ్జెలందియలు ♦ కంఠమునందలి రత్నహారముల్
కేలను కంకణాల్ వడుమ ♦ కెన్నగ గజ్జెలయుద్ధంబుచే
లీలజనించెనాదవము ♦ స్త్రీపురుషావళికిన్ విరాళి గూ
ర్చాలలి మాయఁజేర్చివ గు ♦ ణారవమట్టులనుండు వచ్చెలీ!

కేయేలా? మనమోహినిని మన్మథబాణమని చెప్పుట యతిశయోక్తి కాదు.

జగ — మీరలు నారూపమును మెచ్చుకొని స్తుతించుట కాదు. అదిగో! వినోదవల్లి యొప్పుకొని నారూపమును పొగడిన నేను మిగుల నందకత్తెననియు చెప్పవలెను. ఆమె! యింద్రుని ప్రియురాలి, అటి తరువ దేవతాకాంతలతో మెలంగుటయు యక్ష గరుడ గంధర్వ పన్నగాది యన్నుల మిన్నలను కనులగా వీక్షించియుంటివా

కలదు. దానికి తెలియని యందము లేదు. అందుచే నది చూచుకొనిన నాకే కాదు భూలోకమునకు కూడా నాయందు మానందమే.

[ ప్రవేశము — వినోదవల్లి ]

వినో — నంద! సునంద! నందిని! ఏమిటి? మీ చెలిమికత్తెకు భట్రాజుల వలె స్తుతిపాఠ మొనర్చుచుంటిరి.

నంద — వినోదినీ! సౌందర్యాతిశయమున కామెకు మారుగా మేమే గర్వించు చుంటిమి.

సునం — ఏమీ? అది తప్పా!

నంది — అందరికన్నా శక్తి యున్నగా?

వినో — (మూతి ముడుచుకొని ప్రక్కకు త్రిప్పుకొనును)

జగ — ఏమే? వినోదవల్లీ! మూతి ముడుచుకొనెదవేమి? నాకుంగల సౌందర్య పటిమను కాంతిని భూలోకంబున దిగంతములవరకుఁ గల వింతలలో చెప్పవలెనా? కంటివా? పోనిమ్ము భూలోక కులకాంతలు నాముందు దివ్యులైనా బదికి రా రను కొమ్ము. నాకపుర నారీమణులు నా కాలిగోటికి పోలుదురా? పన్నగాంగనలు మన్నదవంబున నన్ను మించెదరా? దానికేమి? యక్షమృగాక్షులు నాకటాక్షవీక్షణ ములకుఁ గతిగా నిలతురా? నిజముగా చెప్పుము. విద్యాధరకాంతలు విద్యాబుద్ధుల యందు నన్ను జయింతురా? మాటాడవేమి?

వినో — (స్వగతముగ) నిజముగదా? యింత గొప్పనాన నెరవేర్చుటకుఁ దగిన సమయము దొరికినది. దీనికి దీనిభర్తకు నీకోజానకే యెడబాటు కలుగుట నిశ్చయము. (ప్రకాశముగా) ఏమమ్మా! యీ పిచ్చిసంభాషణము

సునం — ఏమే! చమత్కారపు గొమ్మ. ఏవో కల్లబొల్లి కథలు చెప్పి యువరాజు గారికిఁ గాముప్పు తెచ్చెదవు. నిజముగా నీ మీయందము నాయుంచినవారు లెవరైనా కలరా?

వినో — నీకుఁ గూడ నామె పిచ్చియే పట్టినదా?

నంద — వినోదవల్లీ! మోహినికంటె నవమోహనాంగివి కోరికతోను వరింప లేకున్న నామెతో సమానమైనదానివైనను వరింపరాదా! అటుల వరింపఁ జేతిగాక మమ్ముల నందరిని పిచ్చివాండ్రగా నెంచెదవేమిటి?

నంది — గల్లీ! యువరాజుగారు తన జాయ సౌందర్యమున కానంద మొంది యున్నతేని శరగరకము లైనపొల్లచేఁ దిరుగుచుంటిరో వినుటలేదా?

సీ. యౌవనమువ్యాప్తము • కయ్యార యనికిఁదా,
అందియౌవని బిగ్గ • ఉద్దీపనో

సుమ.— తియ్యనౌ పల్కుల • తేనెగ్రోలు కనికరం దా,
తియ్యఁబోఁడని నాఁడు • నేడీ సాధింపవో

నంద— చందమామ మోము • చెలువు గాంచి నీకుఁ దా,
చందలాతిశయముచే • గాంచనీవొ

నంది— శృంగారవాచేత • లంకులు కనికరం దా,
శృంగార యమకమ్ము • చెలఁగనీవొ

జగ— తే. గీ. ఇంతియొక్కటి యీఁడు నే • కాంతమేని
అంపజకెంగలిరదను నా • యందనంద
మల జగన్మోహనాకార • మగుటఁ జేసి
నను జగన్మోహినీయన • వలఁగనీవొ

వినో— (హాస్యప్రదముగా) అవునమ్మా! రూప మెట్లున్నను యువరాజు గారికి ప్రియభాషవగుటచే నందకత్తెవని వచింపకఁదప్పదు

జగ— అవఁగా నర్థము కాలేదు

వినో— అర్థము నేమున్నది?

కం. అర్భకపు యువరాజున, కర్ధాంగివి యర్ధనగిన • యందువలన రూ
పార్థ మెటులఁగనఁబడిన యు, దార్ధముగా నందమున్న • దని చెప్పవలెన్

మనో— నీకూడార్థపు వచనంబుల రచన మాకర్థమగుట లేదు

వినో— ఇందు గూడార్థమేమున్నది? నే వచించునది యథార్థము. అర్థశబ్దము ధనమునకు జెల్లును. ధనమే యందము. రైగా యువరాజునకు భార్య యగుటదియొక్క విధముగు నందము. మిగుల తెలివియొక నందము. రూపమెటులున్న నిన్నియందముల యందది ప్రత్యేకమానదు కాని మసలందమే యుండదు

నంది— అసలందమొకటి కొసరందమొకటి యున్నదా యేమి?

వినో— అహా! లేకేమి? అసలందము పుట్టుకలోనియుందము. కొసరంద మనఁగాఁ దెచ్చిపెట్టుకొనినయందము

నంద.— అసలందమును కొసరందమును కొంత వర్ణించి చెప్పుము

వినో— ఈమాత్ర మెఱుఁగవా యేమి? విన వినుము;—

సీ. పచ్చిబోటను మోము • పౌళవంపోవరించి, ముఖపాడి యొక్కింత • పులుముకొనుట
రేఁగాడ ముంగురుల్ • తూగాడవాల్జడ, నిలువదుంతమబొట్టు • వెలయఁగొనుట
గజ్జెలొడ్డాణంబు • కట్టికాపులకంటె, వగలచేమ పీటు • పోగుకొనుట
అంఘ్రుడా కొటునాని • పలువ వీకెక్కించి, జాతిపయ్యెద వెట్ట • జేయుకొనుట

తే. గీ. వెలయు వదనాబ్జ మయ్యుముంగల ◆ వెన్నెలలు గురు
యల్లనాపె నిద్వంద్వజీవ ◆ లావేల
ఘాలుకములు నతి యమ్మారగనా ◆ గామిఁ జూచుట
నద్రిక్రమరంధ్ర, మదిగూన ◆ లందమగునె!

అకలంకమగునది పుట్టుకతోడనే యుండును. నగలవలె యెరువు తెచ్చుకొన వలసినది లేదు. అటువంటి మట్టిసింగారమా?

శా. మినమిసగాను మైయుటుపు ◆ మేల్మి పసిండి బోలి, నాగుంబన
జారకలిగుండె కేశములు, ◆ వక్త్రము పూర్ణచంద్రుపోలి, సొం
పెసఁగును పుష్టియొక్కరుడెట్టు ◆ లివిధమయుండిన నందమాయెటుల్,
పొసఁగినదే స్వరూపమగు ◆ పొందిక యుంటయె యందగాడు!

జగ——అయినచో నట్టిది కాదంటివా నా యందము?

వినో——నన్ను మూగనేల? అదిగో! యుపేక్షయున్నది ముఖమున్నది

జగ——(అద్దములో పొడగాంచుగా తనరూపమును చూచుకొని) ఏమే వినోద నల్లి! నీకెంత సిగ్గింతలేక నన్ను పరిహసించుచుంటివి? ఇది సౌందర్యవిలసనము? లే కెటులు చెప్పుకొట్టిన గుణమా? కాక చెట్టు చేసుకాలమువలనఁ బుట్టిన దుర్గుణమా? నాయుమగాఁ జూచియుండుటచే నా యందము నీకు పొందిక గాలేదా? కనులకు మిఱుమిట్లు గొల్పెడు విద్యుత్తు దీపపుకాంతిని జూడలేని దివాంధపులగు మనుజులు దానిని నిందించి చిన్న దివిటీని కొనియాడునటుల నామేని నిగ్గులకు నా యిగ్గుల నిగ్గులకు. గల వర్ణప్రభా కాంతులు కనలేని నీకన్నులు వెలవెలఁబోను వస్త్రములగల కాంతలను గాంచఁగల్గుటచే వారలను కొనియాడఁజొచ్చితివా? (మరల అద్దములోఁ జూచుకొని) ఇదియేమి నా పమే యటుల నిరసింపఁ బడ్డంకరలేని యీ పంకజాక్షిని. (మరల నద్దములో చూచుకొని) చాల్! చాల్! వినోద! నన్ను నిందింప నీకెటుల బుద్ధి పుట్టినదే నీ! బానిసకూతురా?

ఉ. ముత్తియపంక్తి పల్వరుస ◆ బుగ్గలు వజ్రపుకాంతి, గోరులా
పాత్తము పన్నగాగ పద ◆ దాక్షిణ్య రంగును, సీలమా కురు
లుత్తపు గుబ్బ చూచుకము ◆ లొప్పును బచ్చలకోవ మేనుపో
పుత్తడి మేలు ఛాయగద ◆ పోల్పగ రత్నమయాకృతి మెచ్చే వెలుం
గత్తిన పైడిబొమ్మ గతి ◆ గారివ నన్ను హసింపఁదగ్రనా

(చటాలున నద్దమునద్దనుండి లేచి) ఏమి? నీయాజ్ఞానావమును పైకి వెడల (గక్కితి) వేగాని యీ కీ యీ వరభామినులు నాకులోకు, కిన్నరకాంతలను జూచుదువో, వన్నెగవన్నెలాంద్రము కనుతళుకు వెడవో, వియచ్చరాంగనలనే మచ్చుగా గొనెదవో,

విద్యాంఘపురులనే బాధ్యతగాఁజుత్తువో, గరుడకామిని మగలనే నాయకులుగాఁ బరి పఠువో, గంధర్వ సుందరాంగులనే నాకుజూదూత్తువో, పదనిమిషంబులలోఁ బ్రత్యక్షర మిమ్ము. (తలపంకించి) దాసిదానవగుటచే నీకాటకిఁ గల యోగ్యతను బోగొట్టు కుంటివి కాదు. నేనెవతెను వంగదేశపు యువరాణిని, నీవో దేవేంద్రునిచే మారాజు వారికి కాలక్షేపార్థము వినోదకథలను జెప్పుటకు బంపఁబడినదానవు. దానివవు. పని కత్తెవు. నన్నా! హాళివా! (కోపముతో గద్దించి)

వేంకటరమణావ్యాప్తము

క్రిందుమీదు గానకుండ ♦ నిందసేయ సంచె నీ
కలుషాంగికన్ - తలక్రిందు చేసి నిలబెట్టెదన్
(అని మీఁద కేఁగఁబోవును)

వంద—బందుజేసి మోము జూప ♦ సందు కోర్వలేకఁదా
మిము నీడ్చి-చెడుగాడగా-వడిలోతెగా (అని మోహిని నివారించును)

సువం—సుందరాఁగి! జవరాలి ♦ క్రిందు నీదురూపుకున్
మదికెంతనే. కనిమూడిపన్ - కోద పెమియా

నంది—మందయానవీ రోయుచూరి ♦ మచ్చ సీమనీవగా
వను పోకఁదా- హేలెరుగా- పరిరాయగా
(అని మోహినిని వారించి కూర్చుండఁబెట్టుదురు)

వినో—(నిరసనగా) యువరాణీ! నీయధికారబలము జూపి నన్నా బెదరించె దవు. ఇదిగో వినుము

కం. ఆకసముక్రింది ప్రాణుల, కేకరణిని నైనదావ ♦ దెప్పుడునైనా
చేకూరుట నిశ్చయమువ, నీకరవాలంబు నెత్తి ♦ నేమిటి భయమా

(తలగంచుకొని) కానిమ్ము. యువరాణి! నీపని నీవు గానిమ్ము. చెలికత్తె యలారా యుద్ధసలము

జగ—నాయందమును గూర్చి కొనుప్పుకొనవా?

వినో—అసత్యమునకు నాయసెట్లొపంబడుదును?

జగ—(లేచి) నీకు మత్తియే ప్రాప్తియైనది.

వినో—అది నాకులేదుగాని మీకు మాత్రము భర్తవియోగము ప్రాప్తమైనది

జగ—(ఖడ్గము నెత్తి) ఏమిటే! దానికకూఁతురా! ఇప్పుడు ప్రేలిన ప్రలాపన మరల ప్రేలుము! నీతల దెబ్బకు క్రిందికూలెపడును. తరువాత నిన్ను గాంచి మా యువ రాజు విచారించవలెను.

[ ప్రవేశము — సదానందుఁడు ]

సదా — చెలీ! తొందరజెందకుము

జగ — దేవా! నన్ను వారింపకుము

వినో — మహాత్మా! మీజాయ నడ్డకుఁడు

చంప, సుమం, నంది — (స్వగతముగ) మనమిట నిల్వరాదు (నిష్క్రమింతురు)

సదా — నా చెలీ! జగన్మోహినీ! కారణము వచింపుము

జగ — కారణమా! నీదకాంతకు దాము చనువిచ్చుటయే

సదా — నిన్నేమైన నవమానించినదా యేమి?

జగ — నాయుద్దేశము ననుసరించి జవాబివ్వక పోవుటయే యవమానించుట

చాము — మహాత్మా! జన్మించినదాది నేటి కిరువది వత్సరములు ఐన కన్పడి మిట్టిదిరో యెఱుంగను. నేడు మీసంస్థానము జేరి నేర్పుకొనవలసి యున్నది

సదా — నీయుద్దేశమేమిటి? నీకన్యథా చరించిన దేమి?

జగ — నాకంటె యీపదునాల్గు భువనంబులయందున నందకత్తెలు లేరని

సదా — ఏమే? వినోదవల్లీ! నీయభిప్రాయము?

వినో — దేవా!

కం. సకలచరాచరకోటిని, యాకలంకముగా సృజించె ♦ డాదిత్యుండో
యొక భగవానుండు వినా, యొకరొకరు మించుటకల ♦ దోయ్యాగములోన్

సదా — నిశ్చయమే. చెలీ! మోహినీ! నీవును బందులకుఁ గట్టుబడ వలసినదే. ఏమంటివా? పరబ్రహ్మమూర్తికి యాకార మేమిటి? ఆతఁ డన్ని యాకారములయందును నిమిడియున్నవాఁడు. అనఁగా నేయాకారమును బొందవలెనన్న నాయాకార మొందఁ గలఁడు. ఆతఁ డుండని వస్తువేలేదు. కాఁబట్టి యమ్మహాత్ముఁడు తక్క వారిని సతి యగు మహాలక్ష్మి తక్క మీయువరాణికంటె సొగసైన మగువలను వచింపఁగలవా?

జగ — వినోదవల్లీ! వచింపకున్న నీశిరము నీశరీరమునుండి తెగి క్రింద బడిన దనుకొమ్ము.

వినో — అమ్మా! నాకది మహానందపదవియే. ఎందులకంటివా? యువరాజా! నే నా యువతియుండిన తావలం భేదిగించి నామె సౌందర్యమును గూర్చి వర్ణించి నహోఁ జెలుకదియు గోమువంకలాగున నన్యోన్యమైత్రితో మెలంగు మీ యాలుమగల మధ్య నెడఁబాటు కలిగించినదాన నగుదును. అట్టి ఘోరపాపమున కొడిగట్టుటకంటె నాకుత్తుకదెగి భూమిపైఁ బడినఁ బడుఁగాక. ఇంక నా ప్రశంస నన్నడుగవలదు. నే సెలవందు. మీకు వేయివందనములు

జగ—అబ్బో! యీతప్పెట్టులకేమి?

సదా—మాట బహు చక్కఁగా టంకపుపోడిలాగున అతికినది.

జగ—దానిపేరే వినోదవల్లి, కాలక్షేపార్థము దానిని యింద్రుఁడు మీకొసఁగి యున్నాఁడు. కల్లబొల్లి కథలతో కాలము పుచ్చుచున్నయది. అంతియెకాని నిజమేమిటియో దానికేకాదు దానిఁ బంపిన స్వర్గనాయకునకుఁ గూడా తెలియదు. వినోదవల్లీ! నిజమాడుదానవే యైన నాకంటె యందకత్తెలను స్త్రీలోకములలోను బది మందిని జూపఁగనుము పోనిమ్ము పదిమంది కాకున్న నైదుగురు. పోనీమువ్వురు. అది కాదంటివా యొక్కతెను దెల్పుము.

వినో—నేను దైవముఖము జూచి సందేహించుచుంటిని. నీవు ముందువెనుక లెంచక నన్ను నిందించిన నిందింతువుగాక. యదార్థము వచించిన ముందు నీభర్త నిన్ను విడనాడుట పిమ్మట యటవీస్థలి చొరంబడుట కలుగును.

సదా—వేట నిమిత్త మటవులు సంచరించు మాకా యటవిభయము?

జగ—ఏమీ? యీవగలమాటలు. నీవేదియో యొకానొక బోటిని నీటుకత్తె యని వర్ణించినంత మాత్రమున ప్రాణపదమైన నన్నును నతి గారాముగా పెంచిన తల్లిదండ్రులను, స్వర్గతుల్యమగు రాజ్యము త్యజించి వెళ్లువానివలె ఘోరాటవుల గ్రుమ్మరు ననుకొంటివా?

వినో—(తలపంకించి) ఏమీ? నీభర్త యంత మనసు కట్టుబాటుకలవాఁడా యేమి? ఆకన్యను సృజించిన సృష్టికర్తకూడా యొకానొకప్పుడు నేనా యీవాల్గంటిని సృజించినది యని తన నాశికముపై వ్రేలిడుకొనుచుండును.

సదా—ఏమీ? యూరించి యూబ్బించి చంపుచుంటివి. సవిస్తరముగా నాయువతి యెవ్వతియో యెక్కడనున్నదో దాని చారిత్రమంతయు ప్రూసగ్రుచ్చిన పగిదిఁ దెల్పెదవా? లేక మాజగన్మోహిని చేయఁదలంచిన యకృత్యమే నొనర్చెదవా?

వినో—మహాత్మా! ఇందు నాతప్పులేదు. అమ్మా? యువరాణి! యిఁక నన్ను పాపమంటదు. యువరాజా! నయభయములచే నన్ను బెదిరించుచుంటివి. ఈనిమిషము మొదలు మీమనస్సు మహాగంభీరగోళ మన్ము సాగరమున మునింగినది యనుకొందు. నేనేమిచేయుదును.

తే. గీ. వినుఁ డదృష్టమనెడి చోకా ♦ చినిఁగినేని
యిలను నాలోచన మనెండి ♦ చెలఁగుసూది
తప్పతియుఁగ జాలదు ♦ రాజవర్య
యెన్ని వత్సరములకైన ♦ నేమనందు

సదా—దైవనిర్ణీతమును దాఁటుట మన తరమా? ఏదీ త్వరగా వచింపుము.

జగ—(స్వగతమున) ఆహా! భర్తయొక్క ముఖవర్చస్సును వీక్షింప కామాంధకారములో నాతని హృదిచొఱబడినట్లులు తోఁచుచున్నయది.

వినో—(స్వగతమున) మన మెందులకు దాచవలెను? ఇంద్రుండు వన్నెందులకీసుందరాంగుని కడకుబంపినది. సమయము వచ్చినప్పుడు బన్గన్ బకావలీకథ యేకరు పెట్టమనిరుకదా? ఇంక నాలోచన యేమిటి? (ప్రకాశముగా) దేవా వినుండు:—

చ. కలదిల దత్తమండలము ♦ కర్నులనాఁడి ప్రదేశమంతరున్
గలితపు రాజధాని బన ♦ గానపడె బన్గనపల్లె బంగి నం
బలరెడి నామముల్ కలిగి ♦ యాకసమంటుచు హర్మ్యరాజిచే
జెలఁగుచు సుందరాంగులగు ♦ స్త్రీపురుషావళి కాస్పదంబయా.

కడప, కర్నూలు, బళ్లారి, అనంతపురం అను నాలుగు జిల్లాలకు దత్తమండలమని నామము కలదు. అందులో కర్నూలను జిల్లాకు బన్గనా, బన్గనాపల్లె, బంగిన్ అను నామములతో వలరిన రాజధాని యున్నది. దానినిపాలించు మహమ్మదీయ ప్రభువునకు బన్గన్ అను "దేవీపాదుషానవాబు" అని పేరు. అతని పాలన చమత్కారమేమియో యందలి యేప్రాణికిని విచార మనునదిలేదు. ఆ ప్రభువుయొక్క కాంతి నుండియే సూర్యచంద్రులు కొద్దిప్రకాశమును సంపాదించుకొని దానివలన ప్రపంచమునకు నఖండతేజ మొసఁగుచు ప్రజల కానందమును గూర్చుచుం దమకంటె తేజోవంతులు లేరనే భాస్కర, ప్రభాకర భాస్వంత యను నామములం సూర్యుండును శుభ్రాంశువు, కళానిధి యనుపేర్లచేఁ జంద్రుండును బరగుచున్నవారు. ఆనవాబు గోలకొండ నవాబు తెలంగున హిందూమతమునం దతిభక్తిఁగలవాఁడు. ఈశ్వరభక్తుఁడు. బ్రాహ్మణులచేత నిత్యము సహస్రలింగార్చన జేయించుటలో శివునకుఁ బ్రీతియగు బిల్వపుష్పములచే నారాధనచేయించి యాతీర్థము స్వీకరించినపిదప తాను భుజించుటయు ననంతరమున నాచకీయవ్యవహారము లొనర్చుటయుం గలదు. అతనిభక్తికి మెచ్చి "బకావలి" యనుకుమార్తె నొసంగెను. అనఁగా బకః + వాలీత బకః వాగతిగంధవదా, పరిమళించునటువంటి, ఆవలి=సమూహము కలది అనగా మిక్కిలి సువాసనల దేహముకలదని యర్థము "బకోవసుః" అని యనుగము. ఈబకపుష్పమునకే వసుపుష్పమని పేరు. వసుః=అనగా బంగారము. బంగారమువంటి శరీరఛాయ గలిగి మిగులపరిమళించు ముద్దతో నిర్మింపఁ బడినదని భావము. అనగా పరిమళయుతమైన బంగారు బొమ్మయనుకొనుండు. ఆమె "బన్గక్" నవాబు కూఁతురుగాన బన్గన్ బకావలి యని పిలుతురు. అందరిని మోహింప

దగినంత రూపలావణ్యములు కలదియగుటచే "భువనమోహిని" యని నామాంతరము గలదు. దానిని వర్ణించుటకు వేయిజిహ్వలుగల నాగేంద్రునకు సైతా తరముకాదు. బృహస్పతివంటి దేవగురునికైనా పాండిత్యముచాలదు కాని చెప్పవలసివచ్చినదిగాన నాయల్ప పాండిత్యముచే వర్ణించుచుంటిని. కాని నావర్ణనకు వేయిరెట్లధికముగా మీరా యువతి సుందరం బెంచుకొనుండు.

ఉ. అన్నపు వెండిపై బలుగ ♦ గాసిన బంగరుపోయుతీరు వ
ర్ణన్నగు మేనికాంతి, నుమ ♦ మానినిముట్టు ప్రకాశమిచ్చుగా,
స్వచ్ఛముగా గనంబడును ♦ పానము సర్వగ గంఠమందు నుం
డచ్చుగ నీరునిం, యింకె ♦ నాంపట్టుంబడగ మోమునందు నో

ఓ దేవా! మరియును.

ఉ. వర్ణనయేని బల్వరిస ♦ నా ముఖకాంతి, నిగానిన్నిగ్గు
మవ్వపుచెక్కుడోయి జిగి, ♦ మారుగ కంచెంచించు కెవ్వల
జవ్వనదూడకె పెట్టుల క ♦ నంబను చామలనిగ్గు, వల్వనుం
డివ్వలనుక్ ప్రకాశమిదే ♦ డింపకులోడదొడల నిగ్గు, లి
ల్లిక్వధిమాద్యులుల్ దనర ♦ గనవ్వను దద్యుతిను డి ముట్టులక్

ఇత్యాది మేని సౌందర్యము. ఇంక నామె ముస్తీబంటిరా వినుండు.

సీ. నవరత్నయుతములై ♦ హవణిల్లుమేల్తుగా, శిరముపై చేవేళ ♦ వరలుచుండు
రత్నస్థగితమగు ♦ గహింక బ్రైనంకీలు, భుజకీర్తులట్టీల ♦ పొరయుచుండు
తవకంటెయారిచే ♦ దనుగతి గానిన, పతకముల్ గళమున ♦ ప్రబలుచుండు
దావకంకణములు ♦ దాల్చిన గరిచేత, బచ్చెంకంకణాల్ ♦ బరగుచుండు

తే. గీ. నేలఁజీరాడు విధమున ♦ మేలిపట్టు
సన్ననౌ తెల్లులంగాను ♦ జక్కఁపూని
నీరువంటి కండువపైట ♦ వెరిగఁదాల్చి
మబ్బురంగగు జాకెట్టు ♦ మమతనాను

ఆయమ నవాబు గారాబుపుత్రికయగుటచేఁ గ్రిందివడచి యెఱుంగదు. మెత్తని తివాసీలపై నడచును. నడచునప్పు డామె లంగా పాదములను గప్పి నేలపై రెండు మూఁడు గజములవఱకు బొడవుండుటచే నాలంగాను బట్టుకొని యామెతోడ నడచు దాసీజనంబుల సంగతి వినుండు.

చ. ఇలజలపోఁక పోసినటు ♦ లింపగు మేఘ్గలతోట్రు లేడుఁవం
దలు, పటకాలుజల్తరవి ♦ నాలిచినదుమ్మకు, కేలకంకణాళ్
ఘులుఘులు ప్రోవ, గజ్జియలు ♦ కాల్లధ్వనింప బకావలీదరిన్
నిలచెదరెప్పుడేమి పని ♦ నేర్చునో సల్ప తయారు చిత్తుకై

చ. చెప్పగ నేల నావరపు ♦ చేడియుఁండ మెయియారమరాఁసటెల్
తప్పినవాసనల్ మెయి ము ♦ క్కాణ్ణవిరాలు గాంచి నేని నే
నొప్పగ నందకత్తైనని ♦ యుక్తిటులూఁగెడి నీదుభార్యతా
జప్పునసిగ్గుచే మునిఁగి ♦ జచ్చును దోసెడు నీటియందునన్

జగ—(స్వగతమున) ఓహో! నాగర్వము నన్నే యణచివైచినది. భర్తయొక్క ముఖమై ఖరి విలోకింపఁగా బకావళిపైకి మనస్సు పోయినట్లు గన్పట్టుచున్నయది, (ప్రకాశముగా) ప్రాణేశా! మాటలపాటవముఁగల నాబోటు వక్షవలకేమిరందు శయ్యా గృహమునకు విశ్రాంతికై వెడలుదము. వినోదవల్లీ! ఇంకా ప్రశంస గట్టిపెట్టుము.

వినో—అంతయు నీచిత్తమేనా?

సదా—(విసుగుదలతో) సఖీ! నీకు విసుగుగానుండిన నీవు వెడలుము. నేను శాంతముగా వినివచ్చెద.

జగ—(సిగ్గుచేఁ దలవంచుకొని వెడలును)

వినో—దేవా! త్రిలోక సుందరాంగులని పేరువడసిన రంభ, యూర్వశి, మేనక ఘృతాచి, తిలోత్తమాది యప్సర మత్తకాశినులను నిత్యము గాంచుచు నింద్రుడా చంద్రావన సౌందర్యమునకు చిత్తవిభ్రమము నొంది యామె ఛాయాపటమును దేవశిల్పి యగు విశ్వకర్మచే వ్రాయించి యుంచినవాఁడు. సెలవైనచో మీ యేకాంతమందిరంబున గుప్తపఱచి యుంచితిని నచట కేతెంతురేని దానినిఁ జూపఁగలైద.

సదా—అటులైన మరీమంచిది. నేత్రోత్సవముగా జూచి జన్మము సార్థకపఱచుకొనియెద. రమ్ము.

వినో—మంచిది.

(నిష్క్రమింతురు)

( తె ఱ వా లు ను )

—:0:—

## తృతీయరంగము

రాజా సదానందదేవుని యేకాంతమందిరము

[ బకావళీ చిత్రఫలకమున కెదురుగా నొకకుర్చీపై సదానందదేవుఁడు కూర్చొని యుండును ]

సదా — అబ్బా! యీబకావళీ చిత్రఫలక మెంత సోయగముగా నున్నయది.

శా. వాలుంగన్నులతోడ దృష్టినిలిపా ♦ పైవల్లెడాతీరు డా
కేలంజేరచి యాదలందు పదముల్ ♦ కీలించుమున్నేలపై
నాలోఁచించుచుఁ గూరుచుండెఁగద నే ♦ పాలింతు చన్దోయితో
ఫాలంబందున కస్తురిన్మెరయ సో ♦ ఫాకుర్చిపై హాసుగా

ఆహా! యిది నిజముగా భువనమోహినియే యైయుండవలెను.

మ. కురులొక్కింతగ్రవేల వీఁపున ధరన్ ♦ కుచ్చెల్లుజీరాడ, సొం
పారయన్ లేనవ్వు మోమునందు, మెరయన్ ♦ బొంగారి సింగారమౌ
యూరువక్షోజయుగంబు పర్యేదను నో ♦ హోయుంచు వర్ణింపనా
పరువంబారగ, గూరుచుండెఁగద సో ♦ ఫాకుర్చిపై ఠీవిగా

నిశ్చయముగా నీ నెలంత మోము చంద్రబింబమని చెప్పవచ్చు నేమన?

చ. ఖళిఖళి బింబమాకృతిగ ♦ వట్టుడువంబు, కళల్ తెలియంగునన్
బెలువగు శోభయుంగలిగి ♦ చెక్కులు సన్నగ చంద్రఖండమై
వెలయుచు వాతెఱన్ సుధస్ర ♦ వించుచు నెన్నుదు రర్థచంద్రమై
యలరుచునుంట నీచెలి ము ♦ ఖాకృతిగాంచ సుధాంశుబింబమౌ

పరీక్షించిచూడగా నీచిత్రపటమునం దొక వైచిత్ర్యము గాన్పించుచున్నయది. అయ్యది యతి స్వభావసిద్ధముగా నున్నయది. ఏమన?

ఉ. ఓరసి లేక బయింటగుచ ♦ యుగ్మమొకించుకఁ గానుపింప, బం
గారుస్వరూపమైన మన ♦ కంటె ప్రకాశమునొందె వీనిశ్చిం
గారమటంచు లజ్జపడి ♦ కక్కసతీర్పుగ నెండి యూహతో
బోరగమీఁదపడ్డగతి ♦ భూవలు కుప్పలు క్రిందగప్పెగా

కూపస్థమండూకము క్రియ నీప్రపంచపుగోల రొయుంగని నేను నాభార్యయే జగన్మోహన విగ్రహమని తలంచుచుంటిని కాని యీభువనమోహిని యగు నాబకావళి చెంత కాయింతి యొకటి సౌందర్యవర్తి.

[ ప్రవేశము జగన్మోహిని ]

జగ — ఆహా! నన్నే స్వర్గమని నన్నే మోక్షమనుకొని పతిభక్తియుతులు నాకెంత మేలొసగువారికి నేను ఒకానొకనిపై మోహాక్రాంతుడనై యున్నవాడను. అహహా! ఏటువంటి పాప కార్యముల తప్పగలుగుదును. అన్నన్నా!

సీ. లిఖియించ పకలెవన్న ♦ లేఖిని యుండిచ్చి, అందనునిలుచుండి ♦ యుండుపలసె
మైనగా వెసెదు ♦ సమ దూన యూదుపాలు, గొనినచ్చి తోడి తెంచి ♦ గుణములసె
స్నానంబునకు నీరు ♦ నెసెగా కొనియిచ్చి, తడిముత్తి తిలకంబు ♦ దాల్పకాల
ఉడిసిపోవక యున్న ♦ కమలాముద్రపూల, వరుమనస్వంబు ముఁ ♦ బొగడవలసె

తే. గీ. అట్టుల నాయువచారము ♦ లందుకొందు
గాడిదయుగుడియుకు నాహారము ♦ గాంచుకొండు
నందునాథుని నన్నటి ♦ నంటి నన్ను
కనఁదు పట్టుకు మహాపూర్వ ♦ కర్మకతన

అని యిట్టులుండగా బకావతీ నిమిత్తము ముదుసలి తోడ్తోను వెంటబెట్టుకొని ఘోరాటవిఁ బ్రవేశించునట. అకృత్య మకృత్యమని బోధించి చూచెదగాక (సమీపించి) మహాత్మా! నమస్కారము!

సదా — ఏమీ? యెందులకిటు చేతెంచితివి?

జగ — తమ సేవనిమిత్తము.

సదా — ఇప్పుడు నాకుఁ జేయవలసిన సేవ యేమున్నది?

జగ — భార్యకు భర్తసేవ యొనర్చుటకు వేళయొకటి యున్నదా?

సదా — వేళయు పాళయూ లేదా!

జగ — అవును వేళయేమిటి? భగవన్నామస్మరణకుఁ నిర్ణీతమగు కాలముండని కతిగా ప్రాణేశుని సేవకు సాధ్వీమణికి నిర్ణీతమగు కాలముండునా? ఈశ్వరుని సేవించు మానవులు తమ కోర్కెలను బడయగలిగినట్లు జీవితేశుని సేవించు పతివ్రతాంగనలు కూడా తమతమ కోర్కెల నందఁగలరు. జ్ఞానులకు దైవభక్తి యెట్టిదో కులాంగనలకు ప్రాణదైవము భక్తి యట్టిది.

సీ. స్వర్గంబునకుఁ జేర్ప ♦ సరిగ సోపానపంక్తి, ప్రియునిపదసేవయే ♦ విమలచరిత!
వలయు కోర్కెలు తీర్ప ♦ తెల్లమాను సతులకు, పతిపదసేవయే ♦ భవ్యరూప!
అలముకొను కాంతను ♦ గెలుప విద్యుత్తుదీప, మాత్మేశు సేవయే ♦ యనుపమాంగ!
తనునిమానముగప్ప ♦ ధరజనారగు చీర, ధవుపాదసేవయే ♦ కువలయేశ!

తే. గీ. కనక వెలలేని మెయి కలం ♦ కార మరియు
కాంతుని పరిసేవయే యలం ♦ కార మనఘ
ఇట్టి శుభకార్యరతి నాట ♦ పట్టు గాగ
సలుప వేరేమి పతిసేవ ♦ సతులకెన్న

సదా — సతీహితసేవయందే భర్త మునింగియున్నచో నితర రాజకీయ వ్యవహారముల గతి యేమికావలెను?

జగ — ఇప్పుడు తా మేరాచకార్యమున మునింగియుంటిరి?

సదా — ఇంకా నేను విప్పి చెప్పవలెనా? ఎదుటనుండిన పటమును చూడుము. తరువాత నాయవస్థ విలోకింపుము. అయ్యదియే బగ్దాదు నవాబుకూతురగు బకావలి. దాని సోయగము వీక్షింపుము.

చ. మిలమిలలాడు చేడెసల ♦ మీలను నేల కనుల్, ధరిత్రికిన్
జలజలలాడు తుమ్మెదల ♦ చాడ్పగు దీర్ఘ కురుల్, మరన్ సదా
కలకలలాడెడిన్ నవ్వు మొ ♦ గంబు, కనన్ మిఱుమిట్లు గొల్పెడా
తళతళలాడు మైమెఱుపు ♦ తన్వి! యనుంగుని బాధ గొల్పెడున్

అయ్యయ్యో! బకావలీ! నీమోహనవిగ్రహదర్శనమాత్రమున రాజకీయ వ్యవహారములే కాక ప్రపంచవృత్తినికూడ మఱచితిని. అట్టివానిపై నీకేల దయగాదు? ఒక్కసారి నాదెస విలోకింపవేమి? ఎంతని నిన్ను వర్ణింతును? ఆహా! ఎదుటనున్న నేను నీకు పథ్యము కాదా?

ఉ. కూర్చొని కుర్చిపై నెవని ♦ కోసరమై మదియందు నింతగా
జర్చ యొనర్చుచుంటివి? కృ ♦ శాంగినివైతి యిది న్యాయమా? నినుం
గూర్చి తపింప నన్నుగన ♦ కుట్మలమా చనుదోయితోడ నీ
వర్చనజేసి చేర్చుకొన ♦ కండనుజూచుట న్యాయమా చెలీ!

(అని వ్యామోహము నభినయించును)

జగ — అయ్యయ్యో! యిదియేమి వెఱ్ఱితనము? నీకు భాగ్యము కలుగునని చెప్పినంతనె యాపొంగెడి తెల్విలేని మనుజునిగతి యెచటనో గ్రంథంబులో నొక త్రిజగన్మోహనాకారి యున్నదని యామె మురుపలికినంతనే, కొంచెలు కాల్చెడి కొలగి, వచించినంతనే దానికై పరితపించుట యెంత విచారకరము! ఎంత మోసము! మహాత్మా! మీయట్టి బుద్ధిమంతులకు నాయట్టి యవివేకియా నీతిఁగఱపుట. అయినను నా చెప్పిన జాగ్రత్తగానుండుటకై కొంత వాగెద క్షమింపుఁడు.

ఉ. మోహాబ్ధినింప దేవునికి ♦ నొప్పగ నెట్టిజనింబు, నాకలిన్
దాహముగల్గు నిద్ర గలు ♦ తప్పక దేహము పాలిపోవు, సం
దేహములేని చేదగును ♦ తీపగు ప్రాణము, బుద్ధి దూరమౌ
మోహపిశాచ విశాలతిగ ♦ మూర్ధమునెక్కి కలంతపెట్టగా.

మ॥ యహో నో దేవా! పరాభవొందక చిత్తగింపఁ బ్రార్థించుచుంటిని.

సీ. మతి చలింపఁగజేయు ♦ మతిహీనునిగఁజేయు, దుష్పరిష్టావరించు ♦ నటవిఁద్రిప్పు
నగమునఁ ద్రొక్కించు ♦ నగుబాటు తెప్పించు, వలువుమర్యాదలు ♦ పాఱఁదోలు
దినము వ్యర్థముగ రా ♦ త్రినిముక్కలగణించు, వసుధనుపొర్లించు ♦ పటమువిడిచి
నాతికిఁ బలికించు ♦ నోటిమద్రోయించు, నేడ్వాల బొబ్బల ♦ నెసఁగజేయు

తే. గీ మోహమనెడి పిశాచంబు ♦ మూర్ధమెక్కి
యిట్టి చెడుకార్యములను జే ♦ యించి తుదకు
గుండెలను దిని రక్తంబు ♦ గ్రోలివైచి
కట్ట ప్రాణంబుదీయు ని ♦ క్కంబుగాను

కావున వగనారికైనను మోహపిశాచ మావహింపఁగూడదని నాయభిప్రాయము.

సదా—చెలీ! నీ యుపన్యాసధోరణి నాతలకెక్కుట లేదు. నాహృదయఫలకమందు బకావలీ రూపము చిత్రింపఁబడియున్నది. నాకన్నెదుట యప్పుడాయొప్పులాడి నిల్చినయట్టు లున్నయది. ఏవిధముగా మరలించుకొందమన్నను నాడెందమా యిందీవరాక్షి దెసకే లాగుకొని పోవుచున్నయది. ఇంద్రియ లోలుఁడ నగుటచే స్వతంత్ర హీనుఁడ నైతిని.

తే. గీ తరుణి! మోహ యంత్రంబనే ♦ తంత్రమందు
చిక్కుపడి స్వతంత్రముచెడి ♦ కదలలేక
ఆడ్డి యాడించిన తెఱంగు ♦ నాడుచుంటి
బొమ్మలాటకాండ్ర చెయిఁ దో ♦ ల్బొమ్మవగది

జగ—మహాత్మా! మిమ్ములను మోహమనే ఖడ్గము గాయపఱచుచుండ నాయొక్క మంచిమాటలనియెడి పలాస్త్రిని యుపయోగించిన నేమిప్రయోజనము.

సదా—సఖీ! నేనేమిచేయఁగలను. మోహాగ్నిలోఁబడి పొఱలుచుంటిని. కట్టుబాటనే తెఱచీర నాయొడలనుండి క్రిందికి జారిపోయినది. శక్యమను వస్తువు నాపైన విశ్వాసమును జూపుట లేదు. నాబుద్ధి చపలత్వమును బొంది నాస్వాధీనమునుండి తొలఁగిపోయినది. (అని ఏడ్చు)

### వేంకటరమణ వృత్తము.

సారసాక్షి నన్నుఁగూర్చి ♦ సారసారె కాదటే
విను డెందమా—పతియందమా—పయినొందగా

జగ — భూరిశౌర్య ధైర్యసూర్య ♦ దూరమేల యుంచవో
వనజాక్షికిఁ—గన మాపయిఁ—మనసుండదో

సదా — నారి! నిక్కమా మిటారి ♦ గారవింపకున్నచో
చెలి! ప్రాణముల్—త్యజియించెదఁ—నిజ మప్పటఁ

జగ — మీరకిట్టి ఘోరకార్య ♦ మూరకే యొనర్చినన్
కలిదండ్రికిఁ—ఇంక చెల్లవుఁ—గతి యేమియా.

(అని యేష్వ్రచు పాదములపైఁ బడి మూర్ఛవోవును)

సదా — (స్వగతమున) ఇదివఱలో నేనొనరించిన సలహా ప్రకారము వినోదవల్లి మాయములతో వరుడెంచిన నీసమయములో బాగుండును.

[ ప్రవేశము వినోదవల్లి ]

వినో — దేవా! బకావలీ యొండు బస్తావపల్లకు దెంచుటకు మంచి పసందయిన మావులను తీవిగ నలంకరించి జీనులతో గోటద్వారమువద్ద నిలిపితిని. రండు త్వరితముగా వెడలుదము.

సదా — నేను నదియే యోచించుచుంటిని. మంచిసమయమునకే యోచించితివి. ఇది మీఱాంచిన కార్యభంగమగును. పద పద.

(నిష్క్రమింతురు)

( తెఱ దింపబడును )

శ్రీ రస్తు

# బంగన్ బకావలి

అను

# భువనమోహిని

## ద్వితీయాంకము

### ప్రథమరంగము—ఘోరారణ్యము

[ సదానందదేవుఁడు వినోదవల్లి యను దానితోఁ గలిసియుండఁ
ప్రవేశించును ]

సదా—(సంతోషముతో) వినోదవల్లీ! మీయింద్రుని నందనవన మీరీతిగా నుండునా? ఆహా! యేమి దీనిసోయగము.

ఉ. మించిన పచ్చరంగుల, న ♦ మేటుపు పుష్పచయంబుతోడ, రా
యంచలతోడఁ గూడిన త ♦ టాకముతోడ, విహారమొప్పుగా
మించియొనర్చు, దగ్గరి ♦ మేలగు వీలగు రాచబాటలో
క్కించుక విశ్రమింపఁదగు ♦ కెంజిగురాకుల చెట్లతోడ నీ
యంచితమైన తోట యల ♦ నాకనుల్ మిఱుమిట్లుగొల్పుచున్

కానీ వినోదవల్లీ! యీవనాధిపతి సకలచరాచర సృష్టికర్త యగు భగవంతుఁడై యుండవలెను.

వినో—(స్వగతముగ) ఈమాయావనము జేపాలుని కూఁతురగు "మాయామోహిని" యను కట్టుబోతు దానిదియై యున్నది. ఇందలి యేయాటంకమును లేకఁ గడచినచో మనకార్యము జయప్రదముగా నగు నని నాయభిప్రాయము. (ప్రకాశముగా) రాజకుమార! ఈవనవైచిత్ర్యములను మీరంతగా విలోకింపవద్దు. మనము చేరవలసిన ప్రదేశమునుగూర్చియే యోచించుఁడు.

సదా—వల్లీ! అప్పుడే మన ప్రయాణ మెంత పూర్తియైనదియో యెఱుంగుదువా? మనరాజధాని యగు బంగాళమును దాటి రాజపుత్రస్థానము నొక్క యెడారి తుదకేతెంచితిమి.

వినో—దేవా! యీయరణ్యమును గమనించిన యెడల సురక్షితగా గమ్యస్థానమును జేరవచ్చునులే.

సదా—ఏమటుల భయపడుచుంటివి.

వినో—ఈప్రదేశము యొక్క మహిమ యట్టిది.

[ అత్యద్భుతమైన రెండు లేళ్లు నృత్యముతోఁ బ్రవేశించును ]

సదా—(సంతోషముతో) చెల్లీ! ఆ కురంగముల నటనము వాటి శృంగారాతిశయమును వీక్షించుము.

తే. గీ. కుందనపు జిగిసొగసుల ♦ బొమ్మలనగ
తొడఁగబడి జరీబురఖాల ♦ నొసలకెల్ల
మెరుముత్యాల పతకముల్ ♦ మిలమిలనుచు
పసిడి నెమలులగతి చెర ♦ లాడుచుండె

ఇవి తెగఁ బలసి చక్కదనముండెడి పుష్టి, యొక్కుడుండుట వలన మిగుల నందముగా గనంబడుచున్న పిడుగులవలె నున్న యవి.

వినో—(స్వగతముగ) వీటి యాగమనము కొంప నట్టేటఁ గట్టునట్లే (ప్రకాశముగా) పూర్వార్యుఁడా! వీనికై భ్రమనుజెందక మన కార్యసాఫల్యమునకై ముందంజ వేయుము.

సదా—(వినిపించుకొనకుండా) ఏమీ? యీ జింకల పొందికము నాకెంత కష్టము సంభవించినను సరే పట్టుకొనకమానను.

మత్త. ప్రాణముల్ పోనకుండ నిట్టులఁ ♦ బట్టఁ గోరెద యత్నముల్
మానుగా నొనరింతు మయ్యావి ♦ మద్ప్రభుడిన్ పారయించేఁగా

వినో—
మానమానుఁడు బాల్యచేష్టల ♦ మాయజింకలు సుమ్మి, ఆ
వ్యాపివల్లను కార్యభంగము ♦ పైగదుఃఖము వాటిలున్

సదా—(ఉద్వేగలూని యభినయించి) ఆహా! వినోదవల్లీ!

మత్త. ముందు కార్యము మాటమాత్రము ♦ ముందుజింకలఁబట్టగా
నందమయ్యెను దుఃఖమబ్బిన ♦ నబ్బుగాక త్యజించనే
ముందుకంజను వేయఁజాలను ♦ పోవనిచ్చెద నాహయం
బెందుఁజొచ్చిన వానివెన్కొని ♦ యేగి చేత్తొక లిప్తలోన్

అంతవఱకిచ్చటనే మసలుము. ఇదే పోయెద. చల్ చెలో.

(అని గుఱ్ఱముతో నిష్క్రమించును)

వినో—అయ్యయ్యో! యిదేమిపాపము.

( తనపుత్త్రుకును గూడ పలుకరించుచు )

మ. స్ర. వద్దువద్దు సరేంద్రపుత్రిక ◆ వద్దుముద్దు కుమారకా
ఇద్దరకే మును విచ్చబైనను ◆ నిట్టిసంకలఁగంటివే
యుద్దిరో నిను మోసగింపఁగ ◆ నేర్పుగా రగియించె నా
యద్దిపట్టఁగ రామభద్రుని ◆ పాటుమీఱ లభింపఁగా

( అని వినోదవల్లి నిష్క్రమింప తెరవాలును)

---

## ద్వితీయరంగము

మఱియొక యరణ్యము—అందొక కాసారము

[ ప్రవేశము సదానందుఁడు హయముమీదుఁగా కాసారపుటొడ్డున ]

సదా—(విచారముతో) అహా! హరిణములా మాయమైపోయినవి. వినోదవల్లిని విడచి వచ్చితిని. అయ్యారె! బుద్ధిమాంద్య మెంతగతి తెచ్చినది?

తే. గీ. అకట! నాకేమిసల్పఁగ ◆ హంబు చెలువు
పసుచుదన మసేవా యి ◆ కష్ట దరు దెచ్చె
అనిలమా! నిన్ను విడవాడి ◆ చనినవాని
కటవిమార్గంబుఁ దెల్పవా ◆ దైవలేర
యందునానాదిలోపష ◆ చించరాదె

అహా! ముందేనిగతి? ఇదిమంచి యిదిచెడ్డ యిదికష్ట మిదిసుఖ మని దెల్పవా
రైవను లేరు. కాని కీడులో మేలనుగతి చేపొందినవారలు కీ కాలంబు కష్టము టొక
సుఖమే. ఈఘోటకము నీ మహీరుహానువకుఁ గట్టి కడుపుపట్టినన్ని జలంబులం ద్రావి
తరువాత ముందుగతిని గూర్చి యోచించెదను. (అనితనవాజిని దిగి యొక చెట్టునకుఁ గట్టి
కాలనుగట్టున నిలచి) ఈకాసార మెంత శృంగారముగా నున్నయది.

తే. గీ. చదరమైమెట్టు సోపాన ◆ సమితిచేత
పాలగమ్ము చని, వలు ◆ మూలలందు
జాఱఁబడి కూరుమంటకు ◆ తీరునైన
చలువరాతిన్నె లొడ్డున ◆ వెలయుచుండె

ఆహా! యీనీరము లెంత హాయిగా నున్నయవి?

తే. గీ. శాంతము వహించి నిర్మల ♦ స్వాంతులగుచుఁ
జెలఁగు తాపసవర్యుల ♦ చిత్తములట్ల
చలనమన్నది లేక ని ♦ శ్చలముగాఁగ
నిలచియున్నది యీచెర్వు ♦ నీరమకటా!

ఈనిశ్చల మగు జలంబును గ్రోలి నిశ్చలస్వాంతుఁడ నయ్యెద. (అని త్రాఁగుట నభినయించి) వహ్వా! ఏమీ నీరుచి. మంచులోఁ జక్కెర కలపి గడ్డకట్టించిన పాలవంటి తీయని రుచికలిగి మిగుల చల్లగా నున్నయవి. (ఉచ్ఛ్వాసము విడచి) అమ్మయ్యా! ప్రాణము లేచివచ్చినట్లున్నయది. (ఆకసమువంక జూచి చేతులుజోడించుకొని) ఓహో! దైవమా! దీనరక్షకా! ఆపద్బాంధవా! అనాథబంధూ!

ఉ. ఆతపబాధచేఁ మిగుల ♦ నార్తము నొంది, విదాహమొంద, సం
ప్రీతిగ నీకొలంకు కను ♦ పింపఁగఁ జేసి శ్రమంబు వాపి, న
ట్లాతతమా స్మరాగ్ని బడి ♦ యందుఁ గృశించెడు నన్ను దైవమా
నాతిబకావళీ మణిని ♦ నర్మిలిజూపి శ్రమంబు బాపవే

(అంతకొలనులో నీటిమట్టుపైకు బకావళివంటి యొక స్త్రీ) లేచి తనయూర్ధ్వకాయమును జూపును)

ఉ. ఓసుకుమార! ప్రేమయనెఁ ♦ డొప్పగ వర్ధిని యున్న నే వనే
భాసురమైన ముత్యమును ♦ బైకొని గైకొనెఁదో తలంపుతో
నీసమయంబు వందిటకు ♦ నిన్నిదినాలకు దైవమంపె చే
దాను! బలారె! రమ్ము పొలం ♦ పారఁగ నిండ పసించుచుంటిగా

(అని తటాలున మునిఁగి పోవును)

సదా—ఆహా! దైవమిప్పుడే నాయెడల ప్రసన్నుఁడైనవాఁడు.

ఉ. ఉబ్బనచాచిదోయి వడు ♦ పొప్పిద మబ్రమూగాఁగ, దేనియల్
జొబ్బిల మోవినుండి, సొగ ♦ సొల్కు ముఖంబున, వాలుఁజూపుతో
నిబ్బరకించి, రమ్మని ధ్వ ♦ నింపఁగ గాజులు కేలఁ బిల్వ, న
బ్బబ్బ! యిట్లు నిల్తునిట ♦ వచ్చెదను నీకయి గా బకావళీ!

( అని గుభాలున నీటను మునుఁగును )

( యవనిక జారును )

—:0:—

# తృతీయ రంగము

ప్రదేశము — మాయామోహిని యుద్యానవనము — అందొక మహలు

[ మాయామోహిని సోఫాకుర్చీపైఁ గూర్చొనియుండ నెదురుగా మహిళ యను చెలికత్తియ నిలంబడియుండును ]

మాయ — ఓసీ! మహిళ! సదానందదేవుఁడు సవకొలనులో స్నానము సేయుచుండ "బకావళీ రూపమును ధరించి" నేనా నీటిమట్టము వఱకును దేలి "ఓహో! ప్రేమయను సముద్రములో నున్న నేననేమందిముత్తియమును గొనుటకు సమయముగ నీ యేతెంచితివి" అని కేక వేసి మునుగు ముందుగ నా వెన్నంటి యాతఁడు కూడ మునింగి యున్నవాఁడు. కాని యింకను నిచటికి రాలేదేమి?

మహి — చెలీ! అతఁడెచ్చటనైనా దారి తెలియక మసలుచున్నవాఁడేమో?

మాయ — దారితప్పవలసిన యగత్యమేమి? ఊసవేసినట్లు ఆ కొలనునుండి యీ మహలునకు మార్గము నిదానముగా నున్నయదే.

మహి — ఆయినచో గడియ ముంగడియలో రాగలఁడు.

[ ప్రవేశము సదానందదేవుఁడు కొంతదూరములో ]

సదా — ఆహా! యిదేమి యద్భుతము! ఆశ్చర్యము! అక్కజము!

ఉ. ఓరి! యిదేమియబ్బురము ♦ హా! కనవొక్క సరోవరంబులో
దీమగఁ గ్రుంకి యీవనిని ♦ తేలితి, నెమ్మిగు గాని, మేచనిం
పారఁగఁదాల్చినట్టి వలు ♦ వంబులు గాని యొకింత నానలే
దారయ చిత్రమిద్దియెటు ♦ లాప్రకమై మగిరల్లకిల్లైనట్లో

నిశ్చయముగా నెంచిన యిక్కడి సరోవరము? ఎక్కడి యుద్యానవనము?

మాయ — చెప్పలే! అతఁడే రాజపుత్రుఁడు

మహి — (మాటవఢినయించి) నిశ్చయమే. నీకోర్కె పూవు, కాయ, యవస్తమారి పండుగా పరిణమించినదనుకొమ్ము.

మాయ — ఎట్లు? క్రియకట్టవలెనుగదా?

మహి — మన మాయలను దాఁటి యెక్కడికి బోఁగలఁడు. వంటయింటి కుందేలనుకొమ్ము.

సదా — (వనమునంతయు తెప్పగా బరికించి) ఈవనము నవులతో యుండునా? కిన్నరులతో యుండునా? ఈవృక్షవైఖర్య మెంత మాయాగా నున్నయదే. ఆహా!

ఉ. కొక్కులు గల్గి పక్షితతి ♦ లీలను పాదపమూలలొప్పె, పెం
పెక్కినపుష్పముల్ ఫలము ♦ లింపుగ సౌందర్యలొక్కు దానితో
నొక్కటెమాటలాడుకొను ♦ చుండెను, పత్రచయంబు గాంచగా
చక్కని రత్నసమ్మిళిత ♦ జాళువరేకుల నాయనొప్పగా

ఇత్యాది భూతవనము కాదుకదా. (ఇటునటు జూచి) అదిగో యిద్దఱు ముద్దియలు ముచ్చటలాడుకొనుచున్నవారు. వారల్లైన యీయారామ ముండనోపు. వారలసంగతి విలోకించిన నయముగా నుండెను. ఈవనవైచిత్ర్యము విలోకింప భయముగా నున్నయది. వారలను సమీపించి కనుగొనియెద. (అని సమీపించును)

మహి—అయ్యా! మీరెవ్వరో నిరాటంకముగా నిందులకు రానగునా?

సదా—బ్రహ్మమైపై నాశలేనివారికిఁ బ్రవేశించుటకుఁ దగనిది యగనిది యను స్థలవిశేషతి యుండునా? (అని మాయామోహిని ప్రక్కను గూర్చుండును)

మాయ—మహిళా! యిదేమిచిట్టిత్రికము? పాతబంధువుని వలె నాప్రక్కను గూర్చున్నవాఁడు.

మహి—పాత బంధువునివలెగా నేకాదు మీతోఁబురాతనమున నుండి చెలిమి గలవాని గతిగ చింత నొకింతైన వ్యత్యాసము లేకుండగఁ గూర్చొని యున్నవాఁడు ఏది యెట్లున్నను మీయిరువురు కన బాగుగా నున్నయది. మిమ్ముల నెఱుంగని వారలు మీరిద్దఱును మేనత్త మేనమామల బిడ్డలనియో లేక నాలుమగలనియో తలంచక మానరు.

మాయ—ఏది యెట్లున్నను? మన యింటికి వారతిథులు, కావున మనము ముందుగ మాటాడి యతిథిసత్కార మొనరించవలెను. (సదానందునితో) ఆర్యపుత్రా! ఎచ్చటనుండి తమరాకడ?

సదా—నన్నడుగ నేటికి నాసంగతి నీకే తెలియును కాని మేము పరాయులము.

మహి—మీరు పరాయులైన మాగృహంబునకేల యేతెంచెదరు?

మాయా—దేవా! మేమని బహువచనము పల్కుచుంటిరే. ఇందు మీతోఁ గాటు నేనుకూడా పరాయి దానవా యేమి?

మహి—అమ్మా! ఈమహనీయుని వచనంబులయందు దన్యతము లేదు. ఏమంటిరా? ఈవనము భవజ్జనకుండగు జేపాలునిది అడువారికి పట్టినిల్లెప్పటికైన పెరవే కాని స్వంతము కాదుకదా? అది గ్రహించియే నాగటుల పల్కెరి

సదా—(స్వగతము) ఈపసోజాననయే నాకాసరోవరమునందు కాన్పించినదియై యుండనోపు. ఇది నాకార్య విఘాతమునకు కనిసెనె గాపరించుటయో కాక పైగా నాతో నిచ్చకము లాడుచున్నయది. (ప్రకాశముగా) ఎందులకీ ప్రస్తావన.

మాయా — మహీశా! అంగడిలో నున్నవారిని పరిహాసమాడిన కోపము రాఁగలదు. కావున నీకు ఫలహారవస్తువులను గొనిచ్చుటకు బనికత్తెలను నియమించుము.

మహీ — మంచిది (అని లోనికరిగి పదిమంది స్త్రీలతో వెండిగిన్నెలతో సారాయి బంగారు పళ్ళెములలో మాంసమును గొని ప్రవేశించి) అమ్మా! యిదిగో గొనివచ్చితిని. (అని సదానందదేవుని ముంగల నుంచును)

మాయ — మహాత్మా! దానిని స్వీకరింపుఁడు.

(అంత పక్కిరమునుండి ధ్వని)

సదా — (భయము నభినయించి) మహీశా! యీసారాయి మాట్లాడుచున్న యదే. ఏమీ? యీ యాశ్చర్యము.

మహీ — మహాత్మా! యేమని?

సదా —

మ. త్త. మీరు మద్యముల్ ద్రావికేనియు ♦ మేము పట్టిన భంగి మీ
కారమించిన దుఃఖసాగర ♦ యీలు నాలున కావునన్
శీఘ్ర దీనికి నోటిచెంతకు ♦ చింతవాసి ముదంబుతో
నారగింపుము పోయియా సుఖ ♦ మున్న ప్రట్టుగ దేవరా!

మాయ — దేవా! అందులకే యిక్కజపడుచుంటిరా? చూడుఁడు! నా మంత్ర ప్రభావము! మీరలు కోరినఫలము వృక్షము నుండి పక్షిరూపముగా మీ చెంతకేతెంచి వృక్షమొనర్చుచు మీనోటివద్దకు దనంతట తానే తినుఁడు తినుఁడని యేకరించును. మీరలెంత భుజించినను దానికి దరుగులేక మీరలు తృప్తిపొందిన పిమ్మట ఆ ఫలము మరల పక్షిరూపము ధరించి చెట్టున శాఖాంతరస్థానమునుచేరి మరల ఫలరూపమును బొందును.

సదా — (స్వగతమున) ఇదియొక మహామంత్రికత్తెవలె నున్నయది. నామనో దుఃఖము బాపి యీచిత్ర మొకింత చూచెదగాక (ప్రకాశముగా) మోహినీ! ఆఫలము గానీ. (అని యొక ఫలమును జూపును)

మోహి — చిత్తము. (అని యేదో యొక మంత్రమును జదివి చేత్తములో నా పండుపైఁ గొట్ట సదానందుని నోటికడకు వృక్షములోఁ బక్షిరూపముగా వచ్చి వాలియుండి తినుఁడు తినుండనును)

సదా — (భయము నభినయించి) మోహినీ! నాకు దీనిని గాంచ వెఱపు జనించుచున్నయది మరల పాదపశాఖను నంటుకొనునట్లొనరింపుము.

మాయ — చిత్తము ఓ భూరాజమా? మరల నెప్పటికా వలంకరింపుము. (అని చేత్తముతో శాఖలమును గొట్ట నది పక్షిరూపముగా నెగిరి ఫలమై వృక్షము నంటికొనును)

మహి—దేవా! అవ్వచిత్ర్య మటు లుండనిండు. ఈనాన్యాయంపలి సోదాయిని ద్రోలుడు. (అని సాకాముగల గిన్నె తోసంగును)

సదా—(పుచ్చుకొని త్రాగుచు నటించుచుండి) ఇదేమి చిత్రము? నేనింత త్రాగితినో మరల నంతయూ పూర్తిగాను గిన్నె యిప్పటివలెనే నిండుగానే యున్నయది.

మాయ—అయ్యా! మా మంత్ర సామర్థ్యము నిప్పుడైనను గ్రహించితిరా?

సదా—(స్వగతముగ) ఈమాయలాడి తన మంత్రాతిశయముచే నన్ను భయపెట్టి లోఁగొనదలంచినది (ప్రకాశముగా) ఓహో! నీమంత్రసామర్థ్య మిప్పుడేమి నీవా కాలములో ఏకావలీరూపమును ధరించి నన్ను మోసగించినప్పుడే గ్రహించితిని.

మాయ—(తలపంకించి) దేవరవారికి తృప్తి యున్నదికదా?

మహి—సచ్చేలీ! మనమీ యతిథిని మూఁడు భాగములుగా సత్కరించవలె నందు మొదటిది భోజనసత్కారమైనది. రెండవది మనోల్లాసమును గూర్చు నాటపాటలు. వాటిచే సత్కరించెద. మూఁడవ సత్కారమునకు నీవుంటివి యోతేఁడు స్నానము. పిలచినచో వారనారీమణులను ప్రవేశింపఁ జేసెద.

మాయ—మంచిది. త్వరితముగా రప్పింపుము.

మహి—చిత్తము. (అని కనుసైగ చేయుగాఁ గొందఱు కాంతలు ప్రవేశించి సదానందుని యెదురుగా నిలచి అభినయములతోఁ బాడుదురు)

పాట—[illegible]

మహారాజ! మహికాధారా! మరిమోహిని చేరినన్నే
గోరవే—ప్రియమునను—గూర్పవే—గోసరిద (వేగ) ॥మహా॥
నిదగురహికే—మేదిని నెవరును
సాటువరారా—మేటిసుధీరా
వేగమే—బాగుగా—గయికొనవే—నీహృదిచే—దలఁపుము ॥మహా॥
మూడగువిన్నర—చెలిమినులకును
బాధరముగనిడి—అదటభక్తిన్—గొనుమాకరా ॥మహా॥

(అని అడ్డదిడ్డముగా నృత్యము సేయుదురు)

సదా—(వినుకులతో) చాలీ నృత్యము.

మాయ—కాంతలార! మీనివాసములకు పొండు. మారాజుగారికి బడలికగా నున్నయది. నిద్రకు వేళకూడా నైనది.

చెలులు—మంచిది (నిష్క్రమింతురు)

మహి—సచ్చేలీ! మనము రాజుగారికి నొసర్పదగిన యుపకృతి యేమున్నది.

మాయ — మరను చేయువలసిన యుపకారము లేదు. ఇంక నాయుచేయ వలసినదియే యున్నది. మహాత్మా! అంతేనా?

కం. శ్రీపతి యాశ్రితుల మీ కరుణాంబుధి నీకు ◆ నా నియమమే
హితవృత సంతసమొదవ నో, ... ◆ గావింపుమనఘా!

సదా — మహాత్మా! యిది యేమిసామీ! నేను మాట్లాడను. ఒకవస్తువు యొక్క యుత్కృష్టతను ... అప్పనటే గాను భృత్యులను తెల్పమను నాసిడనే దరించు ప్రియురాలును స్వర్గసుఖదాయకంబైన రాజ్యలక్ష్మిని త్యజించి యుంటిని. నాయుండిటు జూచినను సంతోష మనునదియే లేని యున్నాడు నిను నే నిటుల సంతోషపడుచున్నాడను. ఆసంగతి యటుండనిమ్ము. నీనిద్ధానికోసరమై సర్వమును త్యజించి ఘోరకాంతారములను బట్టితిని. అద్దాని యొక్క రూపమును ధరించి వచ్చి మోసగించిన వేసకత్తెవు దానివలన నాచెలియగు బకావలికి శత్రురాలవు. ప్రపంచమున మనుజులకు దుర్గుణశత్రువు లేదంటివా?

తరలం. ఒకరుసూపు బహిరంగశాత్రవుఁ ◆ డొక్కడుండఁగ స్నేహితుల్
ప్రకటశాత్రవుఁ డొక్కశాత్రవ ◆ బంధువుంగల దేటికిన్
నికమువీరల ముఖ్యులౌదురు ◆ స్నేహితుల్ ...
తుకులుగావున వారికిన్ దగు ◆ దూరముండు వసింపఁగన్.

కావున నేను మీకు దూరముగా నుండదలఁచితిని. (అని దూరముగా నిలుచుండును)

మహీ — మావిందు ... శరీరమునకు బలమైన మందును ... అర్హము చున్నయది.

మాయ — (కోపముతో) దేవా! సదానందా! నన్ను ... మాటాడుచుంటివి. నాసంగతి ... లోకప్రసిద్ధి వహించిన దేవాంతకుడు కట్టుబోతువాని ... కట్టుపోతువిద్యయందు నాకుండినయుపమాన ప్రాండిత్యమును నీవే మరచి యుంటివి. సూర్యచంద్రాది గ్రహసంచార మేఘమధ్యము నాపగలను ... మార్పగలను. ... యనేక పుష్పులు గ్రుమ్మరించి ... మరల మాయము గావింపఁగలను. నాతోఁ ... (శాంతముతో) దేవా! ఇట్టిదానను నన్నేల నిరసించెదవు. నీవిరా ... వినుము.

క. ఎన్నఁడు వచ్చితివో యిచట ♦ కెన్నఁడు కౌఁగిట కూర్చితో యటుం
చెన్నగ రాని మోహాము ♦ నింపఁగ చేసితివి యుక్తముస్
బన్నగ (ప్రే...)మంటివి సు ♦ ఖాంగ! ఎనున్ దయచేసిలు దేనిప్పె
నున్నదొ కోర్కి కాక యెట ♦ యున్నవి యున్నియు పొందు మిచ్చటన్

సదా.—దేవీ! నాకు పలుమనత లేకపోయిన పిమ్మట నివి యున్నియు నేమ
ఁకు వెష్పటికిఁ దక్కుకొనదా! నీసంత పవ్వంముల్లై యేతెందిరిని?

ఉ. భాగ్యము కోరన్నై యుటకు ♦ వచ్చినవాఁడను గాను రాజ్య సు
ఖ్యము గోరుకొని నాకసలే ♦ మంచును ముఖ్యము లేదు దైవమో
భాగ్యమునకంటె నాకొసఁగ ♦ వానిని చేత్యబయించినావె సౌ
భాగ్యవతీ బకావలి సు ♦ ఖాంగ ను సౌఖ్యము గోరుచుంటదేన్

మహి.—దేవా! మీకు మామోహిని యావద్రాజ్యభోగభాగ్యాభి లాషయం
దక్కోలాద లేదా?

సదా.—(నిందాగర్భముతో) అవు నిజమేనుమా! "వలసివచ్చిన వానిగా
దను" నెట కట్టెదుట నున్న వన్ను నిరసించి వట్టిపువ్వులయం దుండిన యొక దుష్టురాల
ను, గోమాంచాకమని మూఁడుసు, హీనకులమతి వైరికుం దగు రుజువైనవాని పట్టిని పెట్టఁ
బెట్టుంగు ఎట్టిండి యుట్టుటయుఁగుట యెంత హాస్యాస్పదమో ఆలోచింగలేకుంటివిగా?
(కోపముతో, కన్నులెఱ్ఱఁ జేసి) నాకు మెప్పుడు నాదు మత్కారము. నాయొక్క
మంత్రమహిమాతిశయము చేత నీవు ప్రేమించిన బకావలిని, నీవు త్రిలోక సుందరి
యని యెంచిన బకావలిని, నీవు మహాసౌఖ్యమును బొందదలఁచిన బకావలిని నీయెదు
టనే కాల్చివైచెద. తయారైన నన్నెదిరించిన నామాయను మరలించుకొనియెద. హుం
జాగ్రత! జాగ్రత! (పిడికిళ్లు బిగించి) ఓహో! మా మంత్రపురుష్టులారా! బకావలిని
రప్పించుఁడు. (అని యొక మంత్రమును జదివి కన్నులు మూసికొని దేవుఁగా బకావలివంటి యొక
వ్యక్తి మంటని నిలచి యుండును)

మహి.—దేవా! అల్లదె మంటిలో నవలోకింపుము నీవు ప్రేమించిన నీవు కామిం
చిన నీవు తలంచిన నీ లంత యగు బకావలీ దర్శనము గాఁగలదు.

సదా.—(వీక్షించి ఆశ్చర్యముతో) ఓహో! బకావలీ!

చ. రెపరెపలాడు ముంగురులు ♦ రేఁగి మొగంబున, వెన్కకేశముల్
తపతపలాడఁ, బయ్యెద యె ♦ దస్ తివుటివ్వఁగ, నాఁడు జల్లవ
ద్రబడముఖంబుకు గుచ్చెపులు ♦ పాలవ లింపు ధ్వనింప మించు ఓ
తనుని తళ్కుతళ్కుమని ♦ వైదలి! యాఁడున నీదులాడెనో

అత్యంతలేమలు వియుత్పరమూన గురుపట్టున సీయట్టులనే యుందురు. (మాయా మోహినితో) మోహినీ! నీతోం గూటము నాకు మహోపకారమే. ఎంతమారమో యిన్ని దినములలో అగునో కాదో యను సందేహ మక్కఱలేకయే నెఱుగమే యనా యాసముగా నానవజస్రైత యను బంగారు సంపన్నవైనది. (కొంచెము వంక చూచి) అంతయుగాదు బంగారీ! ఏమే మాటాడవు?

మాయా—రాజా! నాయూవతి నేఁడు దియేమి మాటాడు నలదు. ఎక్కువ నియమ మౌగుడు మాటాడించుచు. ఒసీ! మహిలా! వెలుఁగుచున్న కొలికంబు నెడుఁ దినా పైకి విసరిపైచి బంగారుని భస్మాకృతిని గా నొనరించుడు.

మహి—మంచిది (వెడలి వెలుఁగుచున్న కొలికంబుతోఁ బ్రవేశించి) స్వామీ! యిదిగో కొనివచ్చితిని. కొమ్ము. (అని యిచ్చును)

మాయా—మంచిది. (అని దీసికొని సకల నూప్రము) బంగారీ! నామంత్రప్రభావమున నీకొలిమిచే నీశరీరము దహింపఁజేసెదను. అయిదునిమిషంబులు గడువిచ్చితిని. నీకేమైనను చెప్పుకొనవలెంచిన నీప్రియునికిఁ జెప్పుకొనుము.

కృ. బ—(భూమ్యాకసముల మధ్య నిలచి) ఓ దేవా! బంగారుప్రభూ!

క. తెలియక మోహిని మహిమ • జేసర! నన్ను వరించితివో, మా
కలిగిరి నన్ను మంత్రమహి • మాతికయంబున నాగ్నికి వైచినన్
ఫలమదియేమి? నేత్రబలికి • బాలునుండిన నిష్ఠగాక ముం
గలనెప్పుడైన నాకియ్య సు • గంగగా మూగలు నొందనోను గా

కావున నోమహాత్మా! నాస్నేహమే మాకు కలయు నెడల, నామోహినీపతిని బతిమాలుఁడు. ప్రార్థింపుఁడు. అర్థింపుఁడు.

మహి—రాజా! అయినదా? యిగుగుపాటు.

మాయా—ప్రియా! యిప్పుడు గ్రహింపుము. నేనావించినది యుపకారమో యపకారమో!

కృ. బ—(నంతట వరింపఁబంచి) మహాత్మా! మాటాడవేమి?

వేంకటరమణ వృత్తము.

భగవర! మొగవిని నుం • చని దశకేశుఁడి నే
వనమదయా—కరుణను నా—చరసతిని
వరగుణ కొనను నభా • విరవిర స్మాటకై
అనవరమా—గోయక స—త్వరమున నే

మా. మా.— ఏమయ్య తమకుఁ జేయా ♦ ప్రభుప్రవరుండు నవే
తెలుపుమ కో—రిక సముతో— తెలుప నిక్క

మహి.— గరువపు పలుకులె యా ♦ తిరుగమునం దెలుపుగ
జరుగునె యా—తరుణిపయిన్—మరులొందిపక్

పదా —(మిన్నువంకఁ జూచుచుండును)

మాయా.—ఏమె బకావలీ! నీవియ్యుండుము. నిను నాలుగుదినములనుండి చూచుచున్నాను. నీవిట్టి సౌఖ్యముకు త్యజించి యరణ్యమున కొచ్చిన పని కాదు. సహజ్యము కాదు. నీటు కాదు. పోగనుకాదు. పత్నికాదు. హాసముకాదు. మాటాడదేమి? పలుకదేమి? ఈశ్వరుని నీపైకి విసరమనియెదవా? లేక వర్ష్జించ మనియెదవా? (అని బెదిరించును)

కృ. బ—అయ్యయ్యో! దేవా! యిదేమిపాతకము! యిదేమి ప్రారబ్ధము! సీలు తప్పి వచ్చినప్పుడా తమ జెట్టుసరి. మహాత్మా!

చ. నిజముగ నాపయిన్ దమకు ♦ నెమ్మిగను కల్గినపక్షమందు నా
గజరిపు మధ్యనిన్ గొసరి ♦ కావుము నన్నటు గావకున్నచో
నిజముగ మన్మరీరము ♦ విప్పుచు కన్పడజేసి మిమ్ములన్
గావిడిచేసి లోఁగొనుము ♦ కానెప నాగతి కష్టకేరముగా.

పదా —(స్వగతముగ) ఓహో! యీమాటలాడినది నాకిచ్చినమాట దప్పినది కాదు కదా? ఇప్పటిలో నింతయు మన కన్నివిధముల బాటించి మే శంకింపక నాపుంటి సేత్ర వదించిన తీరున మోసము రాఁగలదు. మలినమును మలినముచేతనే శుద్ధిపఱుప వలెనను సామెతగా నీమాయలాడిని మాయచేతనే వంచింపవలెను. అందుచే నా హృదయం బెంత కల్పనజేయున్నను నీహృదయము నా మనగిజ గావను ఒలిమాలక తీరదు. (ప్రకాశముగా) మోహినీసఖీ! నేనంత బింకమును జూపకున్న నీసామర్థ్యము నా కెట్లు తెలియును? అది యటుండనిమ్ము. బకావలిని విమోచింపకమున్న నాకోర్కె స్వని రుంతో శృంగారపు ముద్ద, జగన్మోహనావతార విగ్రహమని భ్రమ జెంది రాజ్యలక్ష్మిని లక్ష్యపెట్టక నందరిని దిగనాడి యేకాకినై యీకానకముఁ జేరితిని. కాని యింతవఱకు నే నదృష్టవంతుఁడనే, భగవంతుఁడు నాయెడల ప్రసన్నుఁడై కష్టమునే సముద్రమును దాఁటింప దలంపులో నీవనే యొక దేవతను ప్రత్యక్షముచేసెను. అందువలననే ముందు బాధనొందవలసిన యగత్యము లేకుండగనే బకావలీ సందర్శనముఁ గావించితిని. దానితో నాకు కలయిక తీరినది. ఎందులకని ప్రశ్నింపవేమి? దాని యనాకారము నే శృంగారము నాగర్భముగ జొచ్చి వికారముగనుగూర్చి యొకవింత పుట్టించి దానిపై నీరసముగ జేయుచున్నదే. (విసుగుగా) చాలు బకావలీ వద్దు. గకావలీ వద్దు.

అది నిజంగా యీసమయములో నూతనపరచినది. నీ శక్తి సామర్థ్యము సుందరముల కతి పరికివమ్యుము.

ఉ. గాంధర్వకళాకుంగు సోలం ♦ కాచినపాటలు విన్నమించి యీ
ధారుణిలోను, సాన్యమున ♦ తోడని నీకొరకెంతో చేర్చెదన్
ఈవిరి బ్రహ్మణులు ♦ తెల్సెకపోదు కంఠాంతర వీణ శ్రుం
గారము తేటంగ నర ♦ కాకల విద్యలచిల్లు కోయుదున్.

కావున దానిని ప్రాణముతో విడిచిపెట్టను. (అని బదిమాలును)

మాయా—(తప్పించుకొని) అయ్యో! యీ పలుకులేమి? యింతమాత్రమునకే తబ్బిబ్బుపడి యుక్తా యుక్త వివేకవతిని నన్ను వదలుదువనుకొంటివా?

సదా—సఖీ! నేనెంతటివాడనైనను నీవు జిక్కునవాడనే, దానినే విడిచిపెట్టుదునుకుంటిని.

మహి—రాజా! బహువిధప్రేమలేనట్లు మాట్లాడెదవేటికి? మరల దానిని విడిచింపుమని ప్రార్థించెద వేదుకు!

సదా—ఆయ్యో! స్త్రీమూర్తి మహోన్నతవని కాదా? చెలీ! మోహినీ! జగన్మోహినీ! ధుతావైకమోహినీ! త్రిభువనమోహినీ! నీపై నాకు నిశ్చయముగా వలపు లేదని యెట్లు వచింపగలను?

ఉ. హాహాస మొప్పగా సురస ♦ సంగర రంగమునన్ సురాసురల్
వ్యూహముపన్ని పోరుటకు ♦ సుద్యతితో నడి నిల్చియుండిన స
న్నాహమెఱింగి విష్ణువది ♦ వట్టులకై వలపొందు నట్లుగా
మోహిని వేషమూనెను ♦ పోడిమి నిదగు వేమనున్నగా.

కావున మోహినీ యను పేరు నీకు సార్థకము. ఆనాడు విష్ణువుయొక్క మోహినీరూపమును వీక్షించి సురాసురలు ధన్యులైరి. ఈనాడు నీజగన్మోహనాకారమును గాంచి నేను కృతార్థుడనైతిని. ఇంక నొక్క సంగతికలదు.

చ. అమృతముం గ్రోలి మోహిని కు ♦ భాంగి కృపా మహిమంబువల్ల నా
యమరులు మృత్యుదేవతను ♦ హాయిగ గెల్చి యమర్త్యులైనటుల్
యమృతముం గ్రోలి మోహిని కు ♦ లాంగన కౌగిలి సంచరించి నే
క్రమముగ కామదేవత ప్ర ♦ కామముం గెల్చి యశామినయ్యెదన్

కావున మహావిష్ణువు సురల కమృతమిచ్చి ప్రసన్నుడైన విధమున నీయధరామృతము నాకొసంగ ప్రసన్నురాలవగుము.

మహీ—అమ్మా! మోహినీ! ఇంక ప్రసన్నురాలవై మా యెడ దయుంచ తగిన యేమి సేవించుని గారవింపుము. అతఁడు తన తెల్పనియు నొకానొక లోంకుబాటుననే వచ్చినవాఁడు.

మాయా—ఎంత ప్రయోగి నకలవిద్య నాంత్రిక మంత్ర ప్రయోగించిన లోంకు బాటునకు రాకేమి చేయుదును. అతఁడు వచ్చునా? అతనిని బట్టిన కిశోరనమౌకాంతా వచ్చునా?

సదా—చెలీ! నిశ్చయమే. ఏమంటివా?

ఉ. మంత్రమహాత్మ్యశక్తిఁ బ్ర • మంబుగ భూతము లబ్బునన్నవా
స్వంత్ర ప్రవీణతం గుణ • కామరూపముల్, విలాసమౌ నడల్
యంత్రపు బొమ్మ సోయగము • దాల్చు గుమారుము లోంది రూన్న నీ
యంత్రి మహాప్రభావముల • కల్వడ టబ్బమె మర్త్యులంగనా!

మహీ—సఖీ! యూతఁడు నీయాటకుఁ దగిన యోటు మద్దె...

మాయా—రాజా! నీవెంతో మహారసికుండవని యెంచితిని. అందినకఖయుండ దున్న పాదములను ట్టునాఁడవని గొంటుంగనైతిని. వహ్వా!

వేంకటరమణ వృత్తము.

సరసరి తెలిసెను చాల్ • సరసపు గాటిక షా
మంచితి వే—అరగుట వే—పరుగిడ వే

సదా— సరసిజముఖి విను నీ • సరసమెఱుంగక నే
విరసమునకా—అరకుటనకా—తలఁచితిముకా

మాయా— సరస యిప్పుడయినా • సరస మెఱింగితి వే
అంటిని వే—మరగాదు వే—తెంగిది వే

సదా— తరుణిరో బగింబడి గా • మగసరి చెప్పగ నేల్
మతియొక నే—గెలవోక నే—మతికలదే.

మాయా—మూర్ఖాటికి నను నమ్మరా?

సదా—చెలీ! యమ్మాగవదేమి? వేయుమూర్ఖులకు నమ్మితిని.

మాయా—చేతిలో కేయుక నీకుఁడు (అని తనహస్తమును చాచును)

సదా—చేతిలో తెయిగాదు కాళ్లపై తెలుకనీయమన్నను వేసెదను. అయుమ్మాటికిని నమ్మితిని. (అని చేతిలోఁ జెయి వైచును)

మాయా—బకాళీని విడువవచ్చునా.

సదా—విడుచుటయేకాదు. నా కంటబడకుండా గాలింపవలెను.

మాయా—మహీశా! యీకోతిని శాఖల పాలు సేయుము.

మహీ—మంచిది. (అని కోతితో నిష్క్రమించును)

మాయా—బకావలీ! దయార్ద్రహృదయునై విడిచిపెట్టితి. ఇంక నీవింక భూకాంతుని భ్రాంతి నిశ్శంకగా త్యజించి నీ యింటికి వెడలుము.

(అని మంత్రించును)

కృం బ—దేవా! సెలవు. అక్కా! మోహినీ! నమస్కారము. సెలవు.

(మాయమైపోవును)

సదా—(ఆశ్చర్యము నభినయించి) చెలీ! బకావలి యేమైనది?

మాయా—ఏలాగున వచ్చినదో ఆలాగునే పోయినది. నా ప్రభావము మీకు తెలిసినదా? రండు శయనాగారమునకు వెడలుదము.

సదా—(స్వగతమున) ఇప్పుడెట్లు తప్పించుకొనుట.

(అంతట తెరలో)

అమ్మా! మాయామోహినీ! మీతండ్రిగారు తక్షణమే నిలుచున్నటుల రావలసినదని సెలవిచ్చినారు. కావున జాగుసేయక రావలెనని ప్రార్థించుచున్నాము.

మాయా—దేవా! మంచి శృంగార భూయిష్టమగు నీయంకములోనే యాటంకము కలుగవా ష్ట పిల్లలకు దగువలె నున్నయది.

సదా—(స్వగతమున) భగవంతుఁడు మనయెడల కరుణాళుండు కావుననే యీయవాంతరమును కల్పించినవాఁడు. (ప్రకాశముగా) చెలీ! యిప్పుడే వెళ్ళితీర వలెనా యేమి?

మాయా—ఆర్యపుత్రా! అతనియెడల విగ్నత్యభావము జూపుటవలన పడదు అతఁడు నాకంటె వేయింతలు మంత్రతంత్రము తెలిసినవాఁడు. కోపించిన నన్ను భస్మరాశిగా చేయఁగలఁడు.

సదా—(కపటదుఃఖముతో) అయ్యో! సర్వము నీవే యని తలంచియున్న నన్ను విడనాడి వెడలుటకు నీకు మనసెట్లొప్పుచున్నదియో నాకు తెలియకున్నది.

మాయా—ప్రియా! ఏమిచేయఁగలను. జనకునియాజ్ఞ నుల్లంఘించుట శ్రేయము కాదుకదా! రెండవది యాతఁడలిగిన మనకు ముప్పు తప్పక వాటిల్లిన దనుకొందు. అందుచే వెడలక తీరదు. పది నిముసంబులలో వచ్చెదను. సెలవిమ్ము.

సదా—అట్లు పదియు నిశ్చయమే., కొందర యెందరు బ్రతికారు.. అందులో నాహార విహారముల కొరకే బ్రతికారు. ఏమంటివా?

క. కొందర యాహారంబని, యొందరు నా పోషణముల ◆ యుభయార్థముగా
కొందర విహార మాగతి, యొందరు నాపోవ నైన ◆ వేయముగుముకొ

కావున భవజ్జనకుని యాజ్ఞ చెల్లించి యిచటున్నటుగా రావలెను.

మాయా—మీ కేమియు భయము లేదు. అప్పపాటులోఁ జరుగ వచ్చెదను. సెలవు. (అని నిష్క్రమించును)

సదా—అమ్మయ్యా! యిప్పటికి గండము గడచినది. ముందు దీనిని వంచించి యీకావుననుండి వెడలిపోవుట యెట్లు? ఇది మాయలమారిగంప. దీనితో స్నేహ మంగీకరింపకున్న దీని మంత్రతంత్రములు మనకు నేర్పదు. అటుల గాకున్న దీనిని వంచించుట చాలా దుష్కరము. (తలపంకించుచు నాకసమువంక గొంతసేపు చూచి నిలిచి) బళే! బహు చమత్కారమైన యుక్తి తోచినది. అదివచ్చు సమయంబున నా యూహ వెల్లడించెద. (అని యిటునటుఁ జూచి) ఆ! అదిగో వచ్చుచున్నయది. మిగుల చమత్కారముగా నిప్పుడుకఁగా దానిని వంచించుట. (మోహిని వచ్చుదెస కాక రెండవవైపునకు జూచి) చీ! పరుగిడెద వేలా? ఆగు మాగుము. నా మోహిని రాలేదులే. పోకు పోకు. మోహినికంటె నీయందనురాగము కుదిరినది. రారమ్మ. (అని కంగారు నభినయించును)

[ ప్రవేశము మోహిని ]

మాయా—దేవా! ఏమిటుల కంగారు చెందుచుంటిరి. ఎవని పోవద్దనుచుంటిరి!

సదా—చీ! వచ్చితివా? మంచి సమయమున నేతెంచితివి. (ఆయాసము నభినయించి) అమ్మయ్యా! బ్రతికితిని. (అని కూర్చుండును)

మాయా—ప్రియా! ఎందుల కాయాసము కల్గినది?

సదా—చెలీ! (విచారముతో) నాకిక్కడ భయమగుచున్నయది. (కన్నీటిని గోటను చిందునట్లభినయించి) యిదేమిపాపము! యీస్థలమంతయు రాకాసియూకతో నిండియున్నదో లేక నామనస్సును పరీక్షించ నీవు పంపించిన రంపలాఁడియో నాకు తెలియదు. నీవటు లేఁగఁగానే నాయందొక యంచయాన యేతెంచి నిన్ను వచింప రాని దుర్భాషలాడి నాగడ్డము పట్టుకొని ముద్దుగొని యోయీ! యువకుఁడా!

ఉ. మోహినికంటె నాకు నెయి ◆ మోస్తరులైనటి మంత్రముల్ గల
గ్రాహకురాల నేను నిను ◆ కన్గవ యూనుకు దీయుచుంటలో
సాహసమొప్ప నెత్తుకొని ◆ చయ్యన నాకశమార్గమంటి యా
గేహము నందు డించెద ని ◆ కేమి యొనర్తువో చూతు మోహినిన్

అని నాకత్యద్భుతంబువాదు నాహస్తద్వయంబు జొన్ప లేవనెత్తుటకు యత్నించుతఱి నీరాక యాలాకాని గ్రహించినది కాఁబోలు. తటాలున పారిపోయినది. ఏమిచేయుదు? నావద్ద మంత్రసామగ్ర్యమా లేదు. తంత్రపాండిత్యమా యసలే లేదు యంత్రసాధనమా రాదుగదా.

మాయా—నాకంటె మంత్రవేత్తయైన నన్నుం గని బెదరెదవేల?

సదా—దానియూహ యిదిగో చెప్పెదను. నీతో రహస్యమేమిటికి? నీవు లేని సమయమున సునాయాసముగా గొనిపోవచ్చు నని తలంచియుండెను.

మాయా—(తల పంకించి) అవును. అట్టులుండిన నుండవచ్చును.

సదా—సఖీ! మోహినీ! ఇంక నీవు నను విడచి వెడలిన యెడల మణుల నీకు దక్కుట యబద్ధము. ఆమాయలాడి యెప్పుడో గ్రద్ద కోడిపిల్లను తన్నుకొని పోవు విధంబున నన్ను తన్నుకొనిపోవుటకై యెదురుచూచుకొని యున్నది. తరువాత నీచిత్తము.

కం. చేతులు కాలినపిమ్మట, నాతతముగ నాకులకు ప్ర ◆ యత్నించిన చా
డ్పాటిని దను గొని జనుట, ర్యాతను నా కైకడంగ ◆ యదిలాభమెకో

కావున ముందుగా నందులకు దగిన జాగ్రత యవస్థలో నుంచుట మంచిది. నాయందు నీకు నిక్కముగు ప్రేమయే యున్నపక్షమున నన్నెటుల గాముకొనెదవో గాముకొమ్ము. (అని దీనాలాపమును సూచించును)

మాయా—(నవ్వి) ప్రియా! ఎంతపిరికివాడవు?

సదా—కావుననే నీకు జిక్కితిని.

మాయా—ఓహో! అంత మితిమీరిన వ్యవహారమే వచ్చిన దానికి దగిన రక్షాబంధము నావద్ద కలదు

సదా—అట్టి రక్షాబంధమే యుండిన నీవును నేనును ధన్యులమే. కాని దానిని ప్రసాదింపకుండ నీవలిగిన నీకు నిచ్చే వారు వేరే.

మాయా—ఎంతమాట? నిన్నును మరియొక యువిదలాటి కొసంగి జీవింప గలనా? నామనసొప్పునా? నాకను లోర్చునా?

సదా—ఆమాటల చమత్కారమే కాని క్రియచమత్కారము లేదు.

(అని పెదమోము పెట్టును)

మాయా—ఓహో! నీవారకు కోపమువచ్చినదా యేమి? పెదమోము పెట్టితివి. నావద్ద "సులేమాను పైగంబరు ప్రసాది" గారిచే నొసంగబడిన "నక్షసులేమాని" యను తాయెతు కలదు. దాని ప్రభావము వినుండు. అదిదగ్గరయుండినచో:—

కం. చిల్లరిగ్రహబాధుండదు, కల్లరిదయ్యముల భయము ◆ కనుపింపదుగా
నెల్లెవల పట్టుబోతుల, యిల్లను వెతలన్నమాట ◆ పనుపడదసలే.

అది మీకొసంగెద. దానిని మీదండకు ధరింపుడు. ఇంక మీదండకే వేదడపుమాన కాని రాజాలదు. ఒక్కసంగతి మీరొనర్పవలె. నేను మీచెంత కథ దెంచినప్పుడా తాయెతును దూరముగా నుంచవలెను.

సదా—(విఱునవ్వుతో) ఓహో! యెంతమాట! రక్షించువారలనా భక్షించుట.

మాయా—అదిగో! ఆ వటావృక్షముయొక్క తోటలో "నక్షసులేమాని" తాయెత్తుకలదు. దానిని గ్రహించి దండమ ధరింపుడు. (అని మఱ్ఱిచెట్టును జూపును)

సదా—మంచిది చెలీ! (అని చెట్టుచెంతకు వెడలి తాయెతును దీసి) ఇదిగో నా "నక్షసులేమాని" తాయెతు, ఒకే నా వెఱపు మాన్పితివి. (కనులకద్దుకొని) యెందుకుం దాల్పవమ్మునా?

మాయా—దేవా! తొందర పడకలరు. దాని నొకసారి యవతలుంచి నాకొక కన్నెని ముద్దునొసంగుడు.

సదా—చెలీ! గుక్కటొన్నమాయేమి? మంచిది. నీకోరికప్రకారమే కావించెద.

( అని దూరముగా నుంచును )

మాయా—(సదానందుని హస్తమును బట్టుకొని) ప్రియా! నాయందు దయపూర్తిగా నుంచవలెనుసుమా? నాకు నీపై నెంతమమకారము లేకుండిన ప్రాణసమానమైన తాయెత్తు నొసంగగలను. వినుము;—

ఉ. మోహామెలర్ప నీపయి ని ♦ మోహ మమానుముగా మెలంగ వ్యా
మోహమునప్పుడే మెలుగ ♦ మోహిని తప్పక నాయుకంచ నే
స్నేహము నంది నేనుగ ♦ చెంతను నుంపక విమ్మటన్ ధగిం
చోహాట మొుదకన్ మరల ♦ నోటమి సేయుగ గ్రుఖుండగాన్

సదా—సఖీ! ఎంతయుచితమిది? అగాకానిగంపకు జంకి గాని కాకెంతుల కాదమేను.

(అంత మోహిని)

అహ్హా! మోహినీ! మీజనకుండు మీజాగునై కినుకవహించుచున్నవాడు. రండు.

మాయా—దేవా! ఆకడవలిగిన మన చెలిమికి భంగము రాగలదు. కావున త్వరితముగా బోయి తిరుగ వని నిముసంబులలో వచ్చెంచి మీతో సరస సల్లాపములచే బ్రొద్దుపుచ్చెద. నాకు సెలవిండు.

సదా—(విచారమును సూచించుచు) సఖీ! మంచిది. అతి త్వరలో మరి తిరుగ రగా నతి శీఘ్రముగా నేతెంచవలె. నాకెక్కుడ తోచదు.

మాయా—ఓహో! ఎంతసేపు. కనుమూసి తెఱచువంతలో మీవద్ద యుండెదను గాండు. ఇదే పోయివచ్చెద. సెలవు. (నిష్క్రమించును)

సదా—సరే నేను తలంచిన గతిగా నీభూతిపానకుం దగినట్లే చేసితిని. ఈ రక్షాబంధము దానికి అనుబంధమే. ఇది విప్పి యిందు యేమున్నది చూచెదను. (అని తాయెతును విప్ప నభినయించి) ఓహో! యిందులో బీజాక్షర సంబంధమగు దండకము కలదు. (మఱలపరికించి) యింకేమిలోలు? యింద నేకములైన మంత్రము లున్నవి. ఒకటి యెదుటవారి ప్రయోగము తాకకుండుట. రెండు దుఃఖములు రాకుండుట మూఁడిటునైపుణము బోవలె నన్న బోవదనగును. నాలుగు తిరుగ మనము కూడా యితరులపైఁ బ్రయోగములు ప్రయోగింప వచ్చునట. కంఠోక్తిగా నీమంత్ర ములన్నియు పఠించెద. (అని చదువుట నభినయించి) ఇంక కంఠోపాఠమైనది. మరల నెప్పటివలెనంగున దండకు ధరించెద. (అని ధరించి మౌనముగాఁ గూర్చుండును)

[ ప్రవేశము మాయామోహిని ]

మాయా—(దూరముగనుండి) దేవా! మాటాడక యేమిటి జపించుచుంటిరి.

సదా—(లేచిచూచి) ఏమున్నది? తాయెత్తునందలి బీజాక్షర సాంజ్ఞను పఠించుచుంటిని.

మాయా—ఆ తాయెత్తును దూరముగా నుంచెదరా?

సదా—ఎందులకు?

మాయా—మీ చెంతను గూర్చుండుటకు. మీతో ముచ్చటించుటకు. మిమ్ముల నాలింగన మొనర్చుటకు.

సదా—(కోపముతో) ఏమేమి? మాయలమారిగంపా! నీవెవతెవు? నాతో ముచ్చటించి నన్నాలింగన మొనర్చుకొనుటకు. (తలపరికించి) హూం జాగ్రత! ఇదివఱకు సదానందుఁడు గాఁ డితండు. నీ కాక్రందమును గూర్చువాఁడని యెఱుంగుము. అట్లే:-

ఉ. ఎక్కులకేమి? నీవునను • నేఁడి యొసర్చిన మాయకింక నా
యొత్తుననంచె కాదు నిలు • వెల్లను బంగరుపూఁతఁ బూఁచినా
యొత్తును దూరమందుననె • నెత్తుగడన్ వరియాను మించి దాఁ
గెత్తులు సాగిరావు, పెద • వెత్తిన నెత్తురు చేయినత్తటిన్

(అని హస్తవిత్తి చూపును)

మాయా—దేవా! నన్నేగతాళి చేయుచుంటిరా?

సదా—నిన్నేగతాళి చేయుటకు నామనువవా యేమి?

మాయా—అయ్యో! యిదేమిపాపము! నేనెవతెను?

సదా—నీవా? మాయలాడివి.

మాయా—ప్రియా! మాయలాఁడి కర్థము టక్కులాడి యని కలదు. కాబట్టి—

శా. టక్కులు టెక్కులున్ మతియు ♦ ధాకయు వీకయు మర్చిరి గుండె పై
వెక్కుటయట్టి నీదుకడఁ ♦ గప్పడఁజేయక నున్న, వేని పో
ప్రక్కను జూపు, దట్టు కన ♦ పగ్గిగ నాకు మనంబు నొప్పునే
యొక్కడయొప్ప, నాతనికి ♦ నొప్పని యొప్పిన మీకు నొప్పునే

సదా—నా కెందుల కొప్పగు. నీగళమునకు నే సూత్రమును గట్టితినా? నీవు గంగలో దిగినను నాకు నిమిత్తము లేదు. ఇదే నే పోయెద. (అని నడచును)

మాయా—(అడ్డుగా నిలచి) మీరలు సూత్రము గట్టక పోయినను మాయుఁడు మనల కిద్దఱకు వలపనే సూత్రముచే గట్టిపెట్టియున్నవాఁడు.

సదా—నీ వా సూత్రము నిప్పుడే త్రెంచుకొమ్ము. నే దూరముగా నుండుదును. నీవు గట్టిగా మాటాడిన నాక్రందన మిదవర్చెదను.

మాయా—సాము నేర్పిన గురునిపై దన సామును బ్రయోగించినటుల నా యంత్ర సామర్థ్యముచే నన్నే బాధింపఁదలఁచితివిగా (కోపముతో) సరే. కాచుకొమ్ము. ఇదే నారికేళీఫలము (అని యొక కొబ్బరికాయను జూపి) దీని మంత్రించి నేలపైఁ గొట్టి వేనవేలు కొండచిలువలను జనింపఁజేసెద. వాటిని హరింపఁజేయువేని నీవు నన్ను జయించినవాఁడ వేయగుదువు. లేకున్న నీపని యీనాగజాలనే మున్నయొనదియనుకొమ్ము.
(అని కొబ్బరికాయను చేతితోఁ బైకెత్తిపట్టి)

దండకము. ఓ కాళి! భద్రకాళి! కాత్యాయనీ! గౌరి! దాక్షాయణీ! శర్వరి! శంకరీ! శాంభవీ! పార్వతీ! అంబికా! చండికా! దుర్గ! నిత్యంబు నీపాదముల్ నేను సత్యాత్మనై గొల్తునే నీదయాదృష్టి నాకష్టమాలించి యీదుష్టునింగూల్చ నీ త్రిపుష్టునింగాల్చ నీ నారికేళీఫలంబందునందుండి వేవేలు, గోనాసముల్ మేకొవంగానతిమ్మా ప్రియంబార మాయమ్మ నీకేనమ్మ యీధాత్రిపైఁ గొట్టెదిక్కాని నిక్కే నమస్తే నమస్తే నమః. (అని భూమిపైఁ గొట్టగా నే వేనవేలు కొండచిలువ లుద్భవించి సదానందుని చుట్టు నిలచి యాడును)

సదా—ఓసీ! మాయలమారి! మందులమారి! యీ వేలకొలంది యుద్భవించిన కొండచిలువలు నన్నేమి చేయఁగలవు? అల్లంత దూరమున నుండవలసినదే కాని నాచెంత కావంతయైనను రాఁజాలవు. ఒక్క త్రుటిలో వీటిని గిటడగించెద చూడుము నా మంత్ర మహామహిమయంబు. (నేలనుండి కొద్దిగా బూడిదనెత్తి పైకిఁ జూపును)

దండకము. భూతేశ! యీశా! మహేశా! గిరీశా! శివా! ఓం పినాకీ! కపర్దీ! మహాదేవ! రీం రాం విరూపాక్ష! మృత్యుంజయా! హ్రీం హరా! భర్గ! దుర్గాప్రియా! హ్రాం భవా! భీమ! గంగాధరా! సర్వ! జాం జాం మృడా! రుద్ర!

భద్రముగా స్వామి రాజించి యున్నంతవరకు నన్ను జన్మాంతరములోదించి యీయవన్నింటికార్ప
ణిక నా చేత గాఢమైన నీపన్నగశాయి నీధర్మమునం జేసి భస్మీకృతం బొప్పగాఁ జేయవే
భగవంతా నమస్తే నమస్తే నమః.

(అని బూడ్దెజల్లగా నవియున్నయూను మండిపోవును)

మా.గా.—ఆహా! జీవా! యెంతపనిచేసితివి? నాప్రేమ చేతనే నాకన్ను పొడచి
నట్లు నామంత్రతాయెత్తుకల్లనే నన్ను మోసగించితివా? (స్వగతము) ఈతని
భయముచే లొంగదీయలేము. గాపున ప్రార్థనచే లోగొనుటకు యత్నించెద.
(ప్రకాశముగా)

కష్టం. దయిగ దయను నేలుమా

పదా— దయ యునుదని లేదుగా

మాయా— ప్రియుఁడ యిదియె న్యాయమా

పదా— ప్రియుఁ డెవఁడిట నీకు పో.

(వడుచుటకు ప్రారంభించును)

మాయా— న్రజే. తరుణి ధర్మవంత జేవే
మగుడ నేలుకొనఁగ రారా
నగా— మగువ యిట్టులనకు ఛీ ఛీ
మొగము చూడఁదగదు పోపో

(అని వెడలిపోవును)

మాయా—హా, ఆ, ఆ. సదానందా! ఆనందా! అమితానందా! సర్వము నీవే
యని స్వర్గము మోక్షము నీవేయని నాపలెందియున్న మందగామినిని విడనాడి పోవుట
దొరతన పెన్నిధానమును కాలను దన్నుకొనిపోవుటయే. అటులొనరించుట ముందు
కార్యమునకు జయము కాదు. రావేమి? కౌఁగిలీయవేమి? రక్షింపవేమి? హా దిక్కు
ల్వాయు. ఇదే నీకై ప్రాణము త్యజించుచుంటిని. స్త్రీహత్యా పాపము కట్టికొనుదువు
గాక. (అని క్రిందఁబడిపోవును)

ప్రవేశము—మహిళ

మహి—ఛీ! యేల నేలబడి యేడ్చెదవు? చెయిఁగొట్టి చేతికిచ్చితివి. లేకున్న
వాఁడేమిటి నిన్నతిక్రమించి పోవుట యేమి? సింగము ముందా కురంగము యొక్క
పరాక్రమము? ఏల నీవా రతువాని కొసంగవలె?

కం. రక్షాబంధన మది విను, సాక్షాద్దైవమయి వాని ♦ సాకెను నీకున్
రక్షయి రక్షయొనర్చె మృగ, గాక్షి! పట్టంగ వాని ♦ గనుకింత మిగుల్

చేరెమ్మా. ఈసంగతిని మిగుల మంత్రవేత్తయును కట్టుబోతువిద్యయందు దసమాన పాండిత్యమును గల భద్రుండను కెఱిగింతును. (అని లేచిపోవ) ఏల విచారించెదవు?

ఉ. మధురపదార్థమిచ్చి బహు ♦ మానముగా ధనరాశి నిచ్చి వే
విధముల లాలించినను ♦ ప్రేమ జనించునె? పోషించినన్
విధిగదిలేని ప్రేమకట ♦ నీటను కాకుల గోరిపింగి వా
రిధిగల నీటిబుగ్గలను హా ♦ రించక నిల్చునె మందగామినీ!

పదపద యీకపటనాటకరంగముయొక్క కథనంతయును మీతండ్రిగారికి విన్నవింతము. (నిష్క్రమింతురు)

తెరవాలును

---

## చతుర్థరంగము

కేపాలుని యాశ్రమము.

(కేపాలుండొక వేదికపైఁ గూర్చొనియుండ విచారించుచు మాయామోహిని మహిళతోఁ బ్రవేశించును)

కేపా—(మోమును దిలకించి) అమ్మా! మోహిని! యిదేమిపాపము? ఎన్నఁడు నీతీరుగా నిను గాంచియుండలేను

ఉ. కలకలలాడుచున్ నగు మొ ♦ గంబున గర్వపుదీప్తి మాఁగురా
వెలవెలఁబోయి పీకు వడి ♦ విన్నదనంబును బొంది యూలుకే
జలజల బాష్పబిందువులు ♦ చక్షులనుండి కపోలపాళిపై
బలబలఁగార నేడ్చెదవు ♦ వచ్చిన యావదఁనూర్చి పల్కుమా

చెలిమికత్తియలు బలంకరించుటలేదా? చనికత్తియలు వ్యతిరిక్తముగా సంచరించిరా? కారణ మతిరయంబుగా వచింపుము.

మహి—మేము మీకును మీమాఁటునకు నన్యధా సంచరించిన బ్రతుకెక్కడిది?

కేపా—ఎందులకీ విచారము? దొంగిలిన పెన్నిధానమును బోగొట్టికొనిన భాతి, చేతికెక్కనియట్టి వస్తువును చేఁజేత విడిచిపెట్టిన తెఱంగున, ఎద్దియో పెద్ద బంగారవు కొండను వదల విడిచినగతిగా నంతగా వెక్కివెక్కి యేడువనేల?

మోహి—తండ్రీ! నా చేఁజేతల పోఁగొట్టుకొనిన వస్తువు నీవు వచించినవాటి కంటెను మిగుల ఘనమైనది.

మహి — దేవా! ఆమాట యథార్థమే.

జేపా — నాకేమియు నర్థముగుటలేదు.

మహి — అర్థమున కేమున్నది వినుండు.

ఉ. సుందరుఁ డంతగాను కదు ♦ మాపరి బాగరి పాసు కాఁడు, మా
సుందరి రూపుసంపదల ♦ శోభను వన్నెఁటి ముద్దియా సదా
నంద ధరామరేశ్వరుఁడు ♦ నమ్మిక నెమ్మి నియ్యనర్చ మాయచేఁ
బొందుగ మంత్రతాయితను ♦ ద్రుచ్చిలి తెచ్చెఁ బాలిపోయెగా

జేపా — (తొందరగా) "వతును లేమాని" యను తాయెత్తునే యపహరించెగా.

మహి — అది కావుననే విచారము.

జేపా — (విచారముతో) అయ్యాగారూ! కొంపముంచితివే. వాఁడు నీ కెక్కడ సంభవించెను. అది వానికేల నొసంగితివి?

మత్త. ఎత్తులెన్నొ నొనర్చి ప్రాణము ♦ కెత్తుకొంటిని మించు తా
యెత్తు తెచ్చి యొసంగి తెందన ♦ నీవు మత్కులజాతి సం
పత్తి రాశివి నన్ను గాంచిన ♦ మాతవంచు నిడినాడ నా
యెత్తు ద్రవ్యము నిచ్చినన్ మరి ♦ యిత్తునే పెఱవారికిన్

మాయా — జనకా! ఏమి చేయను. వ్యామోహపిశాచము నాశిరమున నిల్చి ప్రపంచపు వ్యక్తత లేకుండగాఁ జేసినది. తండ్రీ! సిగ్గువిడచి వచించుచుంటిని వినుము.

సీ. ఆనందుఁడు సుమి బ్ర ♦ హ్మానంద మిదునను, మయి కామదేవత ♦ మతిని నిలిచె
ఆనందుఁడే పర ♦ మానంద మయమను, గతి మారదేవత ♦ కనులుకప్పె
ఆనందుఁడే హృద ♦ యానందమూర్తను, నెతిస్మరదేవత ♦ నురులుకొల్పె
ఆనందుఁడే త్రిది ♦ వానంద సముఁడను, పతి మోహదేవత ♦ యరుస మెదపె
తే. గీ. సచ్చిదానంద మానంద ♦ సగుణగుణుఁడు
తన్మయానంద మానంద ♦ తపుఁడు ఘనుఁడు
త్రిభువ నానంద మానందు ♦ డభిజనుఁడని
యూసదానందుపై వల ♦ పంకురించె

అక్కటన నాప్రాణరక్షణమే వాని ప్రాణరక్షణముగా నెంచి, యాతఁడే కోటి కిరీటమనుకొని, యాతఁడే లేకున్న యీలోకమే లేదనుకొని, ఆతఁడే నేను నేనే యాతఁడిగా భావించి యా తాయెత్తు నాకృత్రిమ ప్రేమనికొసంగ వలసివచ్చెను.

మహి — మహాత్మా! జేపాలా! మీకు దెలియని సంగతు లేమున్నవి?

ఉ. మానుగ మారదేవరతను ♦ మస్తరుచెంది యశోధనంబు, స
న్మానధనంబు ప్రాణధన ♦ మాదిధనంబు లొసంగి దానుతై

యూనివ ప్రేమచే బురుషు ♦ లుగ్రులు లోఁడొరులం జరింప నీ
బోణికొసంగి తాయెతవ ♦ పొందగ వ్రజము నొందు కీర్తిరిన్

జేపా—ఒడలెఱుంగని నిపము ముప్పు తెచ్చునని యెఱుంగవలె.

మాయా—తండ్రీ! సదానందుఁడే నాశాశ్వతధనమని యెంచి జ్ఞానధనశూన్యనై ప్రాణధనమైన తద్బంధన మొసంగితిని. చేతనుండి జారినదానికి నిందించిన ఫలమేమి!

మహీ—మంత్రమూర్తీ! ప్రేమ యెంతపనిచేసినను చేయఁగలదు.

జేపా—ముందుకర్తవ్యమేమి!

మహీ—ఎట్లులైనను వానిని బంధీకృతునిగా నొనరింపుటయే.

జేపా—(తేవి కోపముతో) బంధీకృతునిగాఁ గాదు.

శా. తరుణీ! ముందుగఁ జెల్మిజేసి యతని ♦ త్యాగశక్తితో నున్నటుల్
వరమైత్రిం దగఁగొల్పతాయెతు నహో ♦ వంచించి గొన్నట్టి యా
దురితాత్ముండు దురాచారినిఁ గలుపనిన్ ♦ దుర్మార్గునింబట్టి నా
కరవాలంబున కిత్తు భుక్తిగను వే ♦ గనొప్పయి నేఁడాత్మజా!

ఇఁక నీవతి సంతోషముగా నుండుము. (అని వెడలఁబోవును)

మాయ—(అడ్డగాజని నాతని నాపి) తండ్రీ! అంతమాటనవలదు. పుండు కలచోట రక్షవేసిన కుసుపుమానినగతి;—

కవిరాజవిరాజితము.

అతఁడు బకావలి ♦ యందున మిక్కిలి ♦ యర్మిలికల్గి ♦ చటాలున నా
జతవిడనాడగ ♦ సత్పును మోసము ♦ సహ్యతచే విడి సాగగ లే
దితని బకావలి ♦ నట్టిఘనంచిన ♦ నాతఁడు జచ్చిన ♦ యట్టులె నా
జతగతియై పరి ♦ చారకుఁడై పరి ♦ చర్యలొనర్చు ప ♦ శంవదుఁడై
కావున దానింజంపి వానింబట్టి తెచ్చుటకు యత్నించుము.

జేపా—అమ్మా! నాకుండుకున్న కోపాగ్నిచే వానిని బరిమార్తునంటివే కాని దాని కెప్పుడయితే యంగరక్ష నొసంగితివో వాఁడప్పుడే యజేయుఁడని యెంచుము. దాని ప్రభావము వినుము. ఆయంగరేఖనకు "నక్షసురమానన" యని యసలుపేరు. అనగా సమస్తదేవతలచేత మన్నింపఁదగినదని యర్థము. దానిని క్రమముగా "నక్షసురమానిని" యనుమంటిమి. శాస్త్రేయుఁడ నగు నీను;—

కం. కక్షగ తపమొనరించఁగ, చోక్షమునకు మెచ్చి "న్యక్ష ♦ సురమానన" ప్ర
త్యక్షంబయి కాళియొసఁగె, రక్షయి పరమంత్రబాధ ♦ రానియదంద్దుకన్

అని వచించె. ఎవరైతే మిమ్మును మోసగించి యారక్షనుగొనిపోవుదురో వారి

వలన ఏమా హాపాటము కలుగుననికూడా కాశి వచించి యున్నది. ఇప్పుడామాట జ్ఞప్తికి వచ్చి నాయుల్లము ఝల్లని భయార్తిం జెందుచున్నయది. (అని కూర్చుండును)

మోహి—(స్వగతమున) ఈతఁడిప్పుడు పిటికిమందుగొని యున్నవాఁడు చులుకు పాలు పుట్టించి యీ బకావలిని మట్టుపఱచి యామిట్టుపడు రేనిని బట్టుకొని వమ్ము బాగున గావింపవలె (ప్రకాశముగా) తంత్రీ! సిగ్గువిడిచి వచింపుచుంటిని. జయాపజయములు దైవాధీనములు. నీవే గెలిచెదవో యీనరపాలుఁడే గెలుపొందునో తెలియదు కదా? నీప్రాణముపోవుట తెలియదు కాని ముందుగా నాప్రాణముపోవుట నిశ్చయము. ఏమంటివా?

ఉ. తాఁగతి భీతిఁ జెంది పిత ♦ యేగతయుండిన మన్మథాగ్నిలో
నీఁగద రాకుమారుపయి ♦ హెచ్చిన యిచ్ఛను సంతమీఁద నీ
వేఁగదు నాపయింగల మ ♦ మేకముచే నెట్లైన నిర్వ్యధన్
బాఁగుగ మృత్యుదేవతను ♦ బాల్పును టేకఁడ నిశ్చయంబుగాన్

కావున మనలోటులేక యత్నించిన దానిపై దైవయత్నముకూడా లభించిన యీనరపాలుఁడు దొరకిన మనమిర్వురము ధన్యులమే. అంతియె కాని ముందుగా చను మందిన ఫలమేమి?

మహి—(స్వగతమున) మోహిని నిర్భాగ్యమాటయుగా జమ్ముతెగవేసి తంత్రి యెదుట వచించి యీతని నొకింత భూతలనాథునిబట్టు పురిగొల్పినది. ఇఁక సేపూర్తిగాఁ బుటకొల్పెద (ప్రకాశముగా) ఓమంత్రసార్వభౌమా! నాయూఁతున కెన్నియో మంత్ర తంత్ర యంత్రములను నేర్పి వలసినంత ధనమిచ్చితి నీకి కేమిలోటని యెంచుమంటివి కాబోలు? ఒక్కసంగతి వినుము.

ఉ. సారెలుచీరలున్ నగలు ♦ చాలినరొక్కము లిచ్చియుండి పెన్
గూరిమితోడ నాత్మజను ♦ గొప్పగఁజూచిన లాభమేమి? ని
స్సార మదంతయున్ జెలికి ♦ సఖ్యునిగూరిచి చేయకున్న సం
సారిగ, సిగ్గుపాట్లు, సగ ♦ చాట్లగబాట్లను బొందదే మహీ.

(మాయామోహినితో) సఖీ! మాతండ్రిగా రిప్పుడే కారణమునవో భీతాంతులై యున్నవారు వారివల్ల నింక ప్రయోజనములేదు. నీయదృష్ట మెటులున్నదో యటుల జరుగును రమ్మా వెడలుదము.

మాయా—మంచి లెస్సగావచించితివి. రా వెడలుదము. (అని పోఁబోవుదు)

శేషా—(అడ్డుగాఁజని) అమ్మా! ఆగుమాగుము.

ఉ. బాలకమించవద్దు జను ◆ పాలుఁడు రేపటిసంజెవచ్చెడో
గోల భరింపఁజాలఁడుగ ◆ గూఁతునకుం దగుభర్త గూర్చుటం
దాలము వచ్చెనేని గెలు ◆ పందగ లేవని యెంచి భీతికే
మూలనొ డాఁగినాఁడ విఁడె ◆ పోటు నుడుల్ పడి కొంతమాత్రముల్

కావున నేనిదే వెడలుచుంటిని. ఇంటివద్ద బహుభద్రము. (అని నిష్క్రమించును)

మాయా—మహిళా! మన మనుకొన్న ప్రకారము కుమారులను బన్ని తండ్రిని గోనందుని కొనివచ్చుటకు బంపితిమి. ఇఁకవాఁడు తప్పక జిక్కినవాఁడె

మహి—అయినచో నీకుఁ దక్కినవాఁడె నీకౌఁగిటఁ జిక్కినవాఁడె. నీబాహులతలం దుక్కినవాఁడె నీమదికెక్కినవాఁడె. నీయౌవన జ్యోత్స్నలో స్రుక్కిన వాఁడె. రమ్ము, నివాసమునకు వెడలుదము.

మాయా—మంచిది. చిక్కనిమ్ము. అపైన యోచింతము. (నిష్క్రమింతురు)

తెరవాలును

---

మువ్వజ్రి

నవరసము లొల్కఁ గ్రుక్కగా ద్రావనెంచిన మాతాలూకు మువ్వజ్రి (ఊర్వశీ శాప విమోచనము) ని జదువుము.

వేంకట రమణ అండ్ కో,
కొమరిపాలెం,
గోదావరిజిల్లా,

శ్రీరస్తు

# బంగన్ బకావలి

అను

# భువనమోహిని

## తృతీయాంకము

### ప్రథమరంగము—నాగపుర ప్రాంతము

మోహినీ యుద్యానవనము.

[ప్రవేశము సదానందదేవుఁడు కాలినడకను]

సదా—(ఆనందముతో) ఆహా! యీశ్వరవిలాసము పరమాద్భుతము కదా? నేను వినోదవల్లి మాటలను పాటించి బకావలినిమిత్తమై వనంబుల దిరుగుటయేమిటి? మధ్యను మాయామోహిని యను కట్టుబోతు మిత్రారి కట్టడిచేయుటయేమిటి? అంతయు నొక విచిత్రమైన స్వప్నావస్థగా నున్నయది ఆహా! భగవానుఁడా నీచైదములు మహాద్భుతములు. నీవిలాసము లతి విచిత్రములు. నీసంకల్పము లమోఘములు కదా! అటులఁ గాకున్న:—

శా. అంతామిథ్యయటంచు చెలంగి నరు ల ♦ త్యాశా విమోహాత్ములై
కాంతా కాంచనమందు భ్రాంతి విడలే ♦ కన్ దేహ ముల్లీలగా
నంతంబొందుట కొప్పుకొందురుగ, ని ♦ త్యంబైన మోక్షాఖ్య మా
వంతైనన్ దలపెట్టరేమి చన, దే ♦ వా భక్తచింతామణీ!

అందుల కుదాహరణ మెవ్వరినో సూచింపనేల? నేనేయైయున్నాఁడను ఏమన?

మ. అవనీరాజ్యము కల్గియుండుటకు, నెం ♦ తైనన్ ధనం బుండఁగా
జవరా లంటివ లోకసుందరి యగున్ ♦ సాధ్వీగుణారత్నమా
యిటి యీతీరున గల్గియుండి తగునే ♦ యీకావలోఁ జొచ్చుటల్
భవదీయాద్భుత వింత కల్పనగు దే ♦ వా భక్తచింతామణీ!

(తలపంకించి) మహాత్మా! దేవాదిదేవా! నిన్నునమ్మి చెడినవార లీ భువనత్రయం బున నెవ్వరును లేరు. కానిమ్ము భవనంబున నున్నవాని వనంబునకు: బెద్దగాని. నా

గలవానికి నొయ్యారిని జేయఁగాఁ జూపితివి. ఇది యెందులకో? అదియును నొకందులకే మంచిది. (అని యిటునటుఁజూచి) ఏమీ? యీయుద్యానవనసౌభాగ్యము?

సీ. వివిధరంగులతోఁట ♦ వికసించుపుష్పముల్, కత్తిరానులగతి ♦ ప్రబలుచుండె
వింతవింతలగడ్డి ♦ వేరకాల్ తోలకాదు, టిదితివానులవేసి ♦ పటులనుండె
మొలకచాళుల మధ్య ♦ వలనీటి కాల్వలు, కొండచిల్వలు పాఱు ♦ కొప్పుగుండె
తెరువరుల్ నడకకు ♦ సరియగు రస్తాలు, పలుపులు పఱచిన ♦ పగిదినుండె
తే. గీ. యంత్రములు నీటి నెగఁజిమ్ము ♦ టన్నిచోట్లఁ
గాంచఁగల యంపివల్లిన ♦ గతిగ దవరె
విరులకాంతిని చెడకుండ ♦ వృద్ధిపఱచి
మంచివాసన పోకుండ ♦ మనుచుచుండె

ఆహా! యీ నీటిబిందువులు నాపైఁబడుటచేతను నీవిరుల సువాసన నాఘ్రాణించుటచేతను, చల్లని పిల్లగాలి శరీరమునకు తాఁకుటచేతను, కొంతశ్రమ తగ్గినది. అల్లదే పిల్ల నీటికాలువప్రక్క పచ్చికపట్టున చెట్లగుంపులోఁ గూరుచుండి యీ వన వైచిత్ర్యమును జూచుచు కొంత విశ్రాంతిని జెందెదముగాక. (అని నాలుగడుగులు వైచి కూర్చుండి) భళిరా! యీ యాకసమంతయు మబ్బుక్రమ్మి కనుల కొకవిధమగు నాటకరంగ సీమగా గనపట్టు చున్నయది అహో! యందమరలేని యీవనమును వనధిలోఁ బోల్పవచ్చును. ఎట్లన?

సీ. అలఘు పచ్చికచేత ♦ వలరారెడి నేల, నిర్మలసలిలంబు ♦ నెరిగదనరె
గాలివీచినయప్డు ♦ వాలి పైకినిలేచు, శాఖలెన్న తరంగ ♦ సరణి దవరె
విరియబూసినచెట్లు ♦ వరి, యటునటునుంట, నోడల తెరచాప ♦ లోజదనరె
వలికి క్రిందికి పైకి ♦ చెలరేఁగుపుష్పముల్, మిలుదన్న కెగురు ప ♦ క్షులుగదనరె
తే. గీ. అచ్చటచ్చట విరిగుంపు ♦ లలరుచుంట
నురుఁగ తెట్టులగతి తోఁచె ♦ నరిదిగాను
వంచు దరిలేని యీవన ♦ మద్భుతముగ
వనధివ లెతోఁచు మాచెడి ♦ వారికకట

(మింటిదెస విలోకించి) బళే! అప్పుడె చంద్రోదయమైనది. నీలమేఘచ్ఛాయతోఁగూడిన యాకసమం దాచంద్రుఁడు మధ్యమధ్య మేఘముల తెఱపిని గన్పడుటయు మరలఁ గప్పఁబడుటయు విలోకింపగాఁ గ్రొత్తగా గాపురమునకేతెంచిన పడుచుతన భర్తనుజూచు నభిలాషతోఁ గిటికీలోనుండి తొంగిచూచుపగిదిగాఁ గనుపట్టు

చుండెను. ఈ చల్లగాలికి ప్రాణము లేచివచ్చినట్లు లుండెను కాఁబోలు జంతుసంతానము తమ తమ సంతోషమును వెల్లడించుచుండెననుటకు—

కరిబృంహితవృత్తము.

కోకొకొకొకని నిర్చి కోమలను ♦ కూఁత కేరలెడు కోడెలల్
పీకఁగొని పురివిప్పి నటనము ♦ వింతసలిపెను కేకులున్
నోఁకలును మొహలెత్తి నకనక ♦ దూఁకు నడరెడి జింకలున్
సోక కొలిమెపొమాడె మాకిని ♦ చోద్యమయి కనుపట్టెగా

కాని యిప్పుడు నాపక్కిని నా చక్కనిబొమ్మ, యా లెమ్మల కొమ్మయగు బకావలియే యున్నపక్షమున నీవనము వైకుంఠముగాను, నీచల్లగాలి యమృతోపమానముగాను నుండకుండునా? యెప్పటికో నాకాభాగ్యము లభించుట.

[అంతట ఓంకారధ్వనులతో స్త్రీలతో మోయఁబడు పల్లకి ప్రవేశించును]

సదా—(విలోకించి) అహా! యిదియేమివింత?

తే. గీ. వందలకొలంది సౌందర్య ♦ వతులు స్త్రీలు
నడుమ జల్తారు పటకాల ♦ నానిరొలుచ
యుంచుటు లాంకోళికంబు నో ♦ హో యటంచు
మోయు చిన్నంగ కలనందు ♦ పొలఁతియగును

(కొంచె మిటునటు వంగిచూచి) ఆహా! దర్శనమైనది.

తే. గీ. ప్రళయ కాలంబునందలి ♦ భానుపగిది
మించి వెలుఁగొందు శిరముపై ♦ మంచి ముత్తి
యముల మకుటంబు తొలకాడ ♦ హస్తమందు
ఖడ్గమునుదాల్చి కూర్చున్న ♦ కలికిమిన్న
గవ పదారేండ్లు వయసుగా ♦ గానుపించె

వినోదవల్లి వచించినరీతిగా నీస్త్రీల ముస్తీబు నెంచ బకావలీ దాసీజనంబుల గతిగా నుండిరి. అందుచే నందున్న సుందరయువతి బకావలీయై యుండదుకదా? ఆహా! నాకంత భాగ్యమా? అదికాదు మున్ను మిన్నుపై బకావలినిచూపి మోసగించిన మాయా మోహిని కాదుకదా? ఇంకను నాపై బాలిక దుష్టజాలక నిట్టివేషముతో నరుదెంచు చున్నయది కాఁబోలు. నేను మంత్రపఠన మొనర్చుచు బహు జాగ్రత్తగా గూర్చుండెదను. నన్నేమిచేయఁగలదో చూచెదనుగాక. (అని నిశ్చలముగా గూర్చుండును)

(ఓంకారధ్వనులతో పల్లకి యాతని కెదురుగా దింపఁబడును)

1 చెలి—ఆశ్చర్య మాశ్చర్యము.

మత్త. అయ్యయో! యిదియేమి? వృక్షము ♦ లందుఁ జంద్రుఁడుపుట్టెగా
2 చెలి—(చూచు టభినయించి)
అయ్యదేమిటి? చెట్లలో రవి ♦ హస్తమింపఁగఁ జొచ్చెగా
3 చెలి—(చూచి తలపంకించి చిటికలువైచుచు)
అయ్యరే! యుదయించె శాఖల ♦ నందుచక్కనిచుక్కపో
4 చెలి—(కొంచెము నిదానించి దరికేగి)
అయ్యొ! మానవులందు భూషణ ♦ మంచు నామది నెంతునే

కమాచిరాగము—రూపకతాళము

1 చెలి—కనులుచల్లన బఱచుకొన—గల్గెనెంచితి మేనియుఁన్
2 చెలి—కనులుపండువగాను గాంతము—కడకు చేరటు హాయిగా
3 చెలి—అవును మనమటు చేసికేనియు—అవనిపై మనజన్మమిం
4 చెలి—కవుకఁదే యది సార్థకంబగు—అబ్జలోచన! తప్పకన్
(పల్లకిలోనుండియె)

మోహి—చెలియలార! అదేమి మీలో—చెలఁగి పలుకుచునుంటి రే
తెలియఁబల్కక రాద టె యది—యిలనేమిచిత్రమొ వేగమే

1 చెలి—అమ్మ! మనమెప్పుడును వచ్చుచు పోవుచుండెడి మార్గమేకఁదా? యిన్న డిట్టి వింత కనియుండలేదు.
2 చెలి—ఇక్కడొక దివ్యతేజము ప్రకాశించుచున్నయది.
3 చెలి—ఆ దివ్యతేజ మొక బాలసింగ మాకారముగా నున్నయది.
4 చెలి—అమ్మా! మేమేమి వచించినను నతిశయోక్తిగా నుండును.

1 చెలి—సీ. ముఖకళలకబ్జారి ♦ సఖుమైకళలువాసె
కరమంటఫలమిదు ♦ కల్పకలత
2 చెలి— వెండిపీటనుగూడ ♦ వెక్కిరించెదునొసల్
వెనదవక్షము లక్ష్మి ♦ వీడుపట్టు
3 చెలి— మంచిముత్యపుచిప్ప ♦ లంచెంచనొకనల్
చూపు లాకసమంటు ♦ తూపులగమి
4 చెలి— దంత కాంతికిముత్య ♦ తతినీరు విడచుగా
వాక్య మమృతతుల్య ♦ పదవియగును

1 చెలి— తే. గీ. నాసికాగ్ర రహిత నివాస ♦ తానమతఁడు
2 చెలి— తరుణులకును నమస్కార ♦ తానకంబు
3 చెలి— అందగాఁ డిందివానుతుఁ ♦ డను కొఁ గాంచ
4 చెలి— మతని, గాంచెద మతని ప్ర ♦ త్యక్షముగను

1 చెలి—అమ్మా! యీతని యఱచేతియందలి సాముద్రికపుగీర లింతుల పాలిట మన్మథబంధనములా యీతఁడని దైవలిఖితమైన ప్రత్యక్ష ప్రమాణ పత్రముంకులవలె నున్నయవి.

2 చెలి—ఈతని కాటుకకన్నుల ప్రభావ మీతఁడు చిత్తినీజాతి పురుషుండని తెల్పుచున్నయది.

3 చెలి—ఈతని కనుబొమ్మలు విరహులను బాధించునిమిత్తము మారుఁడు ఒంచిన విల్లా యను తెఱంగున నున్నయవి.

4 చెలి—నిశ్చయము. అతని ఱెప్పల యందలి వెండ్రుకలు మారుఁడు విరహుల నేయుటకొఱకు తొడిగిన యమ్ములా యను పగిదిగా నొప్పినవి.

మోహి—ఏమేమీ! నెచ్చెలులారా! ఈ స్వప్నవార్తలయందును నెంచ దామనంబు చంచలత్వము బొందుచున్నయది ఏదీ? నన్ను గూడా నేత్రానందముగా వీక్షింపనిండు. మీర లడ్డగింపకుఁడు. (అందరు తప్పుకొనఁగా పల్లకినుండియే మోహిని సదానందుని జూచి స్వగతముగ) అయ్యారే! యేమీ యీయద్భుతము! వేదాంతినై పరిణయ తిరస్కారము గావించిన నాయట్టి మించుబోణికే హృదయము చంచలత్వము నొంద నీమందయానల గతి యేమి?

తే. గీ. రాత్రి ఉదయించు కోక ♦ రాకమారు
గాంచఁ బరలెండ నుదయించె ♦ కంచితముగ
మదనమోహన విగ్రహ ♦ మతఁడె యగుట
ఎంతగుణరాలినైన న ♦ ల్వంతమించు

కుండుటయే కాదు. ఇప్పుడు నాయవస్థ యెంచఁగా

తే. గీ. అతని సౌందర్యమనెడి సూ ♦ దంటురాయి
యినుమునైనయగు నాహృది ♦ నిట్టిలాగ
మారుఁడను పిశాచము మూర్ధ ♦ మందునిలచి
పడుమఁ జేతలఁ జేయింప ♦ నొడఁబుడెంచె

నేటితో నావ్రతము హతమైనది. పురుషుల మోము వీక్షింపరాదనియును, వారలతి కఠినహృదయు లనియును, మాజనకునితో వాదించి వివాహము మానుకొంటిని.

ఇప్పుడా పంతము సార్థకముగా నెరవేర్చిన దనియే చెప్పవలెను. (పరిహాసముగా) చెలులారా! మనమా బాటసారికడ కేగి వృత్తాంత మరయుదము రండు.

(సవారినుండి దిగి క్రింద నిలువబడుదురు)

1—2—3—4—చెలులు—సంగడి.

(అందరు సదానందుని సమీపింతురు)

సదా—(స్వగతము) ఈ స్త్రీపిశాచములు మనచెంతకు వచ్చుచున్నయవి కానిమ్ము వీరల సంగతి కనుగొందము.

1 చెలి—ఆర్యపుత్రా! మీరిప్పుడిట వీక్షింపఁగా దామెవ్వరినో వెదకుతలంపుతో వనము శిరోమణిగాని యున్న వెన్నెల వెలుఁగున తపించుచున్నయది. కనికరించి నాల్గుదు చిందుటకు సంసిద్ధమైయున్న పద్మముల నవలోకింప వాటి క్రింద నున్నరేమో నగపంక్తులు బలఁగిపోయినట్లు ముందున్న నా వంకనే యున్నట్లు పొడచూపుచున్నయవి. మహాత్మా! కనుఁడు పలుమారు తమ వృత్తాంత మంతయు తెలుపవలెను వీనులకు విందొనరింపఁ గోరెదము.

2 చెలి—మహాప్రభో! మీనేత్ర మధుమాధు లని చిగురుటాకుల కెనయయి ప్రకాశించుచు రాగముఁ గల తమ కోపమును తెల్పుచున్నయవి. తామివ్వని ప్రవేశింప కేల? తమరు తో డెవ్వరు?

సదా—(చిఱునవ్వుతో) నాతో మీరు పరిహాసము చేసెదరా యేమి? నీసన వినవలె మీకెందులకు? మీ గాదులకే యుటువంటి పిశాచముల వలె భ్రమయుచుంటిరి. పతిపాలకులు లేరా?

మోహి—అయ్యా! మీకింత తొందరయేల? తగినవారైనచోఁ బరిహాస మొనర్చినను తప్పులేదు. గృహస్థధర్మాచార మర్యాద ననుసరించి మీరిట నడుగవలసి వచ్చినది. ఇంతకును పనికిమాలిన మోహపిశాచము వచ్చి పట్టుకొని బాధించుటచే మీతోఁ బ్రసంగింపక తప్పినది కాదు.

సదా—నాకవసర సంభాషణము పనికిరాదు.

3 చెలి—అయ్యా! మాటాడినంతనే లాభమ్ము రాదలెనా?

4 చెలి—మీమాటలంత విలువగలవా యేమి?

మోహి—ఆర్యపుత్రా! మాటలవల్లనే మూటలు సంపాదింపవలెనన్న వ్యవహారదివ్యత్వపు నెఱుఁగలేకపోతిరా?

సదా—ఎందులకు? బంగారరాశ్శేయున్నది యౌవరాజును. వలసినంత ధనము కలదు. ఎందులకు మాటలు? ఎందులకా యన్యాయమా న్యాయవాదివృత్తి.

1 చెలి—దేవా! మా చెలి యగు మోహిని సర్వసద్గుణాలకు ముఖ్యప్రదేశమైన నాగపుర ప్రభుని కూఁతురు. కావున మీయిరువుర జోడు బాగుగా కుదిరినది.

సదా—ఆహా! అలాగునా? నాప్రక్కను మీ చెలి కూర్చుండెనకఁదా యుజ్జీ సరిపోయినది లేనిది తెలియుట.

2 చెలి—అమ్మా! చూచితివా? అమ్మహానుభావుని చమత్కార ప్రసంగము.

మోహి—ఆయన కంత మక్కువ నాపై నతి సూక్ష్మముగా జనించినచో నేల నేనాయన ప్రక్కను గూర్చుండఁ గూడదు. అటులనే కానిచ్చెద.

(అని సదానందుని ప్రక్కను గూర్చుండును)

3 చెలి—ఆర్యా! పాంథవరా! మీకతెంతకయినను ప్రముఖులే. లేకున్న మా చెలి పూర్వపు పరిచయురాలువలె, రక్తసంబంధ బాంధవ్యమగు మేనయత్త కూతురువలె, నెంచి మీ చెంత నేలఁ గూర్చుండును?

కం. ఎక్కడ గుట్టము లేదుగ, నొక్కడవే సాయమెవ్వ ♦ రుండక యే య
మ్మక్కా! కుటీరమునుండియు, గ్రక్కున సౌధంబులోని ♦ కలఁగ నెదవహా!

4 చెలి—చెలీ! మోహినీ! ఈపథికుని నెంచఁగా:—

చ. ఇతఁడొక భూతవైద్యుఁడని ♦ ఎంతయు నెన్నగ వచ్చు లేనిచోఁ
బటురతగా మిముః జగిచె ♦ చక్కగ వల్వను గాంచనప్పిలో
కతులిత సుందరాంగుఁడు మ ♦ హాద్భుత వస్త్రపు సుందరంబు, నా
గ్రతనుఁడి బుట్టించెట్టు దన ♦ రాణియునే గమీని జూపి మిమ్ములక్

సదా—నన్ను మీరలు బుట్టించెదరనుకున్న మిమ్ములను నే పెట్టినంతఫలము.

మోహి—మీరికవగలో భంగపడియుంటిరా యేమి?

సదా—ఓహో!!

మోహి—ఎవరివల్లను?

సదా—నీయట్టిదియే. నీకంటె "మాయ" యను రెండక్షరము లానామమందు కలవు.

మోహి—అమ్మయ్యో! మాయామోహిని యను కట్టుబోతుదానిచేతనా?

1 చెలి—ఓహో! అదియా! అధియముచేతనే కాఁబోలు మమ్ములను గూడ పిశాచముల క్రింద పోల్చితిరి.

2 చెలి—అది మహామంత్రవేత్త. మీరెటుల తప్పించుకొని యేతెంచితిరో తెలియదు.

3 చెలి—దానిబారినుండి బయటఁబడుట దైవకృప పునర్జన్మ మెత్తుటయే!

4 చెలి—దానిని జయించుట ముజ్జగములు జయించుటయే.

సదా—అంతికంటె పేరుంటిల మంత్రసామర్థ్యము నాచెంతకలదు. అందులకు సాక్షి యిదిగో నాదండమునఁ గట్టఁబడిన "వశీనుశేమాని" యను రక్షాబంధమే.
(అని చూపును)

మోహి—అరక్షణమునే దానికి దెబ్బవేసి తప్పించుకొని వచ్చితిరా!

1 చెలి—మహాత్మా! అదియు మా మృగాక్షియెడల వినియోగింపకుఁడు.

2 చెలి—మహాశయా! తమపేరేమి?

సదా—"సదానందస్వామి" అని యందురు.

3 చెలి—రూపమునకుఁ దగినపేరే.

మోహి—మీజన్మస్థానము?

సదా—కాశ్మీరము లేక కలకట్టు "కల" యనగా లావణ్యము "కట్టు" యనఁ గుంపు. అనఁగా లావణ్యరాశి యని భావము. అందమనే ముద్దతో మాపట్టణము నిర్మింపఁబడి యున్నది.

4 చెలి—మీపట్టణమే కాదు మిమ్ములను గూడ భగవానుఁడటులనే నిర్మించి యుండెనోపు.

మోహి—మహాభాగా! మీరలు వంగదేశస్థులమని చెప్పియుంటిరి. సిరిచేతనా తులఁదూఁగుచుంటిరి. మీరలు వివాహవిహీనులని కూడా మీ యజ్ఞోపవీతములే తెల్పుచున్నయవి. సౌందర్యమునకా నిధి. అట్టివారలెందులకై సహాయము లేక నీకర్కశశిలా వృతంబగు కాంతారమున కేతెంచితిరి? మీకు కావలసిన దికేమి యున్నది?

సదా—అబ్బా! చంపితివే. యీప్రశ్నకేమి సమాధానము చెప్పను. వయసకు తృప్తి యనుపది లేకపోవుటచేఁ గలిగిన యరణ్యవాసమని యెంచుము.

తే. గీ. పొలఁతి! ఆయాళ్ళమొందంగఁ ♦ బుట్టినాఁడ
లేను! నాయదృష్టము తల ♦ క్రిందుగయ్యె
వాఁలుగంటి! నామది బాధ ♦ పడఁగఁజొచ్చె
కనుక వేఁటక ప్రస్తావ ♦ మునకు గడఁగు

అది యటుండనిమ్ము.

ఉ. ఎందున నుంటినో తెలియ ♦ దే, పదిమందిలో నున్న నీజగం
బందున నాకు సౌఖ్యమిడు ♦ వారలు లేరొక రాత్రికైన నే

ముందు? నొకండగాను, వెను ♦ వంటినొ రోఁచు నుండె బాధయుఁ గా
గుండును రెండువవ్వుడల ♦ ముందఁ జెప్పఁడు నొప్పులాడిరో!

1 చెలి—మహానుభావా! మీదుఃఖమును బాపను సుఖముగా మార్పగలరు! మామోహినివద్ద నొక దివ్యౌషధము కలదు. దాని నీ రేయి తామె మమ్ముగా స్వీకరింపుఁడు. మీకే తెలియఁగలదు.

2 చెలి—దేవా! తామ స్వీకరించిన పదమున నాగ్రహమే కాదు నన్నటున్నంతో కలుపను సౌఖ్యమునొందగలరు.

మోహి—మహాత్మా! ఆమాట నిశ్చయమే.

ఉ. ఇంతిను రెండెమంజులు శ్రీ ♦ మొందక రాఁగల వారలేని మా
కొంకిని యింతగంగఁగొని ♦ తీవిగ నీరెయి హాయినొంచి, గా
టంకము లేక రేపె జన ♦ నా యతిథుల్ తమ కాతిథేయమే
వంకనునైన నీయఁదగు ♦ బాధ్యత మాది స్థలంబు మాగదా

సదా—మోహినీ! "ఆతిథేయమే వంకనునైన నీయఁదగు బాధ్యతమాది" యని నీ వాక్యమున కర్థమేదియో తెలియకున్నయది? వివరింపుము.

మోహి—దేవా! వంకశబ్దమునకు నర్థలంక? వినుండు.

ఉ. వంకలు కేమి నేను తమ ♦ ప్రాతిక కృతి యునంపురాల, నా
వంకనుబట్టి వింద్రాసఁగ ♦ పమ్మిన, నీవుమొన్న మారి, యా
వంకను నాతిథేయమిది ♦ నమ్మిన మిమ్మతిథుల్ తెంచి, యే
వంకను నేమియొప్పఁగొన ♦ నమ్మి దినస్థలులు ప్రొష్టులఁ గాపేక్ష

3 చెలి—ఆర్యా! మాచెలి పాడిన పద్యముయొక్క తుదిచరణము భావము గ్రహించినచో రసికులైనవారలు విధిగా వశ్యులు కావలసినదే.

సదా—సఖీ! నే నడిగినది యొక వంక కే యర్థ మందుల కెన్నివంకలు కల్పించితివి. సరే దానికేమి? స్థలాధికారులు మీరలేనా? నేను మాత్రము కానా?

మోహి—మా యాతిథ్యమునకుఁ దామంగీకరించి లోఁబడితిరేని స్థలాధికారులే యగుటఁ గాక మాపై నధికారులు కూడ కాఁగలరు.

సదా—శుభమస్తు. కానిమ్ము. పడింబడిగా నీయట్టి యోగ్యురాలు విందువకుఁ బిలువ కలుగని పొడలిపోవుట సరసత్వమా కాదు. ముందు వెడలఁబోవు కార్యమా కాదు. మీ మనసేల నొప్పింపవలె. నొప్పించిన మనసును తిరుగ సరిచేయుట పగిలిన సీసా అతుకుపెట్టినటే. కాని చేయూతనొసంగిన గాని నడువఁజాలను.

మోహి—అందులకు సందేహమేమి? (అని లేచి సదానందుని హస్తమును పట్టుకొని లేవనెత్తును)

1—2—3—4—వేళలు—మోహన చక్రముని దాంపత్య యుక్తముగా నడిపినది. గంట మ్రోగుచుగా వెళ్ళుదురు. (అని నిశిగీతి స్త్రీలు కూడా లేచెదరు)

(యవనిక జారును)

---

## ద్వితీయ రంగము

[ప్రవేశము. మోహినీ మోరామునందలి నివాసమందిరము యొక్క ముందు హాలు. రత్నకంబళముపై నెదురెదురుగా సదానంద మోహినిలు కూర్చుందురు]

మోహి—మహాత్మా! ఇదియే నే నెల్లప్పుడు నివసించు మందిరము.

సదా—చెలీ! యీమందిర మొక పుష్పవాటికకు మధ్య నిర్మింపబడి యుండుటచే గములకా యానందము శరీరమునకా విరుల సంబంధమగు సువాసన గాలిగుబులంటచే హాయి హాయి, మనసునకా ప్రాణములేచి వచ్చినట్లుండును.

[ఒక చెలికత్తె వెండిపళ్ళెరములో గొన్ని భక్ష్యముల నుంచుకొని వెండి కూజాలో సారాయిని గొనివచ్చి ముంగల నుంచును]

మోహి—దేవా! తామీ ఫలహార మారగించి యీసారాయిని ద్రావిన మీ కాయాసము తగ్గుటయు నాకలితీరి మనోల్లాసము గలుగుటయు సంభవించును. కావున దయయుంచి స్వీకరింప వేడెదను.

సదా—సఖీ! నన్ను బలవంతపెట్టకుము? ఎందులకంటివా? నే నే తెంచిన కార్యమొకటి. జరుగుచున్న పని యొకటి. అందుచే నామనం బతి దుఃఖాబ్ధియందు మునింగియున్నయది. దుఃఖాన్వితున కిది యన్నియును రుచింపవుగదా? దేనిపైనను దృష్టి నిల్వదుగదా?

మోహి—నిశ్చయమే. కాని యట్టి దుఃఖ మనుభవించుటకు నైనను తగినంత దేహ దార్ఢ్యముండవలదా? అందులకు నైనా స్వీకరింప వేడెదను. (విచారముతో) మహానుభావా! సురావందవృత్తములు. శుభ్రపోషణ మీ—రెలమిగొనవ కీ

ఫలహారము నీ—యుల పిడినట్లో

పరిత్యాగముగా—భగవదీప్సిత
ప భూమిని యం—చరిపెట్టుకొనుట

(అని బతిమాలును)

సదా—ఎంతమాట! యెంతమాట!

ఉ. ఓసుకుమారి! రాజాధు ◆ సేయుచున్న వన్నగిరి ద్రి యుణ్ణతో
నీపరసందుజేర్చ యుక్తి ◆ చేయుచు పల్కి గారవించి, అ
యోగమునే నా మంచి గల ◆ హాస మి సంగెగ సద్దనంగ, స
హ్యాసినిగా రాగ జేసి ◆ యెంతో యెంతొ నివాళిచేసే చెలీ!

(అని పుష్పమాలిక హారము గంధి నారాయిని (గ్రావి)

చెలీ! నిను నే సంతోషపరచిన యట్లు నీవు కూడా యామినీవ ఫలహార
మొసగించి నన్ను సంతోషపెట్టుము. (అని యొసగును)

మోహి—పతిగారూ కూడాను గొప్ప మహాప్రసాదము. స్వామీ! నాకంత
కంటె కావలసినది యేమున్నది?

చం. శ్రీయుతుడు భుజింపగా విడిచి ◆ ప్రేమ నెరాగినయా మతిమయా
ప్రియము మహాప్రసాదమని ◆ ప్రేయసి యిచ్చి సుమంగళమన్ననే యే
వయిగు సాక్ష్య యులు మతి ◆ సంగినుగా, నిపు లోకమంగు, ప్ర
త్యయము ప్రేలుకొట్టుగుట ◆ దయన నెక్కు పరం మిత్రమా!

(అని తీసుకొని భుజించుట నభినయించి) ఆ సుమ్మంగుడా! ప్రతిదినము
మామూలుగా భుజించెడి వంటకమేగాని యున్నను నీరోజున గమ యుచ్ఛిష్టమగుటచే
మిగుల రుచ్యముగా నాకొక్క గొప్ప వలగొట్టినది. (వేగముగ త్రిముతో) చెలీ! యీపక్షి
రమును కూడాను లోనికి గొనిపొమ్ము.

చెలి—మంచిది. (అని కూజా పక్షిములతో లోనికి నిష్క్రమించును)

సదా—చెలీ! నాపై నింత వ్యామోహమేల? నాతో చెలిమి నీకు వంతయే గాని
సంతసము కాదు. ఏమంటివా?

ఉ. చొప్పరనాట నా చెలిమి ◆ చొప్పుద దొప్పగ నొప్పలాడి యే
నిప్పుడు నిక్కడుంటి మరి ◆ యెక్కడ నుందునో రేపు, నాపయిన్
ముప్పిరిగొన్న మోహమున ◆ మానముప్రేము నాగుమున్న నీ
వప్పుడు ప్రాణముల్ విడుతు ◆ వక్కట నాకు యు వెంగపెట్టుకన్

నేను స్వార్థపరుగా నీకీసంగతిని జెప్పుచుంటినికాని వేరుకాదు. మోహపిశాచ
మమోఘ పిశాచమే. ఎంత వానినైనా భ్రాంతచిత్తుని పరవశునిగా నొనరించి వలవం
తలలో ముంచివైచును.

మోహి—మహాత్మా! బాగుగా జ్ఞప్తికి దెచ్చితిరి. తాము తమ రాజ్యమును, పూజ్యులగు జనని జనకులను త్యజించి యేవ్యాజమున నిల్లు బయలు వెడలితిరి?

సదా—అదియే చెప్పఁబోవుచుంటిని.

చ. కలదు బకావలీయనెడి ♦ కిసలయ కమ్మలు పూచుపూవు, నా
దిలిసుత కాంతికిన్ మెఱుఁగు ♦ దీనయె విద్యుతి దీపమోయనన్
బొలుపయి, రత్నభూషల వి ♦ భూషితమై యలరారు, టందుచే
వలయును రత్నసంయుత మ ♦ హర్మ్యపు బ్రాపుగ నిగ్రహంబులున్

దానియొక్క యుంగ స్థానము, పడల గుమగుమలు పలుకుల కలకలలు, నగవుల సొగసు, పాలుఁగాఁపుల మేలుగవను లాదిగా గల సంగతులు నిర్ణయించి నాకైన పిల్లలనిచే దానిచే విని దానితో స్వర్గారోహణము గ్రహించి బాసి దక్షిణమం దల కాంతార ప్రాంతములను శోధించుటకు వెడలితిని.

మోహి—మహాత్మా! అదానియేమైనది?

సదా—వినుడి వచింతును. కొంత దవ్వు కాంతారములోని కేగెంచుసరికి పిడుగులవంటి రెండు జింకలు నవరత్నములు పొదగబడిన గొలుసులతోడ, బంగారు మలామా చేయఁబడిన శరీరములతోను కట్టుబడినిలచినవి. వాటిని బట్టవలెనను దలంపుతో సూదాని యెంత నివారించిన వినక తెగించుచు వెంబడించి పోగా కొంతదూరము పోవుసరికి యవి మాయమై పోయెను. దానిచుట్టు నొక కాసారంబున సిరంఘుల ద్రాగుచుండ బకావలీస్వరూపమగు చిన్నదొకతె కనుపింప గుభాలున నామెను బట్టఁ దలంపున నందు మునింగితి.

మోహి—ఎంత సాహస మెంత సాహసము.

సదా—తరువాయి చిత్రమాకర్ణింపుము. అకోలందు నుండి యూరూమోహిని యను కట్టుబడియుండు దివ్యసుందరమును చేరితిని. అది నన్ను మోహించి నన్ను బట్టి బాధ లేమని చెప్పుడును క్రమము దానిపై వలపునాపి నా వలన "శంకను లేదని" యను తాయెత్తును గ్రహించి దాని ప్రభావమున దానిని వంచించి యూరిల కేతెంచితిని. ఇది నా కథా విధానము.

ఉ. వచ్చితి రాజ్యవైభవము ♦ భార్యను మిత్రులఁ బిడ్డఁ దండ్రినిన్
ద్రచ్చరపాసి మృత్యువగు ♦ కానకుఁ జొచ్చితి నెందుకోసమై
వచ్చితి? నట్టి కృత్యమని ♦ వార్యముగా ముగిసెంచెఁగ నిక నా
కెచ్చటనిల్వఁ బుద్ధి జని ♦ యింపదె? యింపన దేదిగుణా శౌరీ!

మోహి—(స్వగతమున) ఈమహానీయుని చారిత్రము విచారించఁగా నింతట చెల్మి కవకాశము కల్గఁబడదు. కానిమ్ము. (ప్రకాశముగ) దేవా! నాకొక్కగూడా

యొక్కింత దినములందులకు ప్రార్థన. నాతండ్రి రాణా జగదేకదేవుఁడు. మధ్యపరగణాల యందున:—

చ. అతఁడొక రాష్ట్రనాయకుఁడు నిజ ♦ బాహుళ బాహుబలంబుచేత జ్యం
భిత పితురార్జితంబు కన ♦ జేవెయురెట్టులు స్వార్జితంబు నా
ర్జితుఁడయి తీవ్ర గూధిపుల ♦ చేతను గప్పములొందుచుస్ మహో
యతులను నాదరించుచు గృ ♦ హస్థు విభుల్ సెఱవేర్చుచుండెఁగా

గృహస్థు విభులఁగా భాగ్యవంతుండై ధర్మార్థకామముల ననుభవము, వేద పాఠము, వైశ్వదేవ హోమము, అతిథిపూజ, భూతబలి యనెడి పంచ యజ్ఞాచరణుండై నిరంతరము సలుపుచుండెను.

సగా—చెలీ! చక్కగా జరుగు మహానీయులకు గృహస్థాశ్రమమువంటిది తక్కిన యాశ్రమములు కానేకావు.

మోహి—నిశ్చయమే అంటేది వ్యత్యయము జరిగినను వది యనాశ్రమమే మంచి దనుకొంచుమా. మజ్జనని నా పదునైదవయేట ధర్మలోకవాసి యైనది. అందుచేత మజ్జనకుండు మిగుల దుఃఖాక్రాంతుఁడై రాజ్యవిరాగుఁడై పూజ్యుఁడైన సచివుని భుజాభాగమున రాజ్యభారమును మోపి వానప్రస్థాశ్రమము స్వీకరించి యిచ్చటి కనతిదూరంబున గల యుద్యానవనమున వసించుచున్నవాఁడు. పుత్రికా ప్రేమానుబంధమును త్రెంచలేక యప్పుడప్పుడు నాపైన కరుణించి సన్నిధియందు బడ మనియును, వారిని పాలనమొనర్చిన కర్పించి హాయిగా భగవన్నామ చింతనామృతపానముచే సుఖించుచునుండుమని బోధించుచుండెడివాఁడు. కాని నేను మాతల్లి గతించిన విచారమున బ్రహ్మ వేదాంతమై నాయుంటవంబున నిట్లు విరక్తింగొంటిని.

శా. కాంతుండెవ్వఁడు కాంత యెవ్వరికి దుః ♦ ఖాన్వీతమా సంసృతిన్
సంగిన్పొందుమ నీవనాగమయి నే ♦ వశ్యాత్మనై పాప మే
సెంతెంతో నవరించి చచ్చుచును జ ♦ న్మింపంగ నేలా? గనం
గంతా మిథ్య యటంచు నెంచి మదిపి ♦ ప్రాజ్ఞత్ వడిన్ మోహితిన్
కానీ యిప్పుడా వేదాంత మేమైనదని ప్రశ్నింతువేమో?

ఉ. ఎంతని చెప్పెదింక పర ♦ మేశ్వరు సాక్షిగ నో సఖా! అయి
హ్యాంతము కాంతముగ్ దనరు ♦ చాయకు లాఁగుకొనెందు భంగి మ
త్స్వాంతము మోవిలాసము ప్ర ♦ భావము గాంచి కోవలిగ నెంచె వే
దాంతము నుగ్గునూచయి ది ♦ గంతము లంతరమందుఁ జొచ్చెగా
అందులకుఁ గారణ మేమంటివో?

ఉ. అంతములేని మోహమను ♦ నద్భుతమైన "పిశాచ" మెన్న యా
ధ్వాంతమునందు నిల్పి మిగు ♦ లంధములోనికి నీడ్చె జ్ఞానమా
ద్యంతము నున్నఁ జొట్టె సర ♦ సాంధములోనికి, దానిచేత నే
దాంత మయాంతరంగము స్వ ♦ రాంతమునంబుగ మారె మిత్రమా

దీనికిఁ గారకులు మీరలు. మీకు నే శరణార్థినైతిని. క్షత్రియులకు శరణార్థిని గాపాడుటవశ్యముకదా. మాత్రముగాని నిశితసాధుక పంక్తిచే నంతమునొందనున్న నా జీవములను గాపాడుట మీవంతయి యున్నయది. ఎటుల రక్షించెదరో మీయదియే భారము. ఉత్తమక్షత్రియాన్వయ మస్తకాళిని నగు నే నింతకంటె లజ్జ త్యజించి వచింపవలసిన దేమున్నది? (అని పాదములపైఁ బడును)

సదా—(స్వగతముగ) అహో! పరమేశ్వరా! యిదేమి? నే వచ్చినకార్య మొకటి దైవసంకల్ప మొకటి యగుచున్నది. మాయామోహినిబారినుండి తప్పించుకొంటిని గాని యీ మోహినీ నిర్బంధమునుండి తప్పించుకొనుట దుస్తరమే. అది యింద్రజాలకుని కూతురు ఈమె భూపేంద్రుని పట్టి. అది మాయలమారి. ఈమె న్యాయవర్తన చూపట్టుటకు దారి. అది కురూపి. ఈమె సురూపి. వీరలిద్దఱకు మశకమునకు మదగజమునకుంత వ్యత్యాసమో యంత వ్యత్యాసము కలదు. ఇంతయేటికి? ఈమె నాతో సమానమైన మహారాజ కుమార్తె. ఈమెతోఁ జెల్మి నాకెల్లవిధముల కల్మియే. కాని కొంతవఱకు విరక్తిమార్గమును బోధించి చూచెదఁగాక. (ప్రకాశముగ) చెలీ! ఎంత వెఱ్ఱి? నీయట్టి వారివలననే స్త్రీలకు "చేల గోల" యను శబ్దములు జనింపఁబడినవి. లే లెమ్ము నాచెంగటఁ గూర్చుండి నా హితోపదేశము వీనులందు జొనిపుము (అని లేవఁదీసి దగ్గఱగాఁ గూర్చుండఁ బెట్టుకొని) సఖీ! యిదియేమి వెఱ్ఱితనము?

ఉ. నీమది పాపయుం దవిలి ♦ నిన్నిటు మోహపు వార్ధిలోనికిన్
ప్రేమగ ద్రోసెనో యటులె ♦ ప్రేయసి! నామది యా బకావలీ
ప్రేమమునందు డించి నిను ♦ వేచిన మోహపిశాచమే నను
గామకుఁగా నొనర్చె ఘన ♦ కానకుఁ జేర్చుట నీ వెఱుంగవే.

అద్దానం జేసి నేను ప్రప్రథమమున నెంతులకై సర్వస్వము త్యజించి బయలు వెడలితినో యది సఫలముకానిదే పేరొందు దానికై యత్నింపను. ఒకానొకవేళ నీ బలవంతముచే నంగీకరించితిను నా తలంపావలఁదిపై నుండుటచే రేపే యిలు వెడలి పోయెదను. అందువలన నేమిప్రయోజనము. ప్రతిమా చెడును సుఖము దక్కదు.

ఉ. బాగుగ నెంచు నీమదిని ♦ బల్మిని మన్మధకేళి కీ రెయిన్
లాగిన లాభమేమి? ప్రగ ♦ నాశము నప్పుడు ..., క్రొవ్వు నే

వేగినవెవర్కు బ్రహ్మాదుల ♦ తీసు దవాగ్నులమందు జెల్వ! సం
రోగముక్తి నాపయి వి ♦ రోగము గల్గ భరింపఁ గష్టమా.

అందుచే నాకోఁ జాక్మి నీకుఁ గలలోఁ గల్గినంతది.

హూహి॰ — నీవా! గుణిన్వా తోసంగ ... పరమాత్మా మారితుచు నాయు బున సది. అతే సున్నయది. ఏమి చేయను? "బుద్ధిః కర్మానుసారిణీ" యను లోకోక్తి బట్టి యెన్నివిధముల బుద్ధి మరలించుకొందమన్నను మరల దేమిచేయను.

చ. పదివితి స్వర్గమందుఁ గల ♦ సంగతు లెన్నియో, నారకంబులో
నాదవేను సంగతుల్ చదివి ♦ తొప్పగనే యిహమందు సంగతుల్
చదివితి నేమిలాభ మవి ♦ స్రష్ట లిఖించిన వ్రాత నొష్టిపైఁ
జదువఁగఁ గొల్లకట్టగుట ♦ చాలిన జ్ఞానము లేక యుంటచేఁ

ఏమి చదివిన నేమిలాభము? నాకన్ని సంగతులు తెలియును. ఇది తెలిసిన విద్య తనమే కాని వేలుకాదు. అందుచే దీనిని వారించుట కష్టము. నిద్రించున్న వారిని లేప నగును కాని మేలుకొనిన వారిని లేపుట కెవరితరము? మహాత్మా!

ఉ. మీమది రొట్టులో నిలిచి ♦ మేకొనకేసి సుఖంబుగా నయిన్
గామసముద్రముక్ గడతు ♦ క్రమ్మర వేడుకమీరఁ లేగ నే
ప్రేమము బట్టలేక విల ♦ పింపఁ జెలుల్ చెడవాడు, భృగ్యులిం
కేమియు వెంటలేగ, రప ♦ కీర్తి ఘటిల్లను దండ్రి కయ్యగో

ఒహో యను మహారాజవంశమున జనించి, నాగపురాధీశుని గారాబుపట్టినై, నన్ను తన వంశమనే సముద్రమునకు తరణిగా నెంచి, నాకు జనించే సుతుఁడనే దౌహిత్రునివలన తీరముఁ జేరి, అతనికి రాజ్యాభిషేకము చేయించనున్న జనకుని కపకీర్తి తెచ్చుటకంటె నేనే ప్రాణములు విడచుట లెస్సగా నుండును.

(అని లేచి సదానందుని పాదములపైఁ బడి యేడ్చును)

వేంకటరమణ వృత్తము

అనంగసఖుఁడ కవలఁబోకు ♦ మదవిగాంచి రొంచుగా
నను జేలఁగా—పయరాదుగా—తలఁ ద్రెంచుగా

(అని శిరమును వంచి నిలచును)

సదా— అనుట కోటుల మనసు వచ్చె ♦ వతివనిల్లు చెంచఁగా
వగుబాటుగా—అభుమానుగా—జనిలేదుగా

సూహి— అనను! దయయె కలిగి జేని ♦ యభయ హస్త మివ్వగా
నముద్రోవగా—ననులోవ్వగా—సఖ నిల్పగా

సదా— వనితా! యిట్టుల వగపు నేల ♦ గొనవె యూర్మికొప్పగా
నిను గాను గా—నమ్మకమ్ము గా—దయసేయుగా.

(అని లేచిచేసి తన యంగుళీయకము మోహిని హస్తమున నుంచి) ఓ చెలీ! నిన్నిప్పుడే జాయగా బరిగ్రహించితి వినుము:—

ఉ. మంగళసూత్రధారణకు ♦ మారుగ నంగుళీయకము నీకు నా
యంగుళిముద్ర నుంచితి ప్రి ♦ యాంగన గా గొనినట్టు లావ వా
లంగన! యీ బకావలి స ♦ మాగము మిచ్చిన నర్పించెదే నా
కౌంగిట హాయిహాయిగ సు ♦ ఖాస్పద కేళిని నొందెదే సుమా

ఇందుల కన్యథా చరింతునేని మజ్జనని జనకుల పాదములాన. కార్యదీక్షనుబట్టి నీతో నంతిపటకు సెల్మికి వీలులేదని బతిమాలుచుంటిని.

మోహి—(ప్రసన్నవదనయై) మహాభాగా! అంతకే సంతసించెదను. కార్యాకర్తల కట్టి దీక్ష లేకుండిన ఫలరహితులు కారుకదా? నేనుమాత్ర మంతజ్ఞానశూన్యరాలనా? కావని కత్తిపీటను కాలుగోసుకుందునా?

ఉ. మోహముగ్గి యున్నపుడు ♦ పూరుషుడాడిన పల్కులెందు, వ్యా
మోహముగ్గియున్న పుడు ♦ బోటికి నమ్మిక తీరకుండు, నో
బాహుబలాఢ్య! మీమాటలను ♦ పక్షగించుటలు కాదు కావున
మోహాసముద్రమధ్యమున ♦ ముంచి మునుంగుదు నిక్క మిత్తరిన్

కావున నిప్పుడే బదునైదు దినంబులలో గొనిపోవుదువని చేత జెయివేయుడు.

(అని తనచేతిని సాచును)

సదా—(మోహిని హస్తమును బట్టుకొని) చెలీ! ఎన్నిదివసంబులకు బకావలీ వివాహము చేయగలుదు?

మోహి—ఎన్నియో దినములా? లెక్క నాలుగు దినంబులు.

సదా—అయినచో నన్ని దినంబుల గడువే యక్కఱలేదు. ఏమో దారిలో నేమి యవాంతరములు సంభవించునో? అందుచే నంతవఱకు గడువుంచితిని.

ఉ. లక్షలికేల నొక్కమాడి ♦ లక్ష్యముగా మదినుంచు నేనిదే
పక్షములోన వచ్చి నిను ♦ భావజులీలలదేల్చి మీద సం
రక్షకుడైన తండ్రి కడ ♦ బ్రాపునకున్ గొనిపోక నున్న న
బ్జాక్షిరో! నామవంశ గురు ♦ వీర విపాదములాన నమ్ముమా

(అని చేత జెయివైచి) ఇది రెండవసారి ప్రమాణికము.

మోహి—ఆనంద మానందము.

సదా—చెలీ! అల్లదె పశ్చిమదిశ వలోకింపుము.

మోహి—(చూచుట నభినయించి) మహాత్మా! తెలిసినది.

ఉ. మనమొక మోహవార్ధిఁబడి ♦ మైకమునొంది కోలుపోయి, యా
మ్మనమున నోర్వఁజాలక క్ర ♦ మంబుగ స్థానము వాసి, మోము వి
వ్వనవ, విషణ్ణవర్ణ ద్యుతిని ♦ వార, వనుంగులు తారకా సఖి
గణము త్యజించి, వార్ధిఁబడె ♦ కాంచితె చిత్రము! యోమధీమణీ!

సదా—సఖీ! చేతగానివారల కృత్యమే యయ్యెది. తెల్లవారుచున్నది జాగేల? ప్రయాణసన్నాహముమీఁద నుండవలెను కదా.

మోహి—దేవా! చిత్తము. ఇక్కడికి కనతిదూరమునందే నాజనకుఁడు వసించెడి యుద్యానవనము కలదు. వారలను దర్శించి వెడలఁగలందులకు ప్రార్థన.

సదా—ప్రియా! మంచిది. పెద్దల దర్శనము పెక్కువిఘ్నముల బాధముకదా! నీవు మార్గము చూపుట్టుము. వెంటనంటనుగుదెంచెద.

మోహి—చిత్తము. (ఇర్వురునిష్క్రమించెదరు)

(యవనిక జారును)

---

## తృతీయ రంగము

జగదేకదేవుని యుద్యానవనము.

[జగదేకదేవుఁడు సమాధియందు జపము నాచరించుచుండగా
సదానందదేవుఁడు మోహినితోఁ ప్రవేశించును]

మోహి—దేవా! నిష్ఠాగరిష్ఠుండై సమాధియందు గూర్చొని జపమాచరించుకొనుచున్న నారాజఋషియే మజ్జనకుండు.

సదా—చెలీ! ఇట్టి మహనీయమూర్తిని దర్శించుటవలన నాజన్మ తరించినది. అంతియకాక నాకార్యము సఫలీకృతమైనట్టులగూడ కన్పట్టుచున్నయది.

జగ—(కనులువిప్పి చూచును)

మోహి—జనకా! యిదే నమస్కారము!

సదా—మామా! యిదే వందనము.

జగ—స్వస్తి. రాకుమారా! దివ్యదృష్టికలన సకల మెఱిఁగితిని. ఇదివఱలో నాపుత్రిక వివాహ మంగీకరింపక తిరస్కారభావమై కన్యత్వముతో నుండి తుదకు

మంచి పనిని బహుశిశువుల కానందముగా నున్నయది. మీ బుద్ధిచాతుర్య మత్యాశ్చర్యక రముగా నున్నయది. ఏమంటిరా?

ఉ. రోగముచేత బాధపడు ♦ రోగినిఁ జూచి భయంబులేక యా
బాగగునంచు ధైర్యముగ ♦ వైద్యుఁడు పల్కుఁగ సంతసించెడా
లాగున మోహపత్నులగు ♦ రాజముఖుల్ గని వార్ల ప్రేయసుల్
బాగుగ నూఱడింప నగు ♦ పంది విచారము మాని యుందురా.

సదా—రాజఋషివర్యా! ప్రస్తుత మంతకన్న నవకాశ మేదియును లేదు.

ఉ. ఈరహి మీరుపల్కు మన ♦ వేమని చేయుదు, మోహశక్తి కా
గారమువీడి వచ్చితిని ♦ కాన, కళత్ర్యనిగా దలంతు మా
వారలు, పైగ నన్నువృతి ♦ వాదిని యంత్రా, తలంపు కార్యముల్
వేరుగనుంచి మధ్య పడ ♦ విడ్ బ్రమదాబ్ధిని నోలలాడుచో

జగ—అవు నామాటనిశ్చయమే.

మోహి—తండ్రీ! మీయల్లుఁడు బకావలీ శుకవాణి నిమిత్తమై దత్తమందల మందరి కిమ్మని రాజ్యమున కేగుచున్నవాఁడు. ఏ యాపాటము కలుఁగకుండ నిరాటంకముగా ఒద్దువైదు దివసంబులలో సతీసమేతఁబుగా నరుదెంచులాగున దీవించి పంపఁగలందులకుఁ బ్రార్థన.

జగ—అమ్మా! మంచిది. రాజపుత్రా! నీ వెవ్వరియాదువాఁడవు కాకని నీ ముఖలక్షణమే సూచించుచున్నయది. నీవు తిరుగ బకావలీసహితముగా నీవనము జొచ్చి నాటూఁతును రాజ్యలక్ష్మిని గ్రహించి వెపలఁగలందులకుఁ గోరుచున్నాఁడ.

(ఒక చిన్న బల్లను జూపి) కుమారా!

చ. ఇదియొక ప్రశ్న బల్ల ధర ♦ ణీధవ! నీవు తలంచు కార్య మే
యదియగుగాక దాని ఫలి ♦ తార్థము శేషనమావకంబుగా
నాదవును దీనిపై నదియె ♦ యొప్పుగ జూచుట న్యాప్రకారముల్
వదలకొనర్తు వేని ఫల ♦ భాగ్యము లభ్యము తప్పకుండగాన్

(అని సదానందున కొసంగి) బహు జాగ్రతగా గుప్తపఱచుము. నీవు నాకూఁతుకుఁ బ్రాణప్రియుఁడ వగుటచే నాకును బ్రాణసమానుఁడవే, కావున బ్రాణపదమైన యీప్రశ్నబల్లను నీకొసంగితిని. నీప్రాణమట్టుల దానిని భద్రపఱచిన నీకెంతయు నాలాభమే యగు.

సదా—(వినయముగా నందుకొని) మహాత్మా! మహాప్రసాదము. నాకు సెలవొసంగుఁడు. ఇదే నమస్కారము. (అని నమస్కరించును)

గంగ —(సదానందుని శిరముపై హస్తముంచి) స్వస్తి వత్సా! భయంబులేదు. నాదివ్యదృష్టిని విలోకించితిని. కార్యకర్తవు కృతకృత్యుఁడవయి యొకపక్షములో నే వేంచేసి మమ్ములను సంతోషపెట్టఁగలవని తెలియుచున్నది. అమ్మా! ధైర్యముతో సాగనంపుము. కుమారా! మరల జపనిష్ఠకై సమాధియందు కూర్చుండెద. (అటు లంతరించును)

(మోహిని సదానందుఁడు కొంచెము దూరము వత్తురు)

మోహి—ప్రియా! మీరాప్రశ్న బల్లపై బకావలి చిక్కునది లేనిది ప్రశ్న చూదుదు.

సదా—చెలీ! మంచిమాట చెప్పితివి. అంతదూరమేగి యష్టకష్టములు పడి తుద కామదేశగామినిని జయించలేక సుఖించుటకంటె యీప్రశ్న బల్లపై చిక్కు దానక్కసాంగతుని ప్రశ్నవిప్పిన నింక నాయిక్కడు వెడలక. నీవక్కడనే యుండి సుఖించుటమేలు. (అని నిమీలిత లోచనుఁడై ప్రశ్న బల్లనుతీసి) సఖీ! యిందుపై వ్రాయఁబడియున్న జవాబు నీవే చదువుము.

మోహి—చిత్తము. (అని యీక్రిందిప్రకారము చదువును)

పాటవ. ఈవు బకావలి యిక్కడ రాజా ◆ పోవకనో నలువూటలలోన్
జీవను గూర్పుచు జెచ్చిర దానిన్ ◆ సేవిగనొందవె వనలీపన్

(సంతోషముతో) ప్రియా! నన్ను మఱచెదరా యేమి?

సదా—అసంగతిని గూర్చి ప్రశ్నించవా యేమి?

మోహి—అటులనే కానిండు.

సదా—ఓప్రశ్నఫలకమా! నేను మోహినిని తీసుకొని వెడలెదనా లేదా? నాతలిదండ్రులను గాంచెదనా లేదా? రాజ్యభాగము పొందుదునా లేదా? (అని నిమీలిత లోచనుఁడై తిరుగ పలకఁజూచి) సఖీ! నీపని పట్టెది. నిన్ను మఱచెదనఁట. మరలి ప్రాంతము త్రొక్కఁజాలనఁట. ఇదిగో! బలపముపైఁగల వ్రాతను జదువుకొమ్ము. నేనబద్ధమాడితినని లేనిచో తెలియఁగలదు. (అని మోహించువానివలె నటించి దాఁచును)

మోహి—(ఆతురతతో) ప్రియా! నాకు చూపవా? నిక్కముగా నటులనే వ్రాసియున్న నీకొఱకింత కాలము వేచియుండనేల? యిప్పుడే యీగుఱ్ఱముడు ప్రాణములు నీపాదారవిందముల చక్కని త్యజించిన నుస్సైదుబూడ్డే చేసి పెనలెదవు. పతి ప్రతిను పతివేరిలో గతించుటకన్న పుణ్యమేమి?

సదా—(చిఱునగవుతో) అయ్యో! వెఱ్ఱిదానా! ఎంతమాట. పరిహాసమునకంటిని గాని దీనిపై వ్రాతను జదువుకొమ్ము. (అని చూపును)

మోహి—(మోము వికసింపఁగ సంతోషముతో)

మత్తకోకిల. పదియు నైదవరోజునందున ♦ పద్మనేత్రను మోహినిన్
ముదమెలర్పగ గాంచి యారెయి ♦ హేమహార్థిని తెల్పి, యా
కదప నామె బకావళిం గొని ♦ వెళ్ళినీకు రాజ్యమిం
పొదవ మువ్వురుస్త్రీలతో జను ♦ లుత్సహింపగ నేలెదో

సదా—చెలీ! మోహిని (అని పిలువబడి) ఇప్పుడు నీమనస్సు వంతమగా నున్నదా? ఇంక నాకు వెడల నానతిమ్ము.

మోహి—చిత్తము. కొంతవరకు సాగనంపెద.

సదా—మంచిది.

(ఇద్దరు నిష్క్రమింతురు)

(తెరచీరపడును)

---

ప్రతిజ్ఞా పాండవము

నవ్య క్రొత్తప్రపంచములో దిగుగాడవలెనన్న ప్రతిజ్ఞా పాండవమును జదువుము.

☞ వేంకటరమణ అండుకో
కొమరిపాలెము
గోదావరిజిల్లా.

శ్రీరస్తు

# బంగన్ బకావలి

అను

# భువనమోహిని

## చతుర్థాంకము

## ప్రథమరంగము

[ప్రదేశము. బఙ్గన్ రాజ్య ప్రాంతమందలి యెడారి—అందొక గొప్ప యగ్నికోట]

[ప్రవేశము సదానందదేవుండు కొంతదూరములో]

సదా—అహా! నేను మోహినీసతిని విడిచి నేటికి నాలుగుదినము లైనవి. అచ్చట ప్రశ్నించు బల్లపై చతుర్థదివసంబున తప్పక బకావలీ లోకస్త్రీ సమాగమము కలుగునని ప్రశ్న వచ్చినది. ఏది? యెక్కడ బకావలి? ఎక్కడిసమాచారము? (అని కొంచెము ముందుకేగి యిటునటుం జూచుటభినయించి) ఓహో! బలారె! భళిరా!

ఉ. ఇదికద చెట్లు చేమలొక ◆ యించుకలేని యెడారి యయ్యెనిం
దొడవె మహాగ్ని గోళ మది ◆ యూర్ధ్వకి నింగికి నెక్కు జ్వాలలై
పొదవె స్ఫులింగముల్ చెదర ◆ భోరున మండుచు నగ్నికోటగా
పొదవిన భంగి కన్పడెను ◆ హా! యిదియేమి విచిత్రమో కదా?

మహాసముద్రమందు బడబాగ్ని జనించినట్లీ యెడారియందు మహాగ్ని పుట్టి ప్రజ్వరిల్లు చున్నయది. ఇందింతవంట బయలు వెడలుటకుం దగిన చెట్లు చేమలా లేవు. గడ్డి గాద మంతకన్న లేదు. ఇదేమి వైచిత్ర్యము. (అని నిలుచంబడును)

[అంతట నామంటనుండి యొకలేడి వచ్చి యాడుచుండును]

సదా—(విలోకించి) ఇది మరీ తమాషాగా నున్నయది.

కంద. బలాబలా తరంగములు ◆ బాడబాగ్నినుండి చ
ల్లాలగాను దూకుచున్ గ ◆ లాసగాను గంతులన్

విలాసముప్ప వేసియుఁ బ్ర ◆ వేశపెందు నగ్నిలో
నిలానొనర్చు టెన్న తోఁచ ◆ దీ యుగేమి మాయరా

(తలపంకించి) ఇంతయోచన యేలంగుఁ దయి? మనకద్దమున్న ప్రశ్నబల్లపైఁ బ్రశ్నించిన సంగతి యింకను బట్టబయలగును. (అని ప్రశ్నబల్లను పైకెత్తి) మహాత్మా! జగదేక దేవగురూ! యీయగ్నికోట వృత్తాంతమేమిటి? యీ పొందుపరచిన యింక సంగతి యేమిటి? తత్క్షణమే చెల్ప వేడెదను. (అని ప్రశ్నబల్లను చూచును) ఓహో! ఏమని వ్రాసియున్నది.

కం. ఓయీ! దేవాలయము నీవు, నాగమోహినికిఁ దండ్రి ◆ మదమెటులై నిను
మా యగ్నికోట గూర్చెను, మా యతఁడే మోసమగుచందు ◆ మసలఁగఁ జొచ్చెన్

సరే తెలిసినది. మా నాగమోహిని తన్ను జేసిన మోసమునకు ప్రతిక్రియ నీగతిగా జనకునిచే బన్నించినదిగా? కానిమ్ము దీనిని సాధించుటకెట్లో యిదియును ప్రశ్నించెద. జలపతీ! ఆప్రశ్నను గూడా తెల్పుము. (అని మరల ప్రశ్నబల్లను జూచి)

స్రగ్విణి. ఒక్క యోచనతోఁ జెప్పు ◆ నొప్పుగాను నాయెదన్
జక్కఁదంపఁ గ్గినేని ◆ జ్వాలలన్ని మాయమౌ
నిక్కమగ్గు లక్ష్యమీయ ◆ జేయ్పు గప్పినేని నీ
వక్కటా! యకాలమృత్యు ◆ వందదేగుమా

సరే! యీప్రశ్న బాగుగా నే యున్నయది. దీనిని సంహరించకపోయినా నా శ్రేయసి చెల్మి లభించలేదనే విచారము లేకుండఁ గృతాంతుని సన్నిధిని సుఖించెదను. ఈజంతను జంకక యనుమానించక కనిపెట్టి నాపంకజాక్షియగు బహారలతో నిశ్చింతగా సుఖింపుదనియే నానమ్మకము. ఇదిగో వింటి నమ్ముచు గూర్చితిని. ఓ జగదేక దేవ మహారాజా! యిదే నమస్కారము!

(అని బాణమును విడువగా దేనికి దగులుటయు నది మాయమగుటయు మంటలు నశించి పిట్టలు క్రమ్ముటయు నగు)

(అంత తెరలో)

దత్తు. పట్టుకొనుఁడి వేగమే ◆ పట్టుకొనుఁడి గట్టిగా
కొట్టు దూకని పేలపైఁ ◆ జట్టలగులు టట్టుగా

(మఱియొక తెర లేచును)

[రాక్షసావ మొకటి బడియుండును. భూమికి తగులకుండ వంతరాళమున నొక చిన్న కోట తిరుగుచుండును]

సదా—(ఆశ్చర్యముతో) ఆహా! యిదియొక రక్కసి మృతకళేబరము.

ఉ. గళితమగు కొమ్మ్రోపుల లీ ♦ లంబున సింధుర బొట్టు నొప్పి, పెక్
చిలుకటు నాగుకాలు పలు ♦ చే యన మేను హరిద్ర వర్ణమౌ
కలువ బొమ్ము దంష్ట్రి తతి ♦ కగ్గి, దిగంబరమైన యీ శవం
బోలయగ జంకరూపమున ♦ నూగిన మా కులమాతయే యగుక్

కానిమ్ము. ఇప్పటికి శుభసూచకముగా నున్నయది. కాని యీ యంతరాళమున దిలుగు కోటసంగతి యేమియగునో తెలియకున్నయది. (కొంచెము చెవియొగ్గి వినువానివలె నాలకించి) ఆ యొకని కోటనుండి ధ్వని వచ్చుచున్నయది. ఓయీ వెఱ్ఱివాఁడ!

చ. తెరలుచు మృత్యుదేవతను ♦ గిల్లియు తేప్రుచు నుంటివేమి? నీ
యరమరలేని చక్రపదన ♦ మంతయు నాటఁగ జూపుచుంటి నా
సరసుఁడ! ఆ ప్రశ్నములను ♦ సల్పక వచ్చినవానిఁ బట్టి నే
గరుగ్ క్షమింపు నేరములు ♦ కాజెడ నిర్వాదకుండ ద్రుంచెదన్.

(వికటముగా నవ్వి) ఓహో! నీవు నన్ను క్షమించువాఁడవా? నేను క్షమింపబడువాఁడనా? ఏమీ? యీ విపరీతము! నీకో నెంతరాని తప్పు పెట్టుకొని నన్ను దండించుటకు యత్నించువాఁడవు. ఇదిగో! నీసంగతి గని పెట్టెద (అని ప్రశ్న బలపమును దీసి) ఓ బలపమా! నా జగదేకవర్మ పాదములకు నమ్మినవాఁడనే యైనచో ముందు నే కావించవలసిన కార్యమును గురించి ప్రశ్నఁ జెప్పుము. (అని బలపము వంక చూచి) ఔరా! యీప్రశ్న బహు విచిత్రముగా నున్నయదే?

మత్త. ఎట్టులెట్టో ప్రయాసమంమును ♦ గాంచ వలెనిక నీవు నీ
పట్టునున్నటి ప్రశ్నబల్లను ♦ పట్టి దుర్గపు గోడకున్
గట్టిగాఁ దగిలింపుమన్నది ♦ గాంచ నాపయి చిత్రముల్
కట్టి యీపని సల్పితే నిఁక ♦ నీ తలంపు ఫలించుగా

సరే! నా కార్యదీక్షకు భగవానుఁడే సాక్షి కలఁడు. నేనే స్వార్థసిద్ధికై నిక్కముగా బకావళి చక్రవాంగిపై మక్కువ కలవాఁడనే యైనచో చక్కగా నీ బలపమా కోట కంటికోవుగాక! శ్రీ జగదేక దేవా! వందనము.

(అని బలపము విసరివేయగా గోటగోడకంటుకొని కోట మాయమైపోవుటయు
నిఁక శోకలేఖ లేమిటయు, వలలోఁ గట్టబడియుండిన కొక స్త్రీ
పర్యంకముపైఁ బండుటయు కనంబడును)

సదా—(కనిపెంచి) అహో! ఎంతదారుణ మెంతదారుణము!

కం. మృగమదవాసన పొగలెడు, మృగనేత్రను మృగగమనను ♦ మృగరిపు మధ్యన్
మృగలాంఛన వదనను నిట, మృగబంధిని లోనగట్టె ♦ మృగము శైలంగన్

అహా! కస్తూరివాసనగల మేను, లేడికన్నులవంటి కన్నులు, ఏనుఁగు నన్న నంటి నడక, మృగరాజువంటి నడుము, చంద్రునివంటి ముఖమునుగల నీ యువిదను మృగ నయన వలలో బంధించినతెల్లఁగున నేను నేఁడీ వలలోఁ గట్టుపడి యున్నవాఁడను. అయ్యారె! యిప్పుడా యుప్పులాడి యవస్థ మతి జాలికరముగా నున్నయది. ఎట్లన?

చ. మృగయకుఁ దేఁ బుండివచ్చి మతి ♦ యిందుకో తన్నను తొందుచే మదిక
బోగులుము వర్తిల్లఁ కనుచు ♦ పాశముగు కన్నుల నీయెంపి డా
మృగముతెల్లఁగు నీఁగి మ్మ ♦ గోకి యీమృగరాజమస్య పై
గ్రుక్కిన జూపిమున్ గనుచు ♦ నిం డమ తొంటుకొను గుండుగా.

ఆమె యవస్థ నాకు జాలికరముగా నున్నయది. ఆమె మేను సౌందర్య మత్యానందముగా నున్నయది.

చ. పలు సెగలైన రంగులగు ♦ పాశచయంబున పన్నబడ్డ యీ
వలను బిగింపగాంచిన ♦ పద్మదళేక్షణ మేను కాంతి చే
యులగమియుండి పైకి నెగఁ ♦ గ్రోసుకు వచ్చి కనంబువారికిన్
మిలమిలలాడుచున్ మెఱలు ♦ మేలిమి ముద్దతెల్లఁగు నొప్పగా

కానిమ్మెవలను కప్పి యుండుండిన నేనంచు కూన సంగతి తెలుపుదును గాక.

(అని సమీపించును)

(వలనుండి యొక ధ్వని)

ఓరి! రాజసాహసమా! శిపాల! నాపాలిట మృత్యుదేవతవై వచ్చి కాంతారమున నగుపడివచ్చినదే గాక నన్నంటఁ జెందితివా? ఓరీ మూర్ఖా! నన్నెవతెగా భావించితివి? త్రిమూర్త్యాత్మక స్వరూపములో లయకారకుండగు మహేశ్వర వరప్రసాదంబున జన్మించిన బకావలీ యనువానను. చూడు! నాశిరంబున బకపుష్పాన్వితమగు కిరీటము కలదు. అది నాశిరమందు దక్క నితరు లంటఁజాలరు. పోపొమ్ము. నీ యకృత్యమునకు మహేంద్రుఁ డెఱుఁగఁజేసి నిన్ను గ్రమ్మదించును.

సదా—ఓహో! అడుగంటఁబోయిన తీగ యెదురైనట్లుల చేచిక్కినదలంచిన వలం తియే నీవలయందుండుట నా కార్య సాఫల్యమునకే యనికూడా భావించెద. ఓహో! బకావలీ! నిన్నపహరించిపోవ తెచ్చిన గ్రుక్కిడి రక్కసిని నేను గాను. నన్ను జూచి భయంపడవలదు. నేనొక రాజకుమారుఁడను ఇదే వలత్రాళ్లనుఁ దెంచుచుంటిని

(అని వల విప్పును)

బకా—(లేచి కూర్చుండును)

సదా—ఆహా! వినోదవల్లి వచించిన లెఱుంగు రంగు నూపింప నీవికచా బ్జా క్షియే బకావళియని యొప్పు.

ఉ. బక పుష్పాన్వితమా కిరీటము శ్రీ ౦ ♦ బందుకో నిసాళిగ ౦ ౦
వృక నీ మత్తగజేంద్ర దయానవరో యా ♦ భామా సుతారత్న మా
విక చాబ్జేక్షణ మే బకావళి కదా ♦ మిం శ్రీ సౌందర్యమా
అకటా మద్భాగ్య కీర్తి కల్పితం బయెన ♦ సంగాక్ష స్వర్వోలో యుండ గాఁ

ఆహా! యిదివరలో నీమె ఫాయపటము మాచి సందు మంటిని యిప్పుడు ప్రత్య క్షముగా జూచితి సంగీకరింపనున్న ప్రమద సంసిద్ధుఁడనై యుంటిని.

బకా—(కనులువిప్పి లేచిపారిజూచి స్వగతముగ) కీ సుదం మోహానక్రమా మొదటనుండి యే తెంచి యుండెను. ఈతఁడు దానూయు రకృ్ర సుదు కాదుకదా! వీని చరితము తెల్పగాఁ బెలి యుండఁటు మాట్లాడరాదు. (అని యూరకుండును)

సదా—(బకావలి కెదురుగా నిలఁకరించి నిలువంబడి) మోహనాంగీ! మాటాడవేమి?

కం. జననీ జనకులఁ బాసితి, ఘనమగు రాజ్యంబు విడచి ♦ కాంతా గమునో
నెవని యు శోకము లిడుముల, వనజాక్షీ వచ్చివాడ ♦ పలుకవదేమి

ఏను బంగాళీ దేశమునకు యువరాజును. నన్ను సదానందదేవుఁడని పిలచెదరు.

చ. అకట యసెండి మారని ♦ శాస్త్రము చిఘుమ్మని ప్రమోదతో సా
యుఁ రమును జొచ్చి కుందుపెను ♦ లొందఁగ జేసి, విపత్తిసే నహో
తకరమగు మోహవార్ధిని యు ♦ దగ్ధముగా బడ నెట్టి యుందులో
వరితపుసు నంపుగానక ని ♦ తాంతము నీదఁగఁ జేసె పైదలీ

తే. గీ. అట్టి మోహవార్ధిని దాఁటు ♦ నిట్టి పోడ
తరుణి నీవ నే వెలలేని ♦ తరణి దొరకె
గాన కరుణించి నయ నేలు ♦ మీన నేత్ర
యొరక యుండిన ప్రాణముల్ ♦ తొలఁగుచున్న

(అని తదేక దృష్టితోఁ జూచును)

బకా—మహాత్మా! నానామధేయ మెట్లు గ్రహించితివి?

సదా—నీ చిరంటువం గల బకపుష్పమురాయివలన.

బకా—ఈ సాంకేతిక మెట్లు తెలిసికొంటివి.

సదా—ఇంద్రదత్తంబైన వినోదవల్లి యను దాసివలన.

బకా—(స్వగతముగ) ఓహో! యీతఁడే నారునో శాయకుడు. నాయొక్క కుసుమ.శేఖరమున్న కావహరము సమీపించినని. ఎట్లు ప్రవేశింపను. నన్నుఁ గొనివచ్చిన

మాయురక్కసి యేతీర్థమ్మునుండి యేతెంచి బాధించునో యను భీతి యొకవంక నీతని పై మోహ మొకవంక బాధించుచున్నయది. ప్రాణము తెప్పరిల్లి యుండిన నిమ్మట గద వీనితో స్నేహము (ప్రకాశముగా) ఓమహాభాగా!

ఉ. ఏల? వనిల్లు వేడెదొ న ♦ రేశ్వర! నీయెద మోహనాస్త్ర మే
లీలను జొచ్చి బాధ నొన ♦ రించెనొ జాణను వల్లె నీవలో
లీల వికాస విభ్రమము ♦ లేర్పడఁ గాంచఁగ, నీమనీషజే
పాలుఁడు నిన్ను నన్ను బలి ♦ వానిగ జేసి పతుం బనంపె

సదా—ఓహో! అందులకా జంకుచుంటివి. ఒక్కసారి పర్యంకమునుండి క్రిందికి దిగి రెండడుగులు వైచినచో నీ నామాయావి యొక్క కళేబర మగుపింపఁ గలదు. (అని నిలువంబడి) అల్లదే!

బకా—ఆహా! నిశ్చయముగ నేదీ చూపింపుఁడు. (అని మంచమునుండి దిగి నిలువంబడును.

సదా—సఖీ! నరకమున నెన్నికపేరుల, నాడుచు సింధూరప్రవాహమ్ము, గొప్ప బొంగుపతె నోరు, కాలుసలుపకను మేను, వంగ్రపచ్చనకు నప్పైనెరి నెరి దిగంబర నైన యాకారమే నిన్ను గొనివచ్చిన మాయావి. ఎదురుముగులు వేయఁగలిగితివా స్పష్టముగాఁ జూడఁగలవు.

బకా—కానిమ్ము. అటులనే కావించెద. (అని పదము ముందునయుంచి) అమ్మగారో! ఈదురాత్ముఁడేనా? ఈదుష్టుఁడేనా? యీదుండగీడేనా నన్ను గొని తెచ్చినది? ఆహా! నా యెడద దద్దిఱిల్లుచున్నయది. నా మొదలునుండి కంపము జనించుచున్నయది. నా ప్రాణములు భీతిచే శరీరమునుండి వెడలిపోవునేమో యని తోచుచున్నయది. మహాత్మా! రక్షింపుము. వీని వికృతాకారము నాకు వికారము గొల్పుచున్నయది. (అని కనులు మూసికొనును)

సదా—(స్వగతమున) ఏదియో వంక కల్పించి యీపంకజాక్షి కరంబున గ్రహించితినా పురుష కరగ్రహణంబుచే మరుతాపము జనింపక మానదు. అపై నాకు లొంగక తప్పదు. కావున నటు లొనరించెదను. (ప్రకాశముగా) చెలీ! గతాసుఁడైన రక్కసుని మృతకళేబరమునకే నీవు భయంబడుచుండ బ్రతికియుండి దైతేయుని కంటె క్రూరుఁడై ప్రాణములఁ దీయుచున్న మారునకెంత వెఱవవలసినదో యోచింపుము. (అని తన కరములచే నామె కనులు విప్పి) వానిని విలోకింపుము. నీమనస్సా నాకష్ట మాలోచింపుము. (అని తన శరీరమును జూపును)

ఉ. రాక్షసుబాధ కెట్టు తుది ♦ రాక్షి భయంబును బొందినావొ నీ
రాక్షసుకంటె క్రూరుఁడయి ♦ ప్రాణుల ప్రాణముతోడ కాల్చుకున్

తక్షణశేషాంగ్రవ న ♦ ప్రౌఢుండు మారుండు నాదు జీవముల్
తక్షణమే హరింపనెదఁ ♦ దత్ప్రభయాంబయె గావు మీదయన్

బకా—(స్వగతము) అహా! యీసుకుమారునికరగ్రహణము నాకుపాణిగ్రహణముగా నున్నది. ఇప్పుడు నామనం బెంతో సంతోషముగా నున్నయది. ఇంక కొంత సేపటివఱకు గూర్చెదనిక నీరంగ మతి శృంగార తరంగశైఁ గనఁబట్టునుగదా. (బహిరంగముగా) అయ్యవో మహాత్మా! నన్నేమిచేయమని సెలవు.

నగా—ఏమున్నది? దుర్భాగినుండి నిన్ను దప్పించినటుల మనపిశాచి బారి నుండి నన్ను గాపాడుము.

బకా—దేవా! ఉపకారమునకు బ్రత్యుపకారమా? అది యెట్లు?

సదా—ఎట్టులనో నానోట నే బలుకమనియెదవా! బలికిన లోపము రాదుకదా?

బకా—న్యాయముగా వచించిన లోపమెందులకు?

నగా—అయినచో వినుము.

లయగ్రాహి.

కేలిమము బల్క్రమము ♦ హాళిక వచించి విడు
వాలుకనుదోయి సతి ♦ పోలికను జూచా
లీలగను బాహులతి ♦ గోలికను సాచి దయ
జేల కవుగిటం గొని ♦ లాలసను బ్రేమన్
మేలగను ధారసము ♦ గ్రోలగ నొసంగి మయ
మే లేమాన హాయిగను ♦ నేలిచిన నాకున్
మారుఁడను మాయఁడను ♦ గ్రోలుపులి బారిపడ
గాలి నుపశమించెదను ♦ దూలిచి భయంబున్

బకా—(కటాటుడన వకని చేతిని వెన్కకు లాగుకొని) రాజా! చేష్టుపరసము చేయుటకు ప్రారంభించితి వేమి? నీకష్టమునకు దగిన కాన్కక్రింద నొక యూర ముఖాపగా నిప్పించెద. నా వెంట మజ్జనమునకు రమ్ము. లేదా వలసినంత ధన మొసంగెదను.

సదా—ఓహో! ఎంతమాటాడితివి?

ఉ. వ్వారిని! యెట్టిమాట లివి ♦ మూనుగ నేనొక చక్రవర్తికిన్
నూమాడ్పనైన నన్నుఁ దన ♦ భూమ్యుని గా మది నెంచి నావా నీ

ప్రాణఘనంబు గాముటకు ♦ ప్రత్యుపకార మొనర్పుదేని నీ
మానధనంబొసంగి ప్రియా ♦ మానిసి గానను నిలుగాంచ్మికన్

(అని కడ్డము పట్టబోవును)

బళా—(కొంచెము వెనుకకు తగ్గి) ఓహో! రాజవరా! ఇదేమిపాపము! ఎంత వారించినను మీరు కేగుచుంటివి? మిమ్ము నేను పిలచి పీటలు వేసి యీపని మీరలు చేయ వలయు నని ప్రార్థించితినా? అర్థించితినా? వినుక మీపాలె నా కానొక్క దోక సామెత వింటికేగి:—

ఉ. మీరలు పిల్వకుండినను ♦ మిక్కిలి చేయతిథంచు ముందు నా
హారము మెక్కి పంక్తి నొసి ♦ టందున గూర్చిన తీరు మీదు కృం
గారపు చేత లట్లొదవె ♦ కాని మిఠాయిని గాంచినంత నో
రూరిన లాభమేమి? తిన ♦ నొప్పను నోరు లభింప కుండినన్

సదా—(చిఱునవ్వుతో) చెలీ! పిలువని పేరంటమునకు పోవుటయం దెంత సరసమున్నదో గ్రహించితివా? పదార్థము దాశక్తి గలవానికి పిలుపుతో బని లేదు. పిలిచిన పిలుపుపై వెడలిన నందు సరసమే లేదు. ఎందుకంటివా? పిలిచిన వారలు పెట్టకుందురా యను నిర్లక్ష్య భావముతో నాతడుండును. ఇక పిలువని వాని సంగతియందు వేమో? యెంతవారో యిచ్చగలవాడు గాని పిలువకుండగా వెడలనే వెడలడు. అలావున వెడలిన వాడెప్పుడు నాతురతమును కొందును తనదగ్గర కాపదార్థము వచ్చునా లేదా యను భయముతో ముందున కేగ దాని ననుభవింప నభిలాషతో బెనంగులాడును అదియే యొకవిధమైన సరసము. అందము. "రానివారలకు పిలువ కేడక, బోడితల కంటవేడుక" యను సామెత లేదుగదా? అది యటు లుండ నిమ్ము. పిలిచియు పిలువని వారల స్నేహ మభిలషించినగతి రాకయు వచ్చినటుల కానిపించువాటి యపరిమితమైన కోరిక యుండును. ఎటులంటివా?:—

ఉ. రాకనునుండి వచ్చియును ♦ గావటు లుండిన వాని మీద నం
దేకటు, వచ్చి బైలుపడి ♦ యేకడ జూచిన తామెయా పదా
ర్థాకరమం దపేక్షొదవ ♦ దారిన నిల్వను రాని దానికై
యోకరి యోక రేకరయి ♦ నీల్గుచు బొందగ లేని బెంగచేన్

సఖీ! మిఠాయిని గాంచినంతనె లాభమేమి? తినుటకుం దగిన నోరుండవలె నవికదా యనుచుంటివి దాని సంగతి వినుము:—

తే. గీ. చెలి! మిఠాయి యను పేర నీ ♦ కలియక నను
మనుభవింపంగ నోర నే ♦ యవసరంబు

కలిగియుంటివి నీకది ◆ తెలియుదేమి
సరసురాలవె తైన నా ◆ కరము గొనుము

బకా—దేవా! నీతోఁ జెలిమి యొనర్పకున్న నేసరసమెఱుంగని దానినేనా?

సదా—ఓహో! నిధాయికముగ. ఇంకా విప్పి చెప్పవలెనా? వినినవానికి జూచినవానికి సహస్రము వ్యత్యాసము కలదు.

బకా—అదేమీటికి? ఎవరివల్లను వింటిరి.

సదా—మనుటలోను చెవులు చిల్లులు వోయినవి. చెప్ప దాలింపుము.

చ. అవను! బకావలీ సతి మ ◆ హా జగజంత, యొయ్యారి, మేల్బళీ
యనఁదగు రూపు, బల్ సగస ◆ కందున వందిన చేయి యందు నా
యనుఁగు వినోదవల్లి మొస ◆ లాగతి వింటిని, కాని కంటి నీ
పావయ దగ్గసత్సగస ◆ మొక్కటి లేదని నిక్కువంబుగాఁ

బకా—మీ వినోదవల్లి వచించిన సౌందర్యాదిక్రియ లుండగా నాయందు రసజ్ఞత లేదని యెట్లు నిర్ధారణ యొనర్చితిరి?

సదా—అది కూడా వెల్లడించమనియెదవా? వినవో వినుము. ఒక్క మాయ రక్కసి చిక్కములో బిగియించి నెక్కుని తన మాయలచే వచ్చువారిని జక్కడంచు చుండు మక్కుచెడి యొక్కడును భీతిచే నెదిరింపలేక దటస్థముగా నూఱకొని యుండ నిక్కనముగా లెక్కింకానుకొంవచ్చి నిన్ను చిక్కులు పెట్టుతలంపుతో నుండ దాన్ముక్కడిని జక్కడించి యమచక్కి వారినుండి నిన్ను రక్షించిన యక్కిడీడను. అట్టి మహోపకారుఁడనగు నన్ను తృణీకరించుటయందేమి సరసమున్నది? పైగా నేనొక చక్రవర్తి కుమారుఁడనని యెఱింగియుండి నాకొక గ్రామము ఒసఁగుమని నిర్ప్పింతు వంటివి. అందేమి సరసమున్నది? కాక సర్వమును త్యజించి నీకై వనముల జొచ్చి నా ప్రాణములకైన పాటింపక నీప్రాణము గాపాడిన ప్రాణదాతనగు నన్ను వరింపక కరంబు ద్రోసిపుచ్చుటయం దేమి సరసమున్నది? పోనీ సౌందర్యమున కంటివా! వలంతలలో నీవెంతస్తుతికి పాత్రురాలవో పూరుషులలో నేనంత నుతికి పాత్రుఁడ నైతిని. అట్టి సంగతి కనులారా నన్ను గాంచి మన్నలేక మిన్నక దోసి రాజసుట యందేమి సరసమున్నది? అది యటుండనిమ్ము. ఈడు జోడున కంటివా? మన యిర్వుర మొక్క జోడుగా నుంటిమి. స్త్రీపూరుషుల మనుతేడా తక్క రూపలావణ్యవయసులందొక సమానముగా బ్రాసున వైచిన తులఁదూగుదుము. అట్టి వానిని నిరసించుట యందేమి సరసమున్నది. స్థితిగతులకంటివా? నేనొక చక్రవర్తి పుత్రుఁడను నీవు నబాబు కూఁతువు. అట్టివానవను నాచెట్టపట్ట కన్యకా తలంచు[illegible]

లేమి సరసమున్నది? ఇంక దిట్టతనమునకై యొకటి వినుము. గోమాంసాశనులగు మీతురుష్కజాతితో మహారాజవంశంబున జనించిన యుత్తమ క్షత్రియుఁడగు హిందువు నిన్ను ఘోర తిరస్కరింప పరిభవింప నందేమి సరసమున్నది? ఛీ! దూది పింజకంటెను నతి సులభముగా నన్నుగగొట్టుచుంటివే యిది మీ స్త్రీజాతికుండఁ బడిన స్వభావమా? లేక నీనైజమా? అహా!

తరలం. అతివలెప్పుడు మాటకారుల • కింకివారల వశ్యలై
నతియొనర్చుచు ప్రాణమాన ధ • నంబు లర్పణచేసి సం
గతి యెఱుంగక దాసురాండ్రయి • గడ్పుచుందురు కాలమున్
స్థితిమతుల్ కద డాబులేమిని • స్త్రీలు వారలఁ జేరరో

అనగా నీ ప్రపంచమంతయు డాంబికమయమై యున్నయది. అట్టిది కాకడ లేనిది యనుటచే నేనెంత ఘనుఁడనైన నేమి రాజకుమారుఁడనైన నేమి? నీయుంగల నెందులకును బనికిరామంటివి. పోనిమ్ము. నన్ను ప్రేమించకుండిన బెంగలేదు కాని నావలన బ్రతికి బయల్పడితివని మాత్రము జ్ఞప్తినుంచుకొమ్ము. ఇదే సెలవడిగెద. (అని వెనుకకు మరలును)

బకా—(స్వగతమున) మూర్ఖురాలి నన్ను గొనిపోవునప్పుడు మ్లేచ్ఛకుఁడు నన్ను విడిపించిన వానికి బరిణయం బొనరింతునని వాగ్దాన మొనర్చియున్నవాఁడు. ఆయూళపేఁ బుధమీఁదు లెందరో వాకై ప్రమందిరి. అంతుచే నేల యీసుందరాంగుని నిందుపఱచి బొమ్మనవేటికి? నాజనకుఁడు విన్న కిఁక కొండక మానడు. తిరుగ నీతని పిలిపించి పరిణయం బొనరింపక నంతకంటె మానఁడు. ఆయన ప్రతిన నేనేల హాతమొనర్ప నెంచవలె? స్త్రీస్వభావ ధర్మమును బెట్టుసరి చూపితిని గాని వీనికంటె సౌందర్య శాలి భుజబలాఢ్యుఁడు మహారాజా, నయవర్తనుఁ డింకొకఁడు కలఁడా? నాచాతుర్యము చూపి వీని మగలించెద. (ప్రకాశముగా) ఓ మహాభాగా! స్త్రీజాతికి బెట్టుసరి కలదని మీయట్టి రసికాగ్రగణ్యు లెఱింగియుండియు పురుషజాతికిఁ గల తొందరపాటభినయించుట మీయందేమి సరసమున్నది? మా స్త్రీజాతికిం గల బెట్టుసరికి దగు కారణము వినుండు.

ఉ. బెట్టిదనంబుఁ జూపి తగు • చిత్తరిచేతలఁ జేత నొప్పచున్
గుట్టుకిటూలినం బయుట • గుణ్ బడనీక చరించు స్త్రీలపై
గట్టితలంపు ప్రేమ మతి • గౌరవమిచ్చియుఁ బూరుషాళికిన్
బుట్టుట నైజమక్కుతన • ముద్దియ లొద్దిక జూపరెప్పుడున్

అంతియ కాని మీపైఁ బ్రేమలేక కాదు. మహాత్మా! యటు చూడుఁడు.

సదా—(స్వగతమున) ఈబెట్టు సరిపై నుండిన తప్పక వాయిప్పులాడియె మనే తెదుటుంగా తెలెంచి బతిమాలకలను. (ప్రకాశముగా) బోటి! నీబోటి బోటుతనముం గల బోటుల మాటలు విని గొరాటుపడుట నాకేటికి? ఒక్కటి రెండు మూడు సారులు నీసంగతి గనిపెట్టియుండితిని మగల మోసపోదు ననుకొంటివా. (అని వడచు చుండును)

బకా—(స్వగతమున) ఇంతవఱకు నన్ను వర్ణించు టయినది. ఇఁక నేను వీనిని ప్రార్థింపవలెను కాఁబోలు (ప్రకాశముగా) దేవా! ఇదియేనా మీచాతుర్యము? ఒక్క టొక్కవాంగిని తెలిసికొని లోఁగవలేని మీసరసత యేమిటి? మీమారశాస్త్ర పాండిత్య ప్రభావమేమిటి? (అడ్డుగా జని)

వెంకటరమణవృత్తము.

సరసవరుఁడ తెలిసికొదు ♦ సరసము రసికతయు చాల్
సరసమెగా—విరసముగా—బరుగిడగా
తరుణి పరిహాసము కాడ ♦ సరసమెఱుఁగక సరిగా
చలచలగా—అరిగెదుగా—నగవయెగా

సదా— తరుణి నెపము లెనినొసల్పి ♦ తరుగ నపహసితముకా
ననునవగా—అనువయెగా—గదునువెగా
చెలువల చపలులనుమాట ♦ సరిగ సఫలతుకొను నీ
వలననుగా—తలవడెగా—స్థిరపడెగా

(అని వడచుచుండును)

బకా—దేవా! బదులనకు బదులు తీర్చుకొను తలంపా యేమి? ఏవహో కటుకే బతిమాలెదు. (ఎదురుగా నిలచి)

సుందరివృత్తము. సరసిజనయనలతో లలితన ♦ నన్నుమాఱు పెండుసక్
సరసుఁడ వినితని యెసుగుడె ♦ సత్యమాను మీకృపక్
బురువలకును పొలఁతల కిది ♦ పొల్పవ్యత్యయం బహో
అరయుము మనమున నిజమును ♦ నర్గమాపయిఁక్ సఖా

సదా—(స్వగతమున) కొంత బెట్టుసరి తగ్గి లొంగుబాటునకు వచ్చినది. (ప్రకాశముగా) చెలీ! ఏల నన్ను బాధించెదవు?

చ. సొగయి సొంపునింపు పరి ♦ శుభ్రమమైన మిఠాయి పో లభిం
పగ నది లాభమేమి! మెస ♦ వండగు మంచి పసందు నోరు పా

ల్పఁగ భగవంతుఁడీతనికి ♦ పూర్ణసుధాకర వక్త్ర! నన్నుఁ దె
ల్పఁగ నిదియేమి పాపమిది ♦ ప్రస్తుతి సేయఁగ మించె నిచ్చెఁగా

బకా—ఏమని ప్రశంసింతురు?

సదా—బహు మంచిదానవని.

బకా—ఏవిషయములోను?

సదా—ఉపకారమున కపకార మొనరింపక విడిచిపెట్టినందులకు.

బకా—అయ్యయ్యో! ఉపకారమునకు ప్రత్యుపకార మొనర్చుటచే స్తుతికిఁ బాత్రురాలను గాని యుపకారమున కపకార మొనర్పనంత నెట్లు నుతికిఁ బాత్రురాల నగుదును?

సదా—లోకములో నపకార మొనర్పక తటస్థులై యుండువారలుం గూడ నుపకారులే యని బుద్ధిమంతుల వచనము. కావున నాకపకార మొంచకుండ నాదారిని నన్ను పోవనిచ్చుటచే మిగుల మంచిదానవని నుతించుచుంటిని.

బకా—అలాగునా? మీవలన నాకు నుతి యక్కఱలేదు. నీకు నే నపకారిణినై బంధమునందుఁ జేర్చెద.

సదా—ఓహో! ఎప్పుడైతే నా రాజ్యలక్ష్మిని విసర్జించి పరరాజ్యలక్ష్మి కాశించితినో యప్పుడే నాకు బంధప్రాప్తి కలదనియే యెంచితిని. అందులకు కూడా సంసిద్ధుఁడనై యుంటిని.

బకా—మీకొక రాజ్యలక్ష్మి కలదా?

సదా—పుట్టు బ్రహ్మచారి ననుకుంటివా యేమి? ఒకటి పెద్దల యాజ్ఞచేఁ బడసినది. రెండు తనంతట తాకోరి యయాచితముగా మధ్యదారిలోఁ గలసినది.

బకా—రెండవది యెద్ది?

సదా—మధ్యపరగణా రాజ్యలక్ష్మి.

బకా—అనగా

సదా—నాగపుర ప్రభువగు రాణా జగదేకదేవుని పుత్రిక మోహిని యను కన్యక. తన రాజ్యరమను నాకభిషేకించి నా రెండవ రాజ్యలక్ష్మియై చెలఁగినది.

బకా—(ఆశ్చర్యముతో) మోహినీ రాజ్యలక్ష్మి మిమ్ము పరిగ్రహించెనా? అయినచో భువనమోహినీ రాజ్యలక్ష్మికిఁ గూడ పరిగ్రహింప హక్కు కలదుఁ మహాభాగా!

ఉ. నీదగు రాజ్యలక్ష్మి ధర ♦ నీధవ! యట్టి సుబంధ బంధమం
దే దినమున్ నిన్నుంచి మరి ♦ యేగతి నేఁచెనో యట్టిబంధ మం

దాదట నోర్చునట్లుంచె ♦ దక్షముగా మనురాజ్యలక్ష్మికిన్
మూదయులేక చొచ్చిన ప్ర ♦ మత్తత నిత్తరి కారణంబుగాన్

(అని యష్టముగా నిలచును)

సదా—(ఎగతాళిగా) ఆ చాలు చాలు. నిన్ను నమ్ముకొని రాజ్యము భోజ్యము త్యాజ్యముచేసికొని యింతవర్కు తెంచి ఏవిపదల్లో తోలంగించి. నేను నిన్ను వేడుకొన్న కొలది బిడిసిన మలకమంచము . గిది ఓఱ్ఱి సిరోసిన పకబాక్షి పైసైన నన్ను ప్రేమించుట నన్ను నమ్మించెట్లు? నీచేతిని కాశించుట శునకపుచ్ఛముగాని యేమి దాటుటకై యూగెకు బడినట్లుండును. ఎందులకీ నిరోధము?

తే. గీ. పణతి! నాకు నీతో నను ♦ బంధమెంచ
రసవిహీనమై శృంగార ♦ రసములేని
నిలపెలయు ప్రబంధ రచనా ♦ కృతి లెఱుంగు
కలయు నీచెలిమి నాకింక ♦ దలిసెపొమ్ము

(స్వగతమున) ఈబెట్టుసరిపై నిక రెండడుగులు వైచిన కాళ్లబేరమునకు దప్పక వచ్చును. (పరిహాసముగా) చెలీ! నన్నెందులకు నిరోధించెదవు? ఇంతటితో నను పోనిచ్చకుండిన నింతవరకు గళకట్టిన యాశృంగార తరంగము యొక్క రంగ మొకవిధముగా మారి యుడుకు రసాభాసా లంకారమగునేమో యని భయపడుచుంటిని.

బకా—దేవా! ఎప్పుడో యూహింపనేలేదు. జరిగిన కొలది నాటకరంగస్థలమతి శృంగారమై మనసునకు హాయి హాయి గొసంగి యీరంగస్థల మిగతిగా నుండిన బాగుండునని రూచించుచూ పరుల మనంబటుల నాతోం జెలిమి జరిగిన కొలది మీయంతరాత్మకట్టి బుద్ధియే జనించును నాతప్పు సైరించి నన్ను క్షమింపుడు.

(బకావళి దీనముగా మోకరించి)

వెంకటరమణావృత్తము.

ప్రియవనిజుండ! పోంచి గోర ♦ పోవుటెటుల న్యాయమా
నావలకప్పుడ్—గావగనొప్పుడ్—గానరేయొలుమా

సదా— పురుషులకగుపడ నవాబు ♦ ప్రతిక నయురూపిణీ
నమ్మిరనిన్నుడ్—నవ్వ్యాహరెన్నడ్—బుద్ధిదల్పవే

బకా— పరపురుషుండని కనుపింప ♦ మర్యాతయగ నాకరో
ఆయురేఘూపా—నీయదిరూపా—రాగనొప్పదే

సదా— గరిపరి స్తుతి నుడులకేను ♦ సంతసమెటు పొందుదున్
నీయిపిపలుక్కుల్—నాబొనమాల్కుల్—వీకతాళగా.

బకా—(లేచి నిలువబడి) దేవా! నాకీ బకావలి నామధేయ మెట్లు కలిగినది మీ రాదియగు వినోదవల్లి వలన తెలిసికొనగలిగితిగా. నేధరించిన యోషన్తువును తమ కోసం గుడునో దానివలన తాము నా భర్తయైనటులకూడ వినియేయుందురు. కావున!

మ. అకటా! నాపయి గోప మేటికి మ ◆ హాత్మా నాశిరంబందునన్
బక పుష్పావ్రితమై రుచుల్ గొలిపి యొ ◆ ప్పారెండు శాఖన్ విధా
యక మెన్నాఁడు ధరింపనో యతఁడె నా ◆ యాత్మేశుఁడౌ గాన నా
రక నీ పుష్పలతన్ గ్రహించి ప్రియమా ◆ రన్ దాసిగా నేలవే.

(అని తనశిరమునగల బకపుష్పతురాయిని సదానందుని శిరమునను౦చి ముద్దిడును)

[తెరలో దుందుభులు మ్రోయును]

సదా—(ముఖవికాసముతో) మా దాదివచనంబులటుల నీ వాఁగు రాయి నాకలంకరింపఁజేయుటచే నాచెలి వైతివి. ఇప్పటి నాకష్టము లన్నియును గట్టెక్కినవి. ఎట్లంటివా?

ఉ. తల్లిని తండ్రినిన్ సఖుల ◆ దారను రాజ్యములాది నీకుగా
నెల్ల త్యజించి కానలకు ◆ నేఁగి, ప్రయాసల పొందినట్టి యా
తొల్లి శ్రమల్ నశించె నిక ◆ తూర్పుగెలుంగు ముదద్వయంబు నీ
వల్లన గాఁగలించి ప్రియ ◆ మారగ ముద్దిడి యుంటచే సఖీ!

బకా—మహాత్మా! నాకును నట్టులె.

ఉ. రక్కసి నన్ను దొంగిలిన ◆ రాయిడి నాకనుపింపలేదు నా
యిక్కను పాసినావనిన ◆ నేఁపరియుంతను మున్నె లేను పెం
పెక్కిన తల్లిదండ్రులను ◆ వీడితినన్న భయంబులేదు మీ
చక్కని చెల్మి చేకుట ◆ స్వర్గసుఖం బటులుండె మిత్రమా.

సదా—చెలీ! యిందుకర్తవ్య మేమి?

బకా—ప్రియా! ఆగ్రహమొందకున్న మనవిచేసుకొందును.

సదా—సఖీ! నీచెల్మి కలుగగానే యాగ్రహమనునది పోయి యనుగ్రహమంటినది. కావున త్వరితముగా వచింపుము.

బకా—మహాత్మా!

ఉ. తల్లిని చూపుతో మిగుల ◆ చక్కని ప్రేమతో నెల్లవేళలం
దల్లనమొప్ప చూచుకొను ◆ చొయ్యన నన్నొక నేరువట్టులో
వల్లన వంశదీపిక నెం ◆ లాగతి నెందుచు సంతసించెడా
తల్లిని దండ్రి వీడెదవటే ◆ దైవములొందు కలారె చెప్పుమా?

సదా — ఔరా! నిశ్చయము. అయినచో?

బకా — వారలను వర్జించి వారివలన దీవన లొందినపిమ్మట మన రాజధాని యగు కాశీపట్టణమునకు వెడలుదము.

సదా — మంచిది. పెద్దల దర్శనమువలన పెక్కు లాభము లున్నవి. పద వెడలుదము.

(ఇరువురు నిష్క్రమింతురు)

తెరవాలును.

---

## ద్వితీయరంగము

ప్రదేశము బర్గనాపల్లె — దేవీ పాదుషా మహలు.

[దేవీ పాదుషా యొకకుర్చీపైఁ గూర్చొనియుండ వానిని కనుఁగుగా సోఫాకుర్చీపై సదానందదేవుఁడు బకావలితోఁ గూర్చొనియుండగా వేశ్యలు నృత్యముతోఁ బాడుదురు]

వేశ్య — (వీణమీటుచు)

రమణీవృత్తము.

సుందరాకరా! అతి శోభనాకరా! కడుసూర ధీవరా! విశుద్ధభావరా!
ఇందిరావరా! భుజియించె దిందిరాప్రియుం, డిందిరాకుమార మారబంధు, రా!
నందశేఖరా! యిఁకనాలమేలరా! చెలి యోగజాల దాబకావలీ, స్మరా
నందమీయరా! సుఖ మొందఁగోరెరా! యొదయుందుఁ జేర్పరా! ధరామరేశ్వరా!

నాదనామక్రియరాగము — ఆటతాళము

ధరణీవర నీ - తమకంబె మదిఁగోరి
విరతంబు నినుదెంచి - స్మరియించు సతిఁగాంచు। ధర॥
సరసాగ్రణి నినుబల్ - సరసుండనని గా
సతినీ - జతనీ - గతినీ - గతినానె। ధర॥
దయుతుండు ప్రియమార - దయతో బకావలి
చెలిపై - దలపై - తలపోక - నిలిపుంచు। ధర॥

మురబంతి యీచెలి - విరిదొంతి యీపాళి
కనుమా - గొనుమా - ఇనవంశ - గుణరత్న! ॥ధ్రు॥
(అని యభినయముతోఁ బాడుదురు)

సదా — వేశ్యారత్నములారా! మీ గానకౌశల్య మత్యద్భుతముగా నున్నయది మీయభినయ మభినందింపఁజేసినది. మామగారివద్ద సెలవు గైకొనుండు.

శశి — వెలచేడియలారా! మీమీ నివాసములకు దెరలుఁడు.

వేశ్య — చిత్తము. (అని నిష్క్రమింతురు)

బలా — తండ్రీ! యేలజాగొనరించెదవు?

సీ. అతిశయౌవనంబలమ ♦ నానుదిరోగును వస్త్రయింటి కం
బాతని లోకధర్మగుణ మ ♦ హాత్మ! యెఱింగి విచారమొంద నే
నీతని గూర్చుహానవె సు ♦ నీతచరిత్ర! విధాయికంబు గాఁ
గూఁతును గన్నవారి కొన ♦ కూడును గొట్లకొలంది పాట్లగా

దేవి — అమ్మా! నీవచనంబుల రచన యథార్థము. కానీ నీతోఁబుట్టిన కోర్కె మెగవాఁడుండిన నాకంత విచారముండదు. ఇయ్యది వినుము.

చ. కొడుకులు లేనియక్కొరత ♦ గూర్మి వివాహమొనర్చి నీవు, నా
పుడమిధరంబు వల్లు నడ ♦ మూఁపువమోపి విరామమొంది నే
గనుపదలంచితి న్విధిగ ♦ గాలము నిశ్చలదైవభక్తితో
నెపవల, గాన కూఁతువని ♦ యీవె కుమారుడవంచు నెంచితిన్

కాని వాతలంబొకటైనది. దైవవిధాన మొకటిగా నున్నయది. అందులకై కుందుచుంటిని గాని వేరొండుకాదు. ఏనుమాత్ర మెఱుంగనా! కాని

ఉ. పుట్టను గూఁతురంచనఁగ ♦ బొల్పుగ బొట్టను ప్రేపు కోర్కెటిన్
నట్టన గోసి చేయుమను ♦ నీతిమనీషలఁ బల్కవింటి నే
పట్టి! ఇఁకేటిమాటలుఁ బ్ర ♦ పంచమునందున సాధుపిల్లనే
గట్టువగాంచునో విధిగ ♦ గట్టిగ దానిని శిక్ష చేయనా

సదా — మామయ్యగారు! కూఁతుండ్రను గనిన వారిని శిక్షింపవలసిన దని మీ రొక శాసనము నేర్పాటు గావింపుఁడు.

బలా — ఆర్యా! స్త్రీలకేనా పురుషులకుండదా యట్టి శిక్ష.

సదా — చెలీ! మీనాన్నగారు తెలుపఁగరాదేమి? సూల్పకావలియందు మంచి నక్షత్రమందు నిసుంగును కనలేదనిరేకదా జయాపదుఁడను ప్రదేవి తెల్పఁడు తనపడతిని

కొడుకును వధించుట కాజ్ఞ యొసంగను తనభార్యకుఁగల శక్తి తనకుండ దని యోచించెనా? యీనాఁడు మీతండ్రి యోచించుటకు.

బకా—జనకా! మమ్మేల నిట మసలనిచ్చెదవు? మీకు మా యల్లుని వలన హాని యేమియుండును.

ఉ. నాగపురాధినాథుఁ కల ♦ నాఁగను మోహిని కిల్లుటందు, నీ
నాగబలుండు దర్శనము ♦ నర్పకయుంచిన జొమ్మునగ్ని, యా
నాగసతీమణిస్మృతికి ♦ నాయకుఁడీగఁబడౌట క్రుందు, నీ
నాగనుధీరుడై చనదె ♦ నాగతిమగ్గను గ్రుగ్గనాకఁదా

కావున మాకెంత త్వరలో సెలవిచ్చిన నంతలాభముకలదు.

దేవి—అమ్మా! నేనునట్లె యోచించుచుంటిని.

ఉ. నందన! బంగళా ప్రభువు ♦ నాథుఁడు నీకవనాటదాని కా
నందమె, కాని రాజ్యరమ ♦ నాఁడెడివారలులేమి నాభుజా
బంధమునందునిల్పి నతి ♦ భాగముకందుకు నుందుకయ్యెనే
మందును? దీనికేమిగతి? యమ్మరొ! తోఁచదికేమి చేతుగా

సదా—మామా! నావలనైననిక్కైన నేకాపించవలసిన దే. ఏమందును!

ఉ. అగలతండ్రియైనఁ పుడు మ ♦ హాభరమైపడి యున్న రాజ్యముల్
నావిధియోకఁదాతలకో ♦ నంగను దానిని నొందునల్లనో
భూవర! నీధరాభరము ♦ భూనుటయెట్టులు? పోనిపూనినన్
గెలుమంతకంటె యప ♦ కీర్తి మరొక్కటి యుండునే మహిన్

దేవి—"తనకుమాలిన ధర్మము మొదలు చెడ్డబేర" మందురా? కష్టపడి కని పెంచి విద్యాబుద్ధులు చెప్పించి పెద్దవానిగా నొనర్చిన తండ్రికంటె మధ్యను పిల్లనొసంగిన మామయొక్క యాధిక్యమేమిటి? దైవమేమిచేసినను మేలుకొఱకే యను నమ్మకముఁగల దైవభక్తుల యోచనగతి గా నాయోచన యన్యథా యైనను నదియు నొకందులకే మంచిదని దలంచుచుంటిని.

బకా—తండ్రీ! నిశ్చయమే.

మత్త. నీవునన్నొక బిడ్డవానికి ♦ నీతివర్తను కిమ్మనన్
భావజాండన దగ్గపూరుడ ♦ కన్యకిచ్చి వివాహముల్
తీవిగానొనరించి రాజ్యము ♦ తేవగా నభిషేకముల్
భూవరా! తనరించి సౌఖ్యము ♦ పొందనెంచితి నౌకఁదా!

సదా—చెలీ! మీనాన్నగారి యోచనకు దైవసంఘటన కదియా వ్యత్యాసము. సరే! దానికిఁ దగినయోచన కూడా వచింపుము.

బకా—జనకా! ఏదియొనర్చినను దైవము మేలుకొఱకే యనికదా నీదు దృఢ నమ్మిక. అట్టి మేలెద్దియో వచించెద వినుము.

మా॥ పుత్రికంపను లేదనేమది ♦ పాఱగా, రాజ్యము పూనగా
పుత్రుఁడైనను కల్గలేదను ♦ పొందు దుఃఖము, బాపఁ దా
మిత్రుఁ డారిన దైవ సత్కృప ♦ నేను నీకిదు దాతఁడే
పుత్రుఁడై ధరమోము పుత్రిక ♦ పొల్పునగ ముదమిచ్చుగా

దేవీ—అంతవఱకు నీరాజ్యము నీభర్తయొక్కమీద నే వ్యవహరించెదను.

బకా—అయ్యో, ఇగ్గురుని యానతియే కదా.

సదా—మీ చిత్తము.

దేవీ—సరే! మీ ప్రయాణమునకు దగిన సైన్యమును వాహనచయంబును నౌకలను మధ్యాహ్నమున నియమించెద. చల్లపాటువేళ మీరు వెడలవచ్చును. రంపు భోజనాది క్రియలు కావింతము.

సదా—చిత్తము.

(తెరదిగపడును)

---


ప్రతిజ్ఞా యాదవము

హాస్యశృంగార రౌద్రరసము లొక్కసారి చవి చూడ వలెనన్న మాతాలూకు ప్రతిజ్ఞాయాదవమును జదువుడు.

☞ వేంకటరమణ అండుకో

కొమరిపాలెము

గోదావరిజిల్లా.

శ్రీరస్తు

# బంగన్ బకావలి

అను

## భువనమోహిని

### పంచమాంకము

#### ప్రథమరంగము—ప్రదేశము నాగపురము

మోహినిసౌధము

[మోహిని విరాగముతో సోఫాపైఁ గూర్చొనియుండ చుట్టు
చెలులు నిలచియుందురు]

మోహి—(విచారముతో)

మ. ప్రియుఁడా! యెప్పటనుంటివీవు చెలిపైఁ ◆ ప్రేమంబు రాకుండెనే
అయయో! దుఃఖముబోటిగాఁ బవలు రే ◆ యందుఁ నినుఁ బాయక
తీయనౌ గంబయె నీవియోగమున ని ◆ స్సారంబు చేకూరె నిం
కయినా, కూర్మి జనింపదా సఖుఁడ నా ◆ యందున్ వడిం జేరఁగా

మహాత్మా! సదానందదేవా! నీనామమే నిరంతరము రామనామముగా జపించుచున్నదానను. నాకంఠస్వర మెట్లు క్షీణించినదో నీకుఁ దెలియదా? హాసదానందా! ఆనందా! చిన్మయానందా!

బాణిక—చతురశ్రగతి

ప్రాణేశ్వరా! దయుంచవేమి? నీశుభాంగినై
నిట్ట గన్నదాదిగా—మన్మథాగ్నిలో జ్వలించెగా
సాంగ్— ఆహా! నిర్లజ్జాంగినైయి తదేకభక్తి
చిత్తనై నీపదాబ్జములు నమ్మి పోధ్యానించెదా

సుందరిపై మనంజేల కగ్గదయాయెనో? ధరామరా!॥ ప్రాణే॥
హేసుగుణాఢ్య! సత్యవచన ప్రియా!

పాంగ్— సఖసదానందమూర్తి! బంగరుచక్రవర్తి!
ఇంక జాగు సలుప ప్రాణములు నిలువవు చనుము దేవ॥ ప్రాణే॥

(అని కుర్చీపై జారగిలఁబడును)

1 చెలి—చెలీ! యిదేమిగ్రహచారము. అతఁడు పెట్టిన గడువు నేఁడుకాఁదా? అంతగా తొందరపడ నేటికి?

2 చెలి—సఖీ! ఇంకా జాముప్రొద్దైన నెక్కలేదు. అప్పుడే గడు వతిక్ర మించినట్లు దుఃఖించుచుంటివి. లేలెమ్మా. ఎందులకీ యాత్రము.

చ. నవనవలాడు లేఁజిగురు ♦ వందిన పర్ణము లారగింప జా
ప్రవిమలమైన కొమ్మఁగల ♦ పజ్జకు కోవెల లేగుభాతిగా
నవనవలాడు లేఁయసు ♦ నందధరామృత మారగింపనా
ప్రవిమలమైన కొమ్మఁగల ♦ పజ్జకు గావరులేగుచుండదే

3 చెలి—అమ్మా! యెట్టిపగవారికైనను వలపను వని కూడదు. అది స్త్రీపూరుషులకు ప్రాణాంతమును దెచ్చును. ఎట్లంటివా!

కం. వలపనియెడి వస్తువు తాఁ ♦ దొలుతను నొక్కరుని జంపి ♦ తొరగా వార్తన్
తెలిపటు రెండవవారిని ♦ బొలియింపఁగ జేయుగాద ♦ పూర్ణేందుముఖీ!

కావున విచారముడిగి యోపిక బట్టుము.

మోహి—చెలీ! ఎంతకని యోపికపట్టను? ఆమహనీయునికై తపించుటచే నారూప మెటులున్నదో చూచితివా?

ఆ. వె. తెల్లవారుజాము ♦ దీపంబు వగిదిగా
వెలవెల నగురూప ♦ మొలసియుంట
వెలుఁగు రాఁగదీప ♦ కళతగ్గువటులుగా
సంతసంబు దగ్గి ♦ సమసెదింక

1 చెలి—అయ్యయ్యో! యిదేమిగ్రహచారము! రేయిగడచి నపిమ్మట పవలెరెంచదా? ఆకులు రాల్చిన కొమ్మ చిగర్చదా? దుఃఖమంతరించి మరల సంతోషము రాదనుకుంటిరా?

మోహి—రానిపో

2 చెలి—తమ్మిమ్మనవధిగా వచ్చితీరును. కాని యంతవరకోపిక పట్టవలెను.

(అంతట తెఱలోపల కలకలము)

[ఒక స్త్రీ పరుగెత్తుకొని వచ్చి]

స్త్రీ—అమ్మా! నాగపురరాజనందనా! సదానందమూర్తి మిగుల నానందముతో నొక సుందరాంగితోఁ గలసి యాందోళికముపై యేతెంచుచున్నాఁడు. అల్లదే తూర్పు దెసగా విలోకింపుము.

మోహి—ఆ. చాలు. నన్నిప్పుడా యెగతాళిచేయు కాలము. (చూచుటభినయించి) ఈశుభవార్తయే నిజమైన భూదేవి నాకై యొసఁగవలసినదే.

3 చెలి—అమ్మా! ఇంక ననుమానమేమిటికి? నిక్కముగా నాతఁడే నీమనఃప్రియుఁడు. ఆ చక్కనున్నదియే బకావలి.

మోహి—(సంతోషము నభినయించుచు పైట జక్కఁబఱచుకొని) నెచ్చెలులారా! చూచితిరా! మున్నున్న వన్నెకాఁడు ప్రయాణబడలికచే కృశించియున్నవాఁడు. ఇప్పుడు మనమాతని యౌవనము పట్టలేనంత దృఢగాత్రుఁడై యున్నవాఁడు.

1 చెలి—చెలీ! ప్రియానురాగమున కృశించి నిర్జీవప్రతిమవలె గడియక్రింద కాన్పించిన నీవే యిప్పుడెటులుంటివో యెఱుంగుదువా?

ఉ. అబ్బాటచేతనే ప్రియుని ♦ జాడ్భుత జగ్గన మంతమాత్రనే
యుబ్బె కుచద్వయంబు, మది ♦ యుబ్బె, ననేకములైన కోరికల్
యుబ్బె, శరీరమంతయును ♦ నుబ్బె ముదంబున, నింక స్పర్శనం
బబ్బిన నేమి కావలయు ♦ నంగన నీదగు రంగు తెల్పుమా!

2 చెలి—నీవాడినంత మాత్రమున ననుభవములేని మన నెచ్చెలి యేమి యోచించ గలదు.

మోహి—నెచ్చెలులారా! యేమి యెగతాళిచేయుచుంటిరి?

3 చెలి—సఖీ! నాగపురరాజనందనా! ఆ యాందోళికము నాన్నగారి యుద్యానవన ముఖద్వారము చొచ్చినది.

1 చెలి—అవును నిశ్చయమే. చెలీ! మోహినీ. ఇఁక నీవు పూర్ణాలంకృతురాలవగుటకు మనకు వ్యవధికలిగినది. అటుల కానిమ్ము.

మోహి—సరే! రండు. అంతిపురమునకు వెడలుదము. ఇంతలో మా నాన్నగారి వద్దనుండి పిలుపు రాఁగలదు.

చెలికత్తియలు—మంచిది.

(నిష్క్రమింతురు)

(తెఱ వాలును)

## ద్వితీయరంగము

జగదేకదేవుని యుద్యానమందిరము.

[జగదేకదేవుఁ డున్నతాసనముపైఁ గూర్చుండెనగా నెదురుగా సదానందుఁడు, బకావలి, మోహిని యున్నతాసనములపైఁ గూర్చుందురు. ప్రక్కను చెలికత్తియలు పుష్పహారములతో నిలచెదరు]

జగ—ఓసుకుమార! సదానంద! "కన్యావరయతే రూపమ్" అను వాక్యము సార్థకమైనది.

ఉ. అందము నిస్వరూప మతి ♦ యందము నా మృదువాక్యసంచయా
నందము వర్తనంబు గన ♦ నందము నా కడఁ గంటిమూపుల
త్యందము నెన్నడల్ వినిన ♦ మందము నీయొడ లంటుచే సదా
నందుఁడ వైతివంతు మమ ♦ నందన బొందదలంచె పొందుగాన్

సదా—(నవ్వుచు) మీపలుకులు యదార్థములే. ఏమంటిరా?

కం. అందము ప్రతివారికి నా, నందంబై క్రియకు కొంచ ♦ నరుదగు బ్రహ్మా
నందమును గూర్చి మోహా, నందములోనికిని ద్రోయు ♦ నద్దినమహాత్మా

బకా—ప్రియా! మీ వచనంబులయందు కూడా రచన కలదు. అందులకే తాము జగన్మోహినిని బరిణయంబై భువనమోహినిని జేకొని మోహినికై పరితపించుట యానందముయొక్క మహిమయే కదా?

జగ—అమ్మా! నీమాటలు నిశ్చయములే. (అని లేచి) ఓసదానంద! సస్సదానంద! ఆనందా! (మోహినిని జూపి) ఎట్లు చూచుకొనెదవో?

ఉ. ఓసుకుమార మాన! సుగు ♦ ణోజ్వలసుందర! నాకుమాత్రయా
యీసుకుమారగాత్రిని య ♦ హీన శుభాంగిని బాలమోహినిన్
దాసిగ నంది నీకుఁగల ♦ దాసియలందున నొక్క దాసిగా
వాసిగ నేలవయ్య బుధ ♦ వర్య వరాంగన నీకు నంగకున్

(అని మోహినిచేఁ బుష్పహారమును సదానందుని కంఠమున
సదానందునిచే మోహినికి వేయించును)

సదా—(చిఱునవ్వుతో) ఏమీ? యీహారయంత్ర ప్రభావము!

ఉ. హారము రెండు కోట్లమున ♦ కర్థము హా "హరియించు" నంచ నే
సారుగ కల్గుదానికది ♦ సార్థకమై కనుపట్టెనూమ! యీ

హారము నెప్పుడైనెఁ గళ ♦ మందున వైచెనొ యప్పుడే మనో
హారిణ్యైనె హరించె మది ♦ యుంచు దలంచెద నిశ్చయంబుగాన్
కావున మీరూఁరకు వేగరిగా గాంచెదనో యను చింత వలదు.

మోహి—తండ్రీ! నాకిదివఱకుండిన స్వేచ్ఛ వదలిపోయి యీ హారమువలన నిర్బంధ మొకటి కలిగినది. ఎట్లంటిరా?

ఉ. హారము వైవఁగా ధన్యుఁడు ♦ బానకు సంసృతి బాంధమై ప్రతీ
హారగ నిల్లుగాచి వ్యాప ♦ హారము సల్పుచు భర్త కింపుగా
హార మొసంగుచు మరి వి ♦ హారము మాని నా పురమున్ సమా
హారముగా బ్రతీ విషయ ♦ మందు మెలంగిన బద్ధ దక్కగా.

బకా—(పక్కున నగి) చెల్లెలా! ఒక్కహారమున కన్ని ఉపాహారములను దచ్చితివి?

సదా—నాగీ! అందుల నుపహార మొసంగవలసియుండునా యేమి?

మోహి—మీ లెస్స వ్యాహారములే మా యుపహారములు.

బకా—అవియే మాకు మంచి ఫలహారములు.

జగ—ఆర్యపుత్రా! పుత్రికాభారమును దీర్చినట్లు రాజ్యభారమును గూడా తొలఁగింపుము.

సదా—దేవా! మీ రాజ్యభారమును తొలగింపనెంచిన మా తండ్రిగారి భారమును భరింపవా రెవరు?

బకా—బాబయ్యగారు! ఈ విషయములో నిదివఱకే యొక రాచబాట మా తండ్రిగారివద్ద పడియున్నది. ఎట్లంటిరా? వినుఁడు:—

ఉ. పుత్రులు కల్గలే దనెఁడి ♦ పొంగెడు దుఃఖము, చెంత లేద నే
పుత్రిక పైన జెంగ లివి ♦ పోవదు పక్షి జనియింపఁ గాన దౌ
హిత్రుని బంప మీదటికి ♦ నెంచఁగ నాతఁడె ధాత్రి మోచుచో
బుత్రుఁడె యై ముదంబిడఁగ ♦ బుత్రిక యై కనుపట్టు నెట్టనన్

దేవి—అమ్మా! యింత యదృష్టమా?

బకా—తండ్రీ! మీరు సర్వజ్ఞులు. రాజ ఋషిచంద్రులు. త్రికాలవేత్తలు మీకు తెలియని సంగతి కలదా?

ఉ. ఇమ్మెయి నీశ్వరార్చనము ♦ నే మనుజుండు మనః ప్రమోదియై
నమ్మి యొనర్చునో యతని ♦ సర్వము నిక్కముగా ఫలించునంచ నే

కుమ్మరి పురుల్ వచించుట యమ ♦ వంటి బుధాళి యసత్యమా? స
త్యాత్మక దేవునిం గొలచి ♦ యాతనవారు కలారె చెప్పవే.

దేవి—అమ్మా! దైవమును నమ్మక చెడినవారలుం గలరు కాని నమ్మి చెడినవారలు లేరు. కాని దైవము శోధించుటకై మన మనస్సునకు నెన్నో యిక్కట్టులను గూర్చుచుండును. వాటికి జంకక భక్తిని విడువక తదేక దీక్షతో నుండువారికి మనోరథము నీడేరుట నిశ్చయము. ఇయ్యది నా నమ్మకము. కావున నాకు భగవానుడు దౌహిత్రు నొకవత్సరములో బ్రసాదింపగలడు. అమ్మా! మోహినీ!

ఉ. ఈవు బకావళి సతిని ♦ నెన్ను సహోదరి యట్లు లెంచి, ఆ
మేవిధమైన నాన నిడ ♦ నీకువహించక నాదరించవే
పూవులకుం దిరం దాల్చినటు ♦ పొందుగ దాల్చి మెలంగవమ్మ! ఓ
నా వరహాలమూట యగు ♦ జాలకరాట! పసిండి కోటరో!

బకా—తల్లీ! మీయాత్మజ నావలెనే యొక మహారాజు ననుంగుసుతి. నా వలెనే బంగళాచక్రవర్తికి గోడలు. నాయందలి వినయంబులోని గౌరవముచే నట్లొప్పుకొనుచుంటిరి గాని వేరొండు కాదు.

ఉ. ఊహించలంప నొక్కొ నగ ♦ పుంగవు నగ్గిరి పట్టియైన ఆ
మోహినియందలో, యంతె ప్రియ ♦ పుత్రి ననాబునకైన యీ భువ
న్మోహిని, వంగవంగి కయి ♦ మోడ్పు లొనర్చుచునుంట నా జగ
న్మోహినిపట్ల యుద్యోగము ♦ నొక్కటె నాయధికంబదే మెకో.

సదా—చెలీ! బకావలీ! నీకంటె ముందుగా బెంగాళాధిప కులయగుటచే పెద్దతరి దాయని మీరలు గౌరవించిన గౌరవించవచ్చును గాని నాకుమాత్రము నీవు దొలనే గౌరవ మెక్కువ. ఏమంటివా!

ఉ. స్వార్జితమైన వస్తుచయ ♦ మందలి యుండెడి గౌరవంబు పి
త్రార్జితమైన వస్తుచయ ♦ మందున నుండదదెంతయైన పి
త్రార్జితమైన నావికద ♦ దానియెడన్ గరువంబుకంటె నా
స్వార్జితమావు నీయెడ స్వ ♦ భావము గౌరవ మంకురించుటల్

మోహి—మహాత్మా! మిమ్ములను మహాపెన్నిధిగా నెంచి వరించిన నీయతివ వని యథోగతియే నా?

సదా—చెలీ! ఎంతమాట!

చ. గురుతరమైన కల్పన, న ♦ యంతితమైన ప్రియంబు మైత్రిచే
గరువ మెలర్ప నన్ను గను ♦ కాంతయుడెన్ గరువంబు మాపక౯
గరువముగా మెలంగిన, న ♦ గౌరవమొందుటె, యేనెఱుంగనే
గరువమెసంగి గౌరవము ♦ గైకొనుమంచును నాడుటల్ బుధుల్

సరసతెలింగిన భార్య నెంతగౌరవించిన నంత యనుకూలముగా సంచరించును. అందువలన పూరుషున కెంతయైనను సౌఖ్యము కలదు. దానితో సంసారము స్వర్గమందలి విహారమటులుండును.

బకా—ప్రియా! మీకెదుటున్నదే పెండ్లికూఁతురని మా యభిప్రాయము.

మోహి—అక్కా! నిక్కమే. ఎదుటవారిని స్తుతించుటయు నెక్కడనో యున్నవారిని నిందించుటనుబట్టి యీమహనీయుఁ డట్టివాడే. యని గన్పట్టుచున్నయది.

సదా—(నవ్వి) ఆహా! ఎంతవఱ కూహించితిరి. మీయక్కను నేను నిందించుచుంటినని యీ మీ యభిప్రాయము. దాని గౌరవమునకు నున మందఱము లోక్కా. ఎట్లంటిరా?

ఉ. ఆడితిగేలికట్లు పితృ ♦ రార్జితమైన ధనంబుచేత, చే
గూడెను స్వార్జితంబు గన ♦ గొప్పగ నా పితురార్జితంబుకు౯
గూడిన గౌరవంబు పను ♦ కూడునె యేయెడ స్వార్జితంబుకో
చేడెలు! మీ రెఱుంగని వి ♦ శేషము లేనువచింపనేర్తునే

దేవీ—బాలికలారా! మీ యూటమీఁదగిన యోటు మద్దెలె కాడే యీతఁడు. అనఁగా మీమాటల కోటుపడువాఁడు కాడు. ఇక్కడ పితురార్జితమనగా దండ్రిగారు పెండ్లిచేసిన భార్య. స్వార్జితమనగా దాను సంపాదించిన భార్యలు. అనగా మీయిద్దరు. భార్య గుణవంతురాలు కావున నే యామె యంగీకారభావమున మిమ్ములను చేపట్టుటకు వీలయిన దని భావము. అందువల్ల నామె గౌరవము మీకెల్లు వచ్చునని శ్లేష.

బకా—తండ్రీ! ఆగౌరవ మామెయం దుండవలసినదనే మా యభిప్రాయము.

మోహి—జనకా! ఆమె తరువాతివారమే మేము.

దేవీ—అమ్మా! అట్టి మమేకము మీకు నాకసౌఖ్యమువంటిదే. ఎట్లంటిరా?

ఉ. మీరలు ముగ్గురుం గలసి ♦ మిక్కిలి స్నేహము గుండిరేని మీ
గారపుభర్తకా ప్రియము ♦ గాంచెదు వారలకా ముదంబు మీ
కూరిమి యత్తమామలకు ♦ గొప్ప ప్రమోదము గాన నట్టి సం
సారము స్వర్గతుల్యము వి ♦ చారము లేమగ లోటు లేమిచే౯

సదా—మామా! మీమాటలు నిశ్చయమాలే. ఏమియును లోటులేని సంసారములో నైకమత్య ముండిన నంత సుఖము స్వర్గమైనను కాదని నాయభిప్రాయము. పోరాటములచేఁ బ్రొద్దు పుచ్చుచు లేమిచే బాధపడు సంసారపుబాధ ఘోరనరకబాధయే యని నా తాత్పర్యము. అయ్యా! మాకు సెలవొసంగ వేడెదను.

దేవీ—ఇచ్చట మూఁడు రాత్రులు గడపినపిమ్మట వెడలవచ్చును. రండు వెడలుదము. భోజనమునకు బ్రొద్దెక్కినది.

అందఱు—మంచిది.

తెఱవాలును

---

## తృతీయరంగము

[ప్రదేశము అరణ్యము. పూర్వము సదానందుఁడు మునింగిన చెర్వు]

[ప్రవేశము సదానందుఁడు బకావలి మోహిని చెర్వుగట్టుపయి]

మధురగతి రగడ

సదా—

మాయామోహిని ♦ మాయవనంబిది, మాయురె! కాంచఁగ ♦ నాయె భయంబది

బకా—

ఏమది ప్రియుఁడా! ♦ యేమటుపల్కఁగ, నీమది సంశయ ♦ మేమది దెల్పఁగ

మోహి—

హేమహనీయా! ♦ ఈకాసారము, ప్రేముడిలోఁగను ♦ బెడఁకు విచారము

సదా—

మును చెలులారా! ♦ మునిఁగీ వనమున, పానరుగఁ దేలితి ♦ మోహిని వనమున

బకా—

ఓహో! యదియా ♦ యొనరించిన బల్, సాహసమున కిటు ♦ జంకితి వేచాల్

మోహి—

చెలఁగు బకావలి ♦ చెలియాకారము, కొలఁకున కవఁబడ ♦ గొనుటకు నీరము

బకా—

లందుమునింగిన ♦ సుందరకూరుఁడె, యందటులందును ♦ సందియమొందఁడె

సదా—

అందుల కరయోగా ♦ సుందరులారా, లొందని కష్టము ♦ లొందితినారా?

మోహి—

రక్షాబంధము ♦ ప్రశ్నబలపమును, రక్షగ మంతుఁ ద ♦ లంకగ నేలను

సదా—

ఆహేతువుచే ♦ వంతతెగువగను, మోహిని యంటిని ♦ మునుపటిగంటెను

బకా—

సరిసరి యింక ప్ర ♦ శంసను విడవను, అరుదగు చిత్రము ♦ లవియోవి గనవను

[ప్రవేశము రెండవయొద్దున మాయామోహిని మహిళ]

మహి—చెలీ! నీపాలిపగగుఁడు మరలిన్ని దినంబులకు చిక్కినవాఁడు వానిని లోఁగొనుటకు యత్నింపవా?

మాయా—సరిసరి. ఇంతనే పాలోచింతువా? నాకు కొలికట్టాని కొయ్యగా నాడు. యేమంటివా?

కం. సాక్షాద్దైవము తెలియఁగున, రక్షాబంధంబు సాక ♦ ప్రశ్నబలపమూ
రక్షకు నిల్వఁగనో యు, బ్రాక్షీ! వాని నెటులొంచ ♦ వశగాఁ జెప్రమా

మహి—ఆరెంటిని సంగ్రహించు శక్తిని యుక్తిగాఁ బన్నుము.

మాయా—సఖీ! వీని వల్లను గఁదా నను గన్న జనకుని గోలిపోయితిని. మోహమంతటి పాడువస్తువ యీప్రపంచమున వేఱొకటి లేదు. ఏమంటివా?

సీ. కనిన జననినైన ♦ కట్టుకొనినబాయు, నేని జంపింప య ♦ త్నింపఁ జేయు
తనద్రవ్య మనగాను ♦ తక్కువానలద్రవ్య, మపహరింపఁగ జేయు ♦ మమతఁగొల్పు
అదిపాప మిదిపుణ్య ♦ మను విమర్శనలేక, మొదలంత బొందుట ♦ కెదఁదలంచు
అదిమంచి దిది చెడ్డ ♦ దని యోచనయులేక, నెట్టికీడున కొడి ♦ గట్టనెంచు
తే. గీ. అదిమహా మోహమది మహా ♦ నాకమటుల
రేఁబవలు విడువక సంచ ♦ రింపఁజేయు
మోహమనెడి పిశాచంబు ♦ మూర్ధ్న మెక్క
యట్టి తుచ్ఛవస్తువు లేదు ♦ గట్టిగెంచ

చూడుము! మజ్జనకుని బరిమార్చినన్న కినుక లేదు గాని వీనినివంచించి నావలలో జిక్కొనలేకపోతినే యని కినుక గట్టిగా బాధించుచున్నయది. ఇప్పుడు నాకొక చక్కని యుపాయము పొడగట్టినది. నా మంత్రశక్తిని వినియోగించి వీరికి నిద్రావస్తను కలిగించితినా? వీనిని తృణప్రాయముగా జయించితివనియే యెంచుము?

(అనికొంచెము బూడిదను నేలనుండి తీసి) ఇదిగో బూడిద దీనిని నేమంత్రించి పైకి విసరెదను జూడుము (అని ఓ కాళి భద్రకాళి యను దండకమును చదివి పైకి బూడ్దె నెగుర వేయును)

బకా—దేవా! ఎంతలో నభోంతరాళము మాఱినది?

వెంకటరమణవృత్తము

కాఱుపల్లనైన మేఘ ♦ వార మావృతంబు బల్
తీరుగా పఱోయల్—గప్పుచుండెగా బయల్

మోహి— మీఱిమింట తీకలా క ♦ మించి యాకసంబునన్
భూరిజ గ్గనన్—కల్లు చీకిలించెదుక్

బకా— భోరుమంచు పోరుగొల్పి ♦ వారిదావళి ధ్వనుల్
చేరి వినులన్—సర్వదిక్కు వట్టెగన్

మోహి— మారుతంబు పీచెడొద ♦ మాహా! హాయిహాయిగా
కూరుకొంది మై సన్మురకింబు దప్పగాన్

బకా—చెచ్చెలులారా! నిశ్చయముగా నీమర్శ నిలచి వర్షించినచో నేమఁగు తొంటెములావంకె ధారవతీ యొక్క ఘడియలో నీయవనీ తలమును మహార్ణవము క్రింద మార్చి వేయకుండునా?

మోహి—అందులకే భగవానుఁడు ప్రపంచమాయువు సుర్పృత్తిచేసి మేఘమాలను పాఱద్రోలుచున్నాఁడు.

మాయా—మహిళా! ఇఁక భయమునేదు. సదానందుఁడీ మాయమేఘమాల మనవలన నిర్మింపఁబడినదని గుర్తించలేకపోవుటచే వీనినిపంచించుటతి సులభము.

మహి—ఎట్లొంచఁగలవు?

మాయా—నీవు చూచుచుండుము. వీరికి నిద్రాదేవతను నావహింపఁజేసి గాఢనిద్రలో నుండగానే యొకవంక బన్ని రక్షాబంధమును, ప్రశ్నబలపమును దీనికొని యాపైన వీనిని కూడాక్రాంతునిగా జేయుదున్న వన్ని పేరను భల్యకుము. ఇదిగో బూడిద నిద్రాపిశాచము వారల నావహించుటకై మంత్రించి యెగురవేయుచుంటిని. (అటుల చేయును)

బకా—ప్రియా! ఈగాలి సోఁకికాఁబోలు శరీర మంతయును జిలుకపొడిచి నట్లుగా యుండి యొక విధమైన మైకము కూడా వచ్చుచున్నయది.

మోహి—మహాత్మా! నాకును నట్లె యున్నది. కనురెప్పల సీసపుగుండ్లు వ్రేలగట్టినంత బరువులుగా రెప్పలు పడిపోవుచున్నవి. ఒక విధమైన నిరసము కూడా యొదవి నిద్రాశక్తికి మనసును లుఱ్ఱఁగొల్పుచున్నయది.

సదా—చెలులారా! నిశ్చయమే. ప్రయాణ బడలిక వలననో లేక నీచల్లగాలి మహాత్మ్యము వల్లనో నాకును నట్లే యున్నది. రండా తిన్నెపై మన సేవకులు మనకై పఱచియుంచిన శయ్యలపై విశ్రమింతము.

బకా, మోహి—చిత్తము.

(సదానందుడు బకావలి మోహిని నిష్క్రమింతురు)

మాయా—మహిళి, మనయుక్తి సాగినది. ఇక తాయుత్తు నొక్క కృటిలో సంపాదించెదను. నా వెంట రమ్ము.

మహి—మంచిది. (ఇర్వురు నిష్క్రమింతురు)

తెఱవాలును

---

## చతుర్థరంగము

విశాలమగు బయలు—అందు డేరాలు

[వేరు వేరు మంచములపై బకావలి, మోహిని, సదానందుడు నిదురించుచుండ గా మహిళయు దాసివేషముతో మాయామోహిని ప్రవేశింతురు]

మహి—సఖీ! మాయామోహిని! నీ వేష మచ్చముగా నొక దాసిదాని గతిగా గన్పట్టుచున్నది సుమా?

మాయా—చెలీ! మాటాడవలదు. నేచేయు వింతచేదములను గనిపెట్టుచుండుము. నీవిచ్చటనే నిలచియుండుము

మహి—మంచిది. బహుభద్రము. సదానందుని దెబ్బయిదివఱ కెఱుంగుదువు కదా! జాగ్రతగా వంచింపవలె.

మాయా—(సదానందుని సమీపించి) ఆర్యపుత్రా! బకావలి, బకావలి, పాపము, పాపము.

సదా(పరుండియే) ఏమది. దాసీ! ఏమది.

మాయా—ఆమె భరింపరాని తలనొప్పిచే బాధపడుచున్నది.

సదా—(పరుండియే) అందులకు నన్నేమనెదవు?

మాయా—ఏమియును లేదు. మీవద్దనున్న వస్తువులేమాని, ప్రశ్న బల్పము నొసంగినచో నీటను కడిగి యానీరు త్రావించిన సులువుగా నుండునట. కావున నాకొంతి నొసంగుడు. ఒక్క క్షణములో దిరుగ గొనివచ్చెద.

సదా—(పరుండియే) అదిగో! యీవెండి భరిణయందున్నవి జాగ్రత. పని ముగియగానే కొనిరమ్ము. (అనియిచ్చును)

మయూ—మహాప్రసాదము. (అని తీసుకొని మహిళచెంత కేగెంచి) చెలీ! మనము వచ్చినపని నైనది. ఇక నాతమాషా చూతుము. రమ్ము నాటున డాగి మంత్ర ప్రయోగము గావించెద.

మహి—మంచిది. (అని యిరువురు నిష్క్రమింతురు)

(అంగట నెటులో)

ఉ. మందమతీ! దురాత్మ! యిన ♦ మాన మొనర్చిన దుష్ట రౌ సదా
నంద! యికెందు బోయెదవు ♦ నాచెయిఁ జిక్కితి వీవు నీచులన్
బొందను ప్రాణముండగను ♦ బోకఁ జాలరు మిమ్మునెల్ల నే
నిందు సమాధిచేసి సమ ♦ యించెద పాతపకట సమూలముగ్

అటులఁ గావించితి నాజనకుని నీవు బలిమార్చిన ఋణమును దీర్చుకొనిన వాఁడ నగుదును. పైగా నన్నిదివటులలో బరాభవించిన పరాభవమును దీర్చుకొనవలదాన నగుదును. ఇదిగో నీకు ముందుగాఁ గూర్పఁ బోవు దాపదను గూర్చి వినుము.

మత్త. ప్రీతి నమ్మికఁజూపి నాదగు ♦ పేర్మి తాయిను నాఁడుతుఁ గ్
ఘాతుకొనర్చిన ఘాతకుఁ బ్రతి ♦ ఘాతగా మిము మార్చి పెక్
రాతిబొమ్మల క్రింద నాపయి ♦ రట్టుపెట్టి కలంచి నే
గోత్రద్రోహను నాదుచెల్మికిఁ ♦ గూర్మి నీకొనరుండినక్

(హేకాళి భద్రకాళి యను దండకమును బాడును)

బకా—(పరుండియే) హా! ప్రాణప్రియా! యిదేమిపాము? యిదేమి గ్రహచారము? నాశరీర మంతయు బిఱుబెక్కి రాయివలె గనీభవించుచు బోయినది. అయ్యయ్యో (విచారముతో బిగ్గఱగా)

గత్తు. ప్రియుఁడ ప్రియుఁడ నన్నికక్, దయను త్వరగ నేలగాక్
వలపు దలఁపకేనికక్, త్యాయము గలుగు దప్పకక్

మోహి—మహాత్మా! యిదేమి? ప్రారబ్ధము. శరీరమా కంఠమువఱకు శిలాకారముగా మారినది. ప్రాణము కంఠమందున నున్నది. అయ్యయ్యో! అనన్నా! (యను బాధ వభినయించుచు విచారముతో)

మనోజ్ఞ. దడదడమంచును గుండె ♦ తత్తడి కొట్టుకక్
గడగడమం చొడలెల్ల ♦ కంపము నొందగాక్

తడఁబడె బ్రాణము లాహా ♦ తథ్యము పోవటల్
ఒపెయయుఁడా! యేగతి గాచె ♦ దూహ యొనర్పనో

సదా—సఖియలారా! నాశరీరము కూడా శిలగా మారినది. ఏమిచేయుదును.

మత్త. మాయమోహిని కల్పితం బిది ♦ మాయచే మనలందరిన్
పోయిగా నిక నమ్మకోవలె ♦ నన్ను యూహాను ముందుగా
రాయిక్రిందను మార్చి చెప్పిన ♦ రిట్టు, లోనపురంము నో
ప్రేయసీ విడకున్న ధైర్యము ♦ వీడుగా మన యాపదల్

బకా—దేవా! నతనుడేమాని ప్రశ్న బల్లను లేమంటినవి?

సదా—చెలీ! అరఘుడియుక్రిందటనే నీకు శరీరములో స్వస్థత లేదని నీదాసి వాటితో నీటను గడిగి ప్రావించుటకు దేలేదా?

మోహి—మహాత్మా! అవియుండిన మనకీ యాపదలు దరికే రాకుండును. వానిని మోహినియే మీరలు నిద్రావస్థనందుండ మోసముచేసి హరించియుండును.

సదా—నిశ్చయమే.

(అంత లోపల)

మాగా—ఓహో! క్రియకు ప్రతిక్రియచేయవలెనని నీయట్టి యవివేకులు ధైర్యమూనక నేమిచేయుదురు? ఇదిగో! యీ ప్రయోగము చెల్లను గామతోమ్ము.

మత్త. చిమ్మచీకటి గొల్పి మబ్బుగ ♦ జేసి యాపయి సర్ప రా
జమ్ములన్ జలధార మారుగ ♦ జల్లుజల్లన విస్ఫులిం
గమ్ము లెన్నఁగ శీకరంబులు ♦ గాను వర్షము క్రింద నో
డమ్మదిన్ గురిపించి మిమ్ములఁ ♦ గూల్చి కాల్చఁగఁ జేసెదన్
(అని మరల హోకాళి భద్రాళి యను దండకమును జదువును)

బకా—(వణఁకిడియే) మహాత్మా! చచ్చితి, చచ్చితి. ఇంక దిక్కెవ్వరు? యీ ఘోర విపదాబ్ధిని దాఁటించువా రెవ్వరు? అయ్యయ్యో (విచారముతో)

మత్త. కుప్పతెప్పల క్రిందఁ బాములు ♦ కోట్లు మేట్లుగ నాయెడల్
కప్పె నిప్పు కణంబు లాపఁగ ♦ గప్పె యూపిరి యాడకన్
గొప్పబాధ లభించె దేవర ♦ కోలుపోయిన ప్రాణముల్
జప్పునన్ మరలింపఁగల్గిన ♦ సాధ్యమొక్కటి యెంచుమా?

మోహి—సఖా! యిదేమి పాపము! ఉ దేతలా విడిచిపెట్టితిరే?

మౌక్తిక మాల. నతనుడైమాని ♦ వరవరా! అ, రక్షకమా ప్రశ్న ♦ రమణ బల్వం
క్షితమిదే యున్న ♦ నీ సిలుగున్ బ్రత్యక్షముగాగాదు ♦ దైవమూర్తంగిన్

[అంత ప్రవేశము మాయామోహిని]

మాయా—ఆ రెంటియొక్క సత్తా చూచుకొనియె నాపైకిఁ గత్తికట్టినవాఁడు. ఇప్పుడవి యూడినవి. కాని యింకా గర్వమూపలేదు. అంతియేకాదు సదానందా? మాటాడవేమి? సిగ్గాయేమి?

బకా—(స్వగతమున) అమ్మో! యిదే కాఁబోలు కట్టుబోతుది.

మోహి—(స్వగతమున) ఇదే కాఁబో లిదివఱలో సదానందునిచే వంచింపఁబడిన మంత్రికత్తె.

సదా—(స్వగతమున) మఱల మన ప్రాణమునకు యముమూతవలె యీనాతి దాపరించిన దేమిపాపము. ఇప్పుడీ మాయలాడినుండి యావలఁ బడుటెట్లు?

మాయా—సదానందా? యేమిటు యోచించుచుంటివి? "వతుసులేమాట" ముసలవాఁడో సంగిన ప్రశ్నబలపము లేమైనవి? ఒక్కటేమాట విను?

ఉ. జీవములందు నాసోదవి ♦ చెన్నెంబృభూమి సుఖింపఁ గల్గు నీ
కావిరి కోర్కెకర్గిన బ ♦ కావలి మోహినులన్ త్యజించి నా
చైవసమందు నుండుమటు ♦ గాదన బ్రద్దల కాకి మూఁకసు
నీవనజాక్షులన్ నినుతు ♦ నెగ్గ వధించిట మేత వేయుదున్

సదా—(నిర్లక్ష్యముగా) హుంపోదు. నీవల్ల నేమగును? భగవానుఁడు నానుదట నెటులవ్రాసియున్న నటుల జఱుగును. నీవు నన్ను జాపుదానవు. నేను చచ్చువాఁడ ననుకొంటివా? ఛీ! యావలకు బొమ్ము. నాయెదుట నుండకుము.

మాయా—(తల పంకించి) ఆహా! యింకా చింతచచ్చినను పులుపు చావలేదనిన గతి నీవద్ద నున్న యంత్రతాయతు బలపము లివి పోయినను పౌరుషము గర్వము పోలేదు. వెనుకటివలెనే నిర్లక్ష్యముగా మాటాడుచుంటివి బహు జాగ్రత!

సదా—ఛీఛీ! నీది యొక బ్రతుకే. వయసు చచ్చినను నీయ్యాగము చావలే దను గతిగా నానిమిత్తమై కన్న జనకుని గంగపాల్జేసుకొన్నను నాపై వ్యామోహము మరల్చుకొనలేకుంటివి. పోపో! బానిస!

మాయా—మొదటినుండియు నీకీ పెంకెతనమె యింతకు దెచ్చినది. నాసాత్త్వికతనము దానికిఁ గొంత తోడైనది. సరే యిఁక నేను కూడా నీయెడ కాఠిన్యము వహించెదను. ఇదే వినుము!

ఉ. ఇచ్చితి యొక్కగంట గడు ♦ విప్పుడు నీకు తదీయ మానసం
బచ్చుగ నాపయిం గొలిపి ♦ నర్మిలి సేయని గాన నెంచి జీ

నేర్చుడు విచ్చగించెదో! నాగేశ్వర! కాదేని నీదు స్త్రీలతోఁ
జచ్చెదవో తెగించి మను♦జాల జ్వాలాగ్నిని గూలి దెల్పఁగాన్

బకావలీ! నాగపుర రాజతనయా! యీవిషయములో మీభర్తకుఁ దగిన సలహో చెప్పుడు. ఇదే నేవెడలి యొక్కగంటలోఁ దిరుగ పరి వ్యవసాన మరయుట కేతెంచెద.

(అని నిష్క్రమించును)

బకా—దేవా! వచ్చి వచ్చి యీ యంత్రజాలమను సుడిగుండములోఁ దగులు కొంటి మిదేమిపాపము?

మోహి—ప్రియా! దీనినుండి బయటఁ బడఁగలమా? లేక నిందు మునింగి నాశ మగుదుమా?

సదా—చెలులారా! నే నేమిచేయఁగలను. మన్నిప్రాంతమందు విడనాడిన మా దాసియగు వినోదవల్లి యేతెంచినచో నీవంత తృణప్రాయముగా దాఁటగలము.

[ప్రవేశము వినోదవల్లి]

వినో—(స్వగతమున) నా దివ్యదృష్టిని గని నట్లె సదానందుఁడు భార్యలతో శిలాకారము నొంది బాధపడుచున్నవాఁడు. (సమీపించి ప్రకాశముగా) రాజకుమారా! జ్ఞప్తి యున్నదా?

సదా—(పరుండియే) ఓహో! జ్ఞప్తి కేమి? నా దాసియగు వినోదవల్లివి గావా? ఆనాఁడు నీమాట వినక నిట్టి విపదాంబుధిని మునింగితిని. అరఘడియ క్రిందట నే నిన్ను దలంచితిని. నిన్ను విడచి సుమారు మాసము దినము లైనది. ఇంతవఱ కెచ్చట నుంటివి? తిరుగ నిప్పుడిట కెట్లు వచ్చితివి?

వినో—కుమారా! ఏనాఁ డటవిని నన్ను విడనాడి పోతివో యానాఁడె స్వర్గాధిపతి చెంతకు వెడలి నీచర్య లన్నియును దివ్యదృష్టిని కనుగొనుచుంటిని. ఇప్పటి కీ యవస్థ తటస్థించుటఁజూచి దీనినిఁ దొలగించి యీ నాటకము ముగింప నిట కేతెంచితిని.

సదా—ఆనందమే కదా? కాని యాపని యెట్టులు?

వినో—ఇదిగో! యింద్రుని ప్రార్థించెద. అతనివలన మనకార్యము గట్టెక్కఁ గలదు. (చేతులు జోడించి ఆకసమువంకఁజూచి)

దండకము. ఇంద్రా! దయాపూర్ణసాంద్రా! సదానందచంద్రా! సురేంద్రా! మహేం
ద్రా! అమర్త్యేంద్ర! దేవేంద్ర! బృందారకేంద్రా! మహేంద్రా! సదా
నందు నాకంద సంద్రంబునం ద్రెల్ప రావేల్ప! యీ యల్ప కార్యంబుకై వేగ
ప్రత్యక్షమై రాక్షసాకారయై యక్షిణీ కాంతయా మోహినిన్ బట్టి శిక్షించి
యీ దుర్మతిన్ గావ రావేల దేవా! సుభావా! నమస్కారముల్
గొమ్ము రారమ్ము శక్రా! నమస్తే నమస్తే నమః.

[ప్రవేశము - ఇంద్రుఁడు]

ఇంద్రు—వినోదవల్లీ! నన్నెందులకై ప్రార్థించితివి?

వినో—మహాత్మా! స్వర్గాధిపా! నీ భక్తురాలై శిలారూపమును ధరించిన సదానందు బకావళీ మోహినులను రక్షించుటకై ప్రార్థించితిని.

ఇంద్రు—సరే! యిది నాపనియేకదా? ఇంక నుపేక్షించిన నాటకాంతమెట్లు కాఁగలదు? నీవీ వజ్రాయుధమును వీరికిఁ దాఁకింపుము. ఎప్పటట్ల వజ్రశరీరులై ప్రకాశింపఁగలరు. (అని వజ్రాయుధము నొసంగును)

వినో—చిత్తము. (అని తీసికొని సదానంద బకావళి మోహినులకుఁ దాఁకింప నెప్పటివలె నిలువంబడుదురు)

సదా, బకా, మోహి—మహాత్మా! యింద్రా!

కం. మాయామోహిని మంత్రో, పాయమునకుఁ జిక్కి బాధ ♦ పడగా మము నా
ప్యాయమున సాకితివి స్వ, ర్గాయక పదివేల వందనంబులు మీకున్

(అని ముగ్గురు నమస్కరింతురు)

ఇంద్రు—(ముగ్గురిని వీపు తట్టి) స్వస్తి! రాజా! స్వస్తి, బకావలీ! మోహినీ! మీ కోర్కె ఫలించుఁగాక. వినోదవల్లీ! అల్లదే నాదీయ పుష్పకము. ఆనంద జగన్మోహనులను దోడ్కొని రమ్ము. నాటకాంతము కావలెను.

వినో—చిత్తము.

(అని నిష్క్రమింతురు)

బకా—(స్వగతమున) ఆహా! యీమహానీయుని హస్తస్పర్శనము వలన నాకు దివ్యజ్ఞాన మలవడినది.

మోహి—(స్వగతమున) ఓహో! ఈయన కరస్పర్శనము వలన పూర్వజ్ఞానమంకురించిన దిదేమి చిత్రము.

సదా—(స్వగతమున) అయారే! ఈమహాత్ముని చేతాఁకుడువలన మూఁడు తరములనాటి జన్మవృత్తాంతము తెలియవచ్చుచున్నయది.

ఇంద్రు—మీరలు యోచించుచున్న దేమిటి?

బకా—దేవా! యోచన కేమున్నది. ఇది మూఁడవ జన్మ యనియును మీ యొక్క దాసిననియును ఇంక రెండు జన్మలకుగాని మిమ్ము చేరననియును విచారించుచుంటిని.

మోహి—దేవా! నేను ధన్య.

సదా—మహాత్మా! నే నుజ్జయినీ పురాధీశుఁడ నగు విక్రమార్కుఁడనని స్ఫురించుచున్నయది. నాకు నాలవదిగా నీనవజన్మయేర్పడి యున్నయది.

(ప్రవేశము వినోదవల్లి ఆనంద. భువనమోహినులతో)

వినో—ఇంద్రా! మీయాజ్ఞపై యానంద భువనమోహినులను గొనివచ్చితిని. ఆనందదేవా! యీతఁడు డమరనాయకుఁడు. ఆతఁడు నీకుమారుఁడు. వారలిద్దరు బకావలి మోహినీ సతులు. నీకోడండ్రు. అమ్మా యువరాణి ఆతఁడు నీభర్త. ఆనాఁడు నే వర్ణించిన వర్ణాంగియే యీబకావలి. వీక్షింపుము నేవచించినదానికి నీవు చూచినదానికి వ్యత్యాసమున్నదేమొ

ఆనం—మహాత్మా! యింద్రా! పుత్రభిక్ష మొసంగినందులకుఁ బదివేల వందనంబులు.

(అని నమస్కరించును)

ఇంద్రు—రాజా! శుభమగుగాక.

సదా—తండ్రీ! వేనవేల నమస్కారములు.

(నమస్కరించును)

మోహి—బకా, మామా! పదివేలవందనములు

(నమస్కరించును)

ఆనం—కుమారా! రాజ్యభారము వహించి చిరంజీవివై యుండుదువుగాక. స్నుషలారా! శుభమగుగాక.

భువ—మహాత్మా! సఖా! ఇదే పదివేల వందనములు. నాతప్పు క్షమించి నన్ను మన్నించుము.

(అని పాదములపైఁబడి)

ఉ. చక్కదనంబు తెల్వియును ♦ సంపద విద్యవి పొందియుంటకై
యక్కట గొప్ప వంశమున ♦ నట్టిదియే జనిలే దిదన్ని యుం
జొక్కరి సొత్తుగాదు తలఁ ♦ పొక్కరి మించి మరొక్కరిట్టి హెచ్
చెక్కని క్రాలుచుందురని ♦ నేఁడు తలంచి బిడెంబు బొందితిన్

సదా—చెలీ! ప్రసన్నుఁడనైతిని లెమ్ము. (అని లేవనెత్తును)

ఇంద్రు—సదానందా! ఆలిమగల మధ్య కలహమడ్డపైఁ బెరుగింజ వైచినంత సేపకంటె యెక్కువ కాలము యుండదనుసామెత నాకిప్పుడు జ్ఞప్తికి వచ్చినదిసుమా

సదా—దేవా! దేవరకుఁ దెలియని సంగతు లేమున్నవి. అయినను జెప్పెదను.

తే. గీ. నారి లేకున్న లేదు సం ♦ సారమవని
నారియే ప్రాణము గావ న ♦ నారతమును
నరయ సుఖదుఃఖముల రెంటి ♦ కాస్పదలగు
కాన పురుషులు స్త్రీలతో ♦ గన్పడగదు

[ప్రవేశము మాయామోహిని]

మాయా—(స్వగతము నాశ్చర్యముతో) ఆహా! యేమిది? నామంత్రప్రభావమేమైనది? వీరలు నిజరూపము లెట్లు గలంచిరి. మద్గురుడు నేడుగుడు కాన్పించుచుండిరే? ఈ యున్న పూరుషుం డెవఁడు? ఆశ్చర్యముగా నున్నయది. సమీపించిన సంగతి యంతయుఁ దెల్లము కాఁగలదు. (సమీపించును)

సదా—మహేంద్రా! చూచితివా? అకట్టుబోతు దానిని, దానివలననే మాకిట్టి యిక్కట్టులు చేకూరినవి. ఇఁక దీనిని మీరేదుట గ్రుంచిన పాపములేదు. స్త్రీహత్యాదోష మంటదు. ఓసీ మాయామోహిని.

వేంకటరమణవృత్తము

ఓసిపాపి! దుర్మదాంధ ♦ మోసమిట్లు చేయఁగా
దోషమేమిగా—మేము జేసినాము గా
మాశకీర పిల్ల లట్లు ♦ జేసి బాధనొంచుటల్
వానికగ్గమేల్—నీకు తోషమయ్యె చాల్
దానిగాడ్డె నిన్ను వాక ♦ రాసికిప్పుడే యిటుల్
జేసినట్టి రాజ—పుస్త్రిగోపిదట్ మరిట్
వాసవుండె యడ్డుగాక ♦ నీకుఁడైన నిల్చుగా
కీసుదీప్తగా—గ్రుంచి వేసి పోదుగా

(మీద కేగబోవ నింద్రుఁ డడ్డి నివారించి)

ఇంద్రు—ఓయీ! స్త్రీహత్యాపాతకము నందకటకము. సంగతిసే వరసెన ఓసీ! మాయామోహిని! యెందుల కిట్టి యకృత్య మాదరించితివి?

మాయా—ఏమని వచింతును, దేవా? చేసిన పాపము చెప్పితబోవునుకదా?

మంజరి. పలచితి నాకని వలదని ద్రోయుట ♦ పాటమె బోటిమరింపదా
పలుకరె పండితవరులిల పాపము ♦ పైదలి గోరిన వీడకా

జాలకన సేయుట సగముల కియ్యది ♦ కూరతె ధీవరా! అపై
వలుక జనించి శిలలుగను మార్చితి ♦ నందుకు లొంగునటంచుఁగా

ఆనం—ఆహా! నీ వాకారమునకు రాకాసుధాంశు బింబానన యనవచ్చును గాని కృత్యములకు రాకాసివే యన నొప్పు.

వినో—మహాత్మా! పెపనే శిశాన్నము నూర్ధ్యముంగు నిలచి యాడించుముంచ దాని తప్పేమిటి?

మాయా—రాజా! నాకా బుద్ధి చెప్పుచుంటివి. అదుదానను గాన నన్నను మంటివి గాని మగవాఁడగుట చేతనా! నీ కుమారుని మందలింపవు. సార్థకనామ ధేయుఁగుని చెప్ప నొప్పు జగన్మోహిని సతినై యొప్ప భువన్మోహినికై యత్నింప నేల? పోనిమ్ము యత్నించుగాక నగ్గమున మోహిని యను నామె నెందులకు బరిణయంబు కావలెను? ముప్పూర మోహినులను గొన్నవాఁడు నాలవ దానిని యగు నన్నేల గ్రహింపరాదు. పదిలోఁ బదకొండు దానిగానుండదా!

బకా—ఓసీ! మాయామోహిని! కొడ్డిదయెనను నాఁపతికను లేక ముట్టికి నాలుగు చేరులను త్రెంచుకొనివట్లు మాట్లాడెద వేల? నీవలన లోకములో స్త్రీలకు తగుబాటు కలుగును. ఊరకొమ్ము.

మోహి—ఇసీ! స్త్రీలకు లజ్జయే భూషణ మని యెఱుంగవా?

జగ—ఛీ! మానధనము గాపాడుకొనని స్త్రీకి ప్రాణధన మెందుకు?

మాయా—ఆహా! ఏమీ యీ వేదాంతము. ఆకలితీర పిచ్చి టంపరు వేదాంతులే.

ఉ. స్వాంతఫల ప్రపుష్టలయి ♦ సౌఖ్యము లెల్లను బొంది దానిపై
భ్రాంతి తొలంగిన న్పిదప ♦ వట్టి విరాగుల రీతి మెట్ట వే
దాంత ముపక్ర మించెదరి ♦ దంతయు వ్యర్థమునిత్యమంచు ను
ద్దాంతుల భాతి “వృద్ధ దని ♦ తా సుచరిత్ర” యటన్న తీరుగాన్
కావున నిట్టి నీతుల కేమిలోటు.

ఆనం—స్వర్గనాయకా! నీచకుల కాంతలకు నీతియుండదను పెద్దల పల్కు లెల వ్యర్థమగును. లేదుండిన మీ యట్టి మరిరాయకుని చెంగట యింగితము తెన్ని యా యంగన నిట్టి యసంగతములు పలుకునా? ఇది నీ యొక్క గొప్పకులాంగన [illegible] కదవి యెత్తునా?

మాయా—ఆర్యా! ఆనందస్వరూపా! ఏమేమీ? పరలోక తత్త్వవేత్తవైన సాధ్వి నిగా బరిగణించుచుంటివా? అయ్యో! యిది యేమిపాపము. జాతిని బట్టి దూషించిన నేను కూడ మీతోఁ బాటు హిందువుల తెగలోఁ జేరినదాననే, ఒకావలి తోఁ?

మ త్త. హింగువుల పరిశుద్ధమందుమను ◆ =ంగను గోవుం ( ( డి ...
పొందుగా ఘోషింయుంచు వారిగ ◆ నోఁ మెక్క డి నంటు, నా
యందునఁ దెగఁగోసి కోవలె ◆ నన్ను మ్లేచ్ఛ ...తి- గొనం
గంద దిగ్గు స్వాంతి నాతిని ◆ వందనిగ్గు భూవరా!

బకా—సురనాయకా! దివ్యజ్ఞాన మెఱుంగక జిజ్ఞాసువై వర్తిలె ధీవారికి మీరు దక్క తక్కిన వారల ప్రత్యుత్తరమిచ్చుటుత్తమము కాదు తరువాతి విచిత్రము.

ఇంద్రు—బకావలీ! నీ కోరిక ప్రకారము మ్లేచ్ఛ జనావిచ్ఛేద. (వజ్రాయుధము నెత్తి మాయామోహిని శిరమున నుంచి) ఓసీ! మ్లేచ్ఛకన్యా! నీకిప్పుడా ఒక్కనాపల్లి వవా దేవర్గస్థునిగా గాన్పించుచున్నవాఁడు.

మాయా—మహాత్మా! జాతు లన్నిటిలోని కత్యుత్తమమైన హిందుప్రజాతిలో నగ్రగణ్యమైన బ్రాహ్మణవంశీకుఁడుగా గాన్పించుచున్నవాఁడు.

ఇంద్రు—ఇంకా నీకేమి కాన్పించుచున్నయది.

మాయా—దేవా! అతఁడు కాశినుండి గంగను గొని రామేశ్వర మేగి శ్రీరామలింగేశ్వరుని కభిషేకించుచున్నట్లు గాన్పించుచున్నయది?

ఇంద్రు—ఎన్నిసార్లు?

మాయా—ఏడుసార్లు

ఇంద్రు—తరువాత

మాయా—ఆహా! అతనికి రామలింగస్వామి కాఁబో లీగతిగా గన్పట్టుచున్నవాఁడు

సీ. సగమేను స్త్రీత్వము ◆ సగమేను పురుషత్వ, మొప్పనా దలవాఁడి ◆ యొప్పుచుండ
నొకచేత శూలంబు ◆ నొకచేఁ గపాలంబు, తెలయు ... శితలిమై ◆ వెలుఁగుచుండ
గళమెన్న నీలమై ◆ కచపుంక్తి రక్తమై, యమునఁ జన్మము మేన ◆ నమరుచుండ
ఒడలంత రత్నమై ◆ మెడను రుద్రాక్షలై, మొలయు మూక్కంటిచే ◆ మెలఁగుచుండ

తే. గీ. వృషభవాహనారూఢుఁడై ◆ నృపవరుని
కెదుట నిలుచి మరి మెచ్చి ◆ తేమి నల ...

కోరుమని పల్కె - ఇష్టార్థ ♦ కామ మొసగ
ఈయుకొనుకతి తెలియరాదు ♦ మాయమయ్యె.

ఇంద్రు—ఆ. అటుపిమ్మట తర్వాత.

మాయా—ఆవిప్రుఁ డచటనుండి వెడలి పోయిపోయి వేరొక దేశము చేరి విశ్రాంతి కొఱకొక రత్నాసనముపైఁ గూర్చుండెను. ఆహా! మఱికొంత మఱి ముస్తైదై బంగరు కలశంబులతో నీరంబులు గొనివచ్చి యాగామిని పాదంబులపైఁ బోసి పూల హారంబు వేసి మూపున నిడుకొని వేనవేలు ప్రజలు చూచుచుండ నొక రత్నాసనముపైఁ గూర్చుండఁ బెట్టినది.

ఇంద్రు—(మాయామోహిని కరము నుండిన పత్రికా పుస్తకమును దీసి) ఆవిప్రుఁడే యాబకావళిఁ దెచ్చెఁ. అతఁడే బస్తరాపల్లె నవాబు. బకావళి తాతకు కూఁతురొక్కతే కలదు. అతఁడు గతించు నప్పుడాతని మంత్రులతో దన పుత్రికను నేపురుషుని కాళ్ళ కడిగి హారము వేయునో వానికిఁ దన రాజ్యమును గూఁతు నిచ్చునట్లు చెప్పినదని శాసించుటచే నట్లు గావించిరి.

అనం—మహాత్మా! అబ్రాహ్మణుఁడా తురుష్కుఁడై బ్రాహ్మణ్య భ్రష్టుఁ డాయెనా?

ఇంద్రు—అందుల కొక కారణమున్నది.

తే. గీ. ఈశ్వరావతారుఁడు వేంక ♦ టేశ్వరుండు
వసుధ బ్రాహ్మణాంగనలని ♦ వలచి వచ్చె
దాక్షిణ్యం బుధ తొఁదపింప ♦ నలుకఁ జెంది
యితనికి తురుష్కకులమున్ ♦ యగును కూడ
మెండు దేగల్గునను చు శ ♦ పించె నమ్మ

దానం జేసి యితఁడు విప్రజన్మ మెత్తి శాపకారణమున మ్లేచ్ఛుఁడయ్యె. నాతి కూడ మ్లేచ్ఛజాతియే చేకూరినది.

సదా—మహాత్మా! భగవానుని నారాధించినందులకు రాజ్యాధిపత్య మబ్బినది. అధిక్షేపించినందులకు తురుష్క మత మొందవలసి వచ్చినది.

విదో—మాయామోహినీ! నీసందేహము తీరినదా?

మాయా—సందేహము తీర్చినట్లుగా మహేంద్రా! సంతానము గూడా కలుగ జేయరాదా?

ఇంద్రుడు—ఇసీ. కట్టుకోతువా? కట్టిన కప్పి మిట్టిపడుము పుట్టుపూర్వోత్తర మెఱుంగక దట్టి దిర్భాగ్యపు కాలు లఱమచుంటివి. స్త్రీజన్మ మెత్తలేదా? ఇదిగో నీజన్మమును జ్ఞప్తికి దెచ్చెదను.

(అని (జాతకఫలమును శిరమున నుంచును)

మాయా—ఆహా! తా౯ కొప్పురప్రభూ!

కం. తేజోపసన్ ధరాధిప, నీజతివిడి క్రిందజనని ♦ జేలను మరల౯
నే జనియించితి పాపపు, నైజముచేత శపియింప ♦ వాకపతి సఖా!

(సదానందునితో) ఓయీ! సదానందా! క్రిందటిజన్మలో నంగా వసన్ బకావలి నాటకపాత్రములందు నిద్ర దిల్పుసందున్నదె నేను మోహావళినై జన్మించితిమి. అప్పుడు నీకదేమొ ముప్పనొందితి నిల్వఁడవా యనుగ్రహించి ఏయుప్పులుదుప్పగా దప్పక వాదరింపరాదా?

సదా—ఏ! సిరిఁతగనివాడా? పూర్వజన్మ మువాసనగలిగియు నాకె కలత రింమచుంటివా? నన్ను పెట్టిన బాముల మఱచితివా?

పంచ. వృషుంతు భూములంతు నెంత ♦ సేవసించి యుండగా
నిసీ! కులామ! లజ్జలేక ♦ నీకటిక్ దడింబడక్
నిషాగ విస్మృబొంది కల్లు ♦ నెల్లఁ ద్రావి నైపుచే
మాసంతు రన్నమాట లేక ♦ నాటఁ ద్రుంగ పాపమా

(అని ఖడ్గముతో కొట్ట మోహావళి జేలఁద్రోబడును)

ఇంద్రుడు—సదానందా! చాలుఁజాలు. సహబకావళియందలి నా శాపముచే నీకీకోపము రాగలందుల శాపాపియు పారి పిగ్గులేక నాసెదవి. అంతే కాని వేఱు కాదు. మాయామోహినీ! ముందు నాబోవు సంగబకావళి నాటకమునందు సదానంద, బకావళి మోహిని, జగన్మోహిని, వినోదవల్లి, తిరుగ జన్మించుదురు. ధర్మబకావళియందు గాని వీరల శాపము పూర్తి కాదు. అందుచే వీరితోఁబాటు నీవుగూడ కష్టపడవలెను. సంగబకావళిలో నీభర్త తేజోపసన్ భూలోకమున జన్మించి సదానందుని కకారణ ప్రేమ కలవాఁడై యాతనివలన నీతోఁ జెల్మిపొంది సుఖింపనగును. అంతవఱకు వేచి యుండుము.

అరం—మహాత్మా! యింద్రా! వీరందఱవరు? ఎందుల కీ శాపము వీరికి కల్గినది.

ఇంద్రుడు—రాజా వినుము. (ఒక్కొక్కరిని చూపుచు)

సీ. ధర్మజుంక్షత్రప్రబోమ్య ♦ ఘనదికొప్పృథుకామ్య, మునుగంధయే భువ ♦ న్మోహితయ్యె
విద్యుల్లతాద్యుతి ♦ వెలుగొప్ప దాసరి, మును మేనకయు జగ ♦ న్మోహితయ్యె
మరుని పూవులబంతి ♦ తెలుగొప్పదాయుండి, మున్నూర్వశియు కందా ♦ మోహితయ్యె
శక్రు పరాక్రమ ♦ సముద్రైన నల విక్ర, మాధి పతియు సదా ♦ నందుఁడయ్యె

తే. గీ. సుగుణముల పాల్వెల్లి వి ♦ నోదవల్లి
దాపిగానుండె గాద భే ♦ తాళు రాణి
ఏని మును జోస్సిన చెప్పి ♦ తికనిదరిత
మూర్ఖ నా శాపమున వీరు ♦ లిట్టులైరి

తాముసు పడక బకావళిలో రాజా పసందను పేరుతో సదానందుఁ డను దిల్పసందునకు దండ్రిగా జన్మించితి. నా దౌహిత్రి సాధ్వి గుల్బకావళి, యసందు బకావళి యను నీరెండు నాటకరాజములు పఠించిన వీరు శాపావిక్రమమాది రొమ్ల సంగతులు తెలియఁగలవు. మన మింక ఏ నాటకమును మగింపవలెను. నీ రాజ్యభారము నీకుమారున కప్పగింపుము.

ఆనం—దేవా! నా కంతకంటె వలసిన దేమున్నది? మును పె నివ్వ నెంచిన నే నిప్పుడు బాగుసేయుదును. (అని తన కిరీటమును దీసి) కుమారా! రాజ్యాంగమందలి రహస్యము వినుము.

ఉ. లాంగ సుపాయముల్ గలిగి ♦ లోపప కాపదలుఁ ప్రతిక్రియా
సంగతముల్ గ్రహింపుచోరు ♦ సాయము పొందు నైసర్వ్యదుల్ గడం
చంగుగ దేశకాలగతి ♦ గల్లవ వర్తిల కార్యసిద్ధి రా
జ్యాంగమునందు గల్గు గద ♦ యట్టిదు రాజ్యభరంబు మ ల్వేయరా

శిరము, పాదయుగము, బాహుయుగము లాదిగాఁగల యవయవాంగియుల కాధారమువ శరీరాంగ మేర్పడినటుల, స్వామి, అమాత్య, సుహృత్త, కోశ, రాష్ట్ర దుర్గ, బలము సప్తాంగములచే రాజ్యాంగ మేర్పడి నిలుపంబడి యున్నది. వాటి యుపయోగ క్రమ మెట్లంటివా?

సీ. రాష్ట్రమును పదియు ♦ రథ చక్రముగ నెంచి, దుర్గము నెడిదూడు ♦ తొడరఁగూర్చి
సైన్యమును వదియు ♦ సైంధవ తతిగెంచి, కోశ మనెడి వాగి నేసికట్టి
అలఘుమాత్యులను వి ♦ యంతులుగ గొలిపి, సుహృదుల పార్శ్వ ప ♦ క్షులుగ నిల్పి
అటుపైన రథికుఁడై ♦ యవనీశుఁ డనువాఁడు, గడుప నా రాజ్యాధి ♦ కారమనెడి

తే. గీ. ఇకట నొక సరాసరిగనే ♦ తికమకగొన
కిరీటియా రాజబాటను ♦ సరణిబెట్టి
నడుచు నెంతకాలముకైన ♦ చెడక నిదియె
రాజ్యచక్రంబు నడిపించు ♦ రహి తెలుంగు

ఇదియే యిందలి పరమరహస్యము. నాశిరమునున్న కిరీటము నీ శిరమున నునిచెద, హాయి చక్కగా రాజ్య మేలుకొనుము. (అని కిరీటమును సదానందుని శిరమున నునిచి) అమ్మయ్య! యిప్పటికి నాతల మిగుల తేలికగా నున్నయది. పుట్టెడు బరువు తగ్గినటు న్నది. (అని తల తడుముకొనును)

ఇంద్రు—అవ్వి, ఇఁక తపోధన మార్జించి పుణ్యమును బడయుము.

అనం—చిత్తము.

సుదా—స్వర్గాధిపా! నమస్కారము. జనకా! వందనము.

(అని నమస్కరించును)

ఇంద్రు—స్వస్తి. మీ కేమి వలయునో కోరుకొనుఁడు.

అనం—దీర్ఘాయురస్తు.

మోహి, బకా, జగ—సురనాయకా!

బృందారకులకెల్ల ♦ మందిరంబైన నా, కంబు విడిచి చాల ♦ కాలమయ్యె
నందనమును గూర్చి ♦ ఆనందవనమున షి, కారోనరించి చాల ♦ కాలమయ్యె
వజ్రి! తాము వసించు ♦ వైజయంతము పొడ, గాంచి నేటికిఁ జాల ♦ కాలమయ్యె
అరయ కోర్కె లెసంగు ♦ నైరావతము కల్ప, కంబును గని చాల ♦ కాలమయ్యె
స్వర్ణదీయందున ♦ సఖులతో జలకంబు, లేలాడు టది చాల ♦ కాలమయ్యె
మేరు నగంబున ♦ మీతోడ గేలితో, గడపి కాలము చాల ♦ కాలమయ్యె
దేవతా సభయందు ♦ గావించి నృత్యంబు, హాళిఁ గొలిపి చాల ♦ కాలమయ్యె
వ్యోమయానంబుపై ♦ నామోదమున తిరు, గాడి మీతోఁ జాల ♦ కాలమయ్యె

ఆ. వె. మంజుఘోష ధాన్య ♦ మాలి ఘృతాచి తి
లోత్తమల సుకేసి ♦ నుత్తమాది
యమఁగు చెలులతో స ♦ యాట లాడుకొనుట
చాల కాలమయ్యె ♦ స్వర్గనాథ!

కావున నివియన్నియును మాకిప్పుడొక్కసారి చేఁగూర్ప గలందులకుఁ బ్రార్థించు చున్నారము.

ఇంద్రుడు—చెలులారా! మీ [illegible] బకావలియందు దీర్ఘదమ. నందా నీకేమి వలయునో గోరుము.

సదా—మహాత్మా! నాకేమి వల [illegible] ము. మ్లేచ్ఛశవ్యను బెండ్లియ లివనే తప్పు లేకుండగ నుండునట్లుగా:—

ఉ. అందుగ సౌఖ్య సంపదకు ♦ నాక మె [illegible] సదా
నందము గూర్చుచుఙ్ బ్రజల ♦ కక్క [illegible] కల్పకంబవై
హైందవ రాజ్యలక్ష్మి యిటు ♦ లాగుచు [illegible] జాతి వైరముల్
హైందవ మ్లేచ్ఛ సంఘముల ♦ కద్భుత [illegible] జేయుతఙ్

ఇంద్రుడు—తథాస్తు. తథాస్తు. తథాస్తు.

గద్య. ఇది శ్రీమద్వేణుగోపాల చరణారవిందమరంద తుందిలేందిందిరాయమానమానసోదారైనాపురాన్వయ క్షీరనీరాకర రాకాసుధాకర బాపనార్య పౌత్ర సోమరాట్పుత్రి భారద్వాజస
గోత్ర పవిత్ర కాత్యాయనీసూత్ర విచిత్ర సుందరాం
బాగర్భ శుక్తి ముక్తాఫల విబుధజన విధేయ
సుందర రామయ నామధేయ
ప్రణీతంబైన బంగన్ బకావలి
నాటక రాజంబున
పంచమాంకము
సమాప్తము

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః
శ్రీ వేణుగోపాలార్పణమస్తు